

● జలక్రీడకు రంగం సిద్ధం

6


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

★★★★★★

అమరావతి కృష్ణ

మంగళవారం 22 ఆగస్టు 2017



20



గొల్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా కంప్యూటర్

మిథ్య...
కంప్యూటర్ విద్య

- అభాసుపాలవుతున్న ప్రభుత్వాల ప్రకటనలు
- విద్యార్థులకు అందని ద్రాక్షగా సాంకేతిక విద్య
- మూలకు చేరుతున్న పరికరాలు
- డిజిటల్ తరగతులకు వినియోగిస్తే ప్రయోజనకరం

19


అంతా వైటే..

పింక్ కార్డు దారులు పది శాతం మందే

● జిల్లాలో 14.03 లక్షల కుటుంబాలు

● 12.40 లక్షల కుటుంబాలకు తెల్లకార్డులు

● స్పష్టం చేస్తున్న పౌరసరఫరాల శాఖ లెక్కలు



ప్రభుత్వ లెక్కల ప్రకారం జనాభాలో మూడొంతులు మాత్రమే పేదలు వున్నారు. అయితే సంపన్నమైన జిల్లాగా పేరున్న 'కృష్ణా'లో తొంబై శాతం మంది పేదలు ఉన్నట్టు బీపీఎల్ గణాంకాలు చెబుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 14.03 లక్షల కుటుంబాలు ఉండగా వీరిలో 12.40 లక్షల కుటుంబాలు దారిద్ర్య రేఖకు (బీపీఎల్) దిగువున ఉన్నాయని జిల్లా పౌరసరఫరాల శాఖ లెక్కలు తెలుపుతున్నాయి. అపార్టుమెంట్‌ల్లో నివాసం ఉంటున్న వారు, కార్లు, బంగ్లాలు గల వారు తెల్లరేషన్‌కార్డుదారులుగా ఉండటం గమనార్హం. ఉచిత వైద్యం, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి పథకాలకు తెల్లకార్డును ఉపయోగించుకుంటున్నా, రేషన్ వద్దనుకుంటే ఆ మేరకు డిక్లరేషన్ ఇవ్వొచ్చు. అలా ఇచ్చినా ప్రభుత్వానికి రేషన్‌పై పెట్టే ఖర్చు రూ. కోట్లలో ఆదా అవుతుంది. దానిపై అధికారులు సరైన ప్రచారం చేయకపోవడంతో ప్రజాధనం భారీగానే దుర్వినియోగం అవుతోంది.

12 లో

భయం.. భయం..

ఇష్టానుసారంగా బ్లాస్టింగ్

- రక్షణ చర్యలు శూన్యం ● నిబంధనలకు తూట్లు
- నాలుగు దశాబ్దాలుగా మారని లీజు
- ఫిర్యాదుతో కదలిన కేంద్ర మైనింగ్ అధికారులు

రాతి క్వారీలు... కొండల్లో బ్లాస్టింగ్..... నిత్యం ప్రాణాలతో చెలగాటం... డేంజర్ జోన్... మైనింగ్ నిబంధనలు పకడ్బందీగా అమలుచేయాల్సిన చోట రక్షణ చర్యలు శూన్యమయ్యాయి. ఆదాయమే లక్ష్యమన్నట్టుగా లీజుదారులు నిబంధనలను గాలికి వదిలేశారు. తమ ఇష్టమన్నట్టుగా బ్లాస్టింగ్ చేస్తూ కొండలను పిండి చేస్తున్నారు. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన మైనింగ్ ఉన్నతాధికారుల పరిశీలనలో ఇప్పటి వరకు బయటకు తెలియని పలు అంశాలు బహిర్గతమయ్యాయి.

8 లో



పరిటాలలోని రాతి క్వారీ

మూలుగుతున్న పల్లెలు

- విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు
- రోజు రోజుకూ పెరుగుతున్న సంఖ్య
- కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

3 లో

పల్లెలు మూలుగుతున్నాయి..... జనాలు మంచాన పడుతున్నారు... వైరల్ జ్వరాలు విజృంభించాయి. రోజు రోజుకు జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్నదే తప్ప తగ్గటం లేదు. రోగులతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. టైఫాయిడ్‌తో పాటుగా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. అకస్మాత్తుగా ప్లేట్‌లెట్స్ పడిపోతుండటం ఆందోళన కల్గిస్తోంది



నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో బారులు తీరిన రోగులు



చుట్టేయ్... చూపుల్ని కట్టేయ్



పిల్లలు, గృహిణులు... ఈ మధ్య ఏ మాత్రం తీరిక దొరికినా కాగితాన్ని చుట్టేసి, అందమైన కళాకృతల్ని సృష్టించేస్తున్నారు. నగరంలో కొంతమంది ఇళ్లలోని షోకేసులు, గోడల మీద, ఫ్రేముల రూపంలో ఈ తరహా కళారూపాలు దర్శనమిస్తున్నాయి. కొంతమంది ఈ కాగితం చుట్టే కళకే ఎంబ్రాయిడరీ సొగసుల్ని అద్ది ఆకర్షణీయతను ద్విగుణీకృతం చేసేస్తున్నారు. మరికొందరు బొమ్మలు జోడిస్తూ సృజన చాటుతున్నారు. ఇతర హస్తకళలకు ఏమాత్రం తీసిపోకుండా వాటితో జోడీ కట్టేసేంతటి స్థాయికి చేరిందంటే అతిశయోక్తి కాదు. ఈ కళల్లో ఆరితేరిన వారిని క్విల్లర్స్ అంటారు. ఆ కళే పేపర్ ఫిలిగ్రీ.. ఉరఫ్ క్విల్లింగ్.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

- కాగితంతో అందమైన కళాకృతులు
- తీరిక వేళల్లో గృహిణులకు ఆటవిడుపు
- పేపర్ ఫిలిగ్రీతో అలంకరణ వస్తువుల సృష్టి
- ఎంబ్రాయిడరీ, బొమ్మలతో నగిషీలు
- ఇంటిని ఆహ్లాదభరితం కావిస్తున్న క్విల్లింగ్ కళాఖండాలు





సిల్వర్ ఫిలిగ్రీ తెలిసే ఉంటుంది. అందమైన డిజైన్లలో వెండితీగల్ని అల్లుతూ రకరకాల ఆభరణాలు, అలంకరణ వస్తువులు తయారు చేయడం. పేపర్ ఫిలిగ్రీ అలాంటిదే. కాకపోతే అచ్చంగా కాగితంతో చేసినవి. మీకూ ఈ కళ నేర్చుకోవాలనుందా? అయితే దగ్గర్లోని స్టేషనరీ షాపుకు పదండి. అక్కడున్న క్రాఫ్టింగ్ మెటీరియల్‌లో క్విల్సింగ్ సెట్ తీసుకోండి. ఇక మీకు చేతి నిండా పనే. సెట్‌లోనే కళారూపాలు ఎలా తయారుచేసుకోవాలో ఇస్తారు. వాటిని ఫాలో అయిపోండి. మీరూ క్విల్లర్స్ కావచ్చు.

● కనువిందు చేసే కళాఖండాలు

పెళ్లి, పుట్టినరోజుకు ఆహ్వానపత్రికలు, గ్రీటింగ్ కార్డులు, స్క్రాప్‌బుక్‌లు, టీపాయ్‌లు, పెట్టెలు... ఇలా అన్నింటి మీదా క్విల్లింగ్ కళాఖండాలు కనువిందు చేస్తున్నాయి. క్విల్లింగ్ కళలో వాడే ప్రధాన వస్తువులు మందపాటి రంగు కాగితాలే.. సన్నటి స్ట్రిప్స్, అంగుళం లేదా అంతకన్నా తక్కువ వెడల్పులో 24 అంగుళాల పొడవు ఉండేలా కత్తిరించిన కాగితాలు ఉన్న రెడీమేడ్ కిట్‌లు బక్ షాపుల్లో దొరుకుతాయి. ఈ కిట్‌లోనే కాగితాలను చుట్టేందుకు అవసరమైన క్విల్ అంటే ఈక లాంటి సన్నటి లోహపు కాడ ఉంటుంది. దీన్నే రోలింగ్ పిన్ అంటారు. కాగితాలు చుట్టేందుకు అవసరమయ్యే రకరకాల పిన్నులతో పాటు కత్తెర, జిగురు, రూలర్, స్కేలు, కార్డ్‌బోర్డు అవసరమవుతాయి. తడిపిన స్పాంజ్‌ను దగ్గర ఉంచుకుంటే వేళ్లకు అంటిన జిగురును తుడిచేసుకోవచ్చు. ముందుగా ఈ రంగు కాగితాల స్ట్రిప్స్‌ను రోలింగ్ పిన్‌కి గుండ్రంగా చుట్టి, తరువాత వాటి అంచుల్ని జిగురుతో అంటించాలి. ఆ తరువాత ఆకులు, పువ్వులు, పక్షులు... ఇలా రకరకాల ఆకారాల్లోకి వచ్చేలా వాటిని వేళ్లతో మడవాలి. చుట్టిన చుట్టల్ని జిగురుతో అంటించాక వివిధ నమూనాల్లో కాసేపు ఉంచడం వలన అవి విడిపోకుండా అలాగే ఉంటాయి.

● కాగితంలోనూ ఎన్నెన్నో వర్ణాలు

క్విల్లింగ్‌కు వాడే కాగితాలు సుమారు 250 రంగుల్లో





దొరుకుతాయి. వీటిలోనూ రకాలున్నాయి. క్విల్లింగ్, గ్రాడ్యుయేటెడ్, టూటోన్, యాసిడ్ ఫ్రీ క్విల్లింగ్ పేపర్.... ఇలా భిన్న రకాల్లో విభిన్న కొలతల్లో ఇవి దొరుకుతాయి. యాసిడ్ ఫ్రీ కాగితం దీర్ఘకాలం పాడవకుండా ఉంటుంది. దీన్ని ఎక్కువగా స్క్రాప్ బుక్‌లకు వాడతారు. గ్రాడ్యుయేటెడ్ కాగితం అలంకరణ వస్తువులకు బాగుంటుంది. అంచుల్లో ముదురు రంగు ఉండి, క్రమంగా ఫేడ్ అయినట్లుగా వస్తుంది. టూటోన్ కాగితంలో ఒకవైపు ముదురురంగు ఉండి, మరోవైపు లేతరంగు ఉంటుంది. ఇలా రెండు రంగులు ఉండటం వలన ఒకే పువ్వు లేదా ఆకులో రెండు రంగుల పేపర్లు చుట్టినట్లుగా కనిపిస్తుంది. ఇక రెండువైపులా ఏకరంగుతో ఉండేవే క్విల్లింగ్ కాగితాలు. ప్రాథమిక స్థాయిలో అందరూ వాడేది వీటినే.

● విభిన్న రూపాలు... వైవిధ్యభరితమైన డిజైన్లు

పిన్‌కి చుట్టిన కాగితం చుట్టగా వచ్చిన తరవాత వి ఆకారం వచ్చేలా మడవాలి. ఈ ఆకారంలో మడిచినవే క్విల్లింగ్ కళలో ఎక్కువగా వాడతారు. అందుకే దీన్ని క్విల్లింగ్ కళలోని ప్రాథమిక ఆకారంగా పేర్కొంటారు. కాగితాన్ని ఒకవైపు కొద్దిగా మాత్రమే చుట్టి, మిగిలిన



భాగాన్ని వదిలేస్తే దాన్ని ఫీలర్ అంటారు. మధ్యలో రిబ్బన్ మాదిరి సాగా ఉండి, అంచుల్లో చుట్టినట్లుగా ఉండే ఈ ఫీలర్లు కూడా ఎక్కువగా ఈ కళలో వాడతారు. సూది పొడవునా చుట్టిన స్పైరల్స్‌ను తీగలకు, కొమ్మలకు వాడతారు. కాస్త వదులుగా లేదా బిగుతుగా పిన్‌కి చుట్టిన చుట్టని ఒకవైపు కాస్త నొక్కితే నెమలి కన్ను అని పిలుస్తారు. అంచులు అంటించి చదరం, దీర్ఘచతురస్రం, నక్షత్రం, త్రికోణం, హృదయం, డైమండ్, గుండ్రం, అర్ధచంద్రాకారం... కావాల్సిన ఆకారాల్లోకి వచ్చేలా ఆ చుట్టని వేళ్లతో నొక్కుతూ



మడవాలి. పువ్వుల కోసమైతే ముందుగా కాగితాన్ని ఒకవైపు కత్తిరించి, చుట్టకి చుట్టి చేస్తారు. ఇలా కావాల్సిన ఆకారాన్ని చేసుకున్నాక వీటన్నింటినీ మందపాటి కాగితం, లేదా బోర్డు మీద అంటిస్తూ గానీ లేదా వస్తువులగా గానీ తయారుచేయాలి.

● క్విల్లింగ్ కళ ఎలా పుట్టిందంటే...?

సుమారు 500 ఏళ్ల క్రితం ఫ్రాన్స్, ఇటలీలోని సన్యాసినులు, మతగురువులు ఖాళీ సమయాల్లో కాగితాన్ని చుట్టి, మడిచి చేసిన వస్తువులనే పుస్తకాలకీ, వస్తువులకీ అలంకరించే వారు. 18వ శతాబ్ధం నాటికి యూరోప్‌లో ఇదో ఒక అందమైన కళగా రూపాంతరం చెందింది. అక్కడి నుంచి అమెరికాకి, క్రమంగా ప్రపంచవ్యాప్తంగా ఈ కళ విస్తరించింది. మన వద్ద గత ఐదేళ్లుగా ప్రారంభమై ఇప్పుడిప్పుడే ఇంటింటికీ చేరుతోంది.

● ఇంటికి అందం...

కిట్‌ను చూసి నేర్చుకోవడం కష్టంగా అనిపిస్తే ఇంటర్‌నెట్‌లోని యూట్యూబ్‌లోకి వెళ్తే ప్రాథమిక అంశాల నుంచి క్లిష్టమైన డిజైన్ల వరకూ అన్నీ ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవచ్చు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ ప్రయత్నించండి.. స్వయంగా రూపొందించిన అందమైన కళాకృతులతో మీ ఇంటిని అలంకరించండి. స్నేహితుల పుట్టినరోజుకు అందమైన గ్రీటింగ్ కార్డులు తయారుచేసి ఇవ్వండి.. మీకన్నా మెరుగైన క్విల్లర్స్ లేరని నిరూపించుకోండి..!!

మూలుగుతున్న పల్లెలు..!

(కంచికచర్ల)

వర్షాకాలంలో వైరల్ జ్వరాలు ప్రబలటం సాధారణం. అయితే ప్రతి గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య అధికంగా ఉంది. దోమల వల్లనే జ్వరాలు వస్తున్నాయని ప్రతి ఒక్కరూ వాపోతున్నారు. ఈ సీజన్‌లో గ్రామాల్లో దోమలు ఉధృతంగా ఉన్నాయి. వర్షాలు పడుతుండటం, డ్రైనేజీ సదుపాయం లేకపోవటం, ఎక్కడికక్కడ మురుగునీరు నిల్వ ఉంటున్నందున దోమలు వృద్ధి చెందుతున్నాయి. రేయింబవళ్లు దోమ కాటుకు గురవుతుండటంతో జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు ఖాళీగా

● కంచికచర్ల మండలం మోగులూరుకు చెందిన శంకర్‌కు నాలుగు రోజుల క్రితం జ్వరం వచ్చింది. మందులు వాడుతున్న జ్వరం తగ్గలేదు. మూడో రోజు డెంగ్యూగా నిర్ధారణ అయింది. ప్లేట్‌లెట్స్ 50 వేలకు పడిపోయాయి.

● కంచికచర్ల పెద్ద బజారుకు చెందిన ఒక చిన్నారికి మూడు రోజుల నుంచి జ్వరం 102, 103 డిగ్రీలకు తగ్గటం లేదు. సోమవారం విజయవాడలో ఒక ప్రైవేట్ ఆసు పత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేయించగా డెంగ్యూగా తేలింది.

● నందిగామ డీవీఆర్ కాలనీలో ఒకే కుటుంబంలో తండ్రి గాలం పరమేశ్వరరావు, ఇద్దరు కుమారులు రామాం జనేయులు, మణికంఠ జ్వరంతో బాధపడుతున్నారు. నందిగామ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

● చందర్లపాడు మండలం పోపూరుకు చెందిన సునీల్‌కుమార్ టైఫాయిడ్‌తో బాధపడతున్నారు.

విజృంభిస్తున్న జ్వరాలు

ఉండటం లేదు. రోగులలో ఎక్కువ మంది జ్వరాల బాధితులే ఉంటున్నారు. నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణంగా ఓపీ 120 నుంచి 130 వరకు ఉంటుంది. జ్వరాలు విజృంభించటంతో కొద్ది రోజుల నుంచి ఓపీ 150 నుంచి 180 వరకు పెరిగింది. వైరల్ జ్వరమైనా నాలుగు రోజుల వరకు తగ్గటం లేదు. ఒకవేళ జ్వరం తగ్గినప్పటికీ నీరసం ఎక్కువగా ఉంటోంది. డెంగ్యూ ఒక పట్టాన నిర్ధారణ కావటం లేదు. కొద్ది రోజుల క్రితం ఒకరు కంచికచర్లలో ప్రైవేట్ ల్యాబ్‌లో డెంగ్యూ పరీక్ష చేయించుకోగా, నెగిటివ్ అని వచ్చింది. వెంటనే నందిగామ వెళ్లి చేయించుకోగా పాజిటివ్ అని వచ్చింది. పరీక్షలు, మందులు, వైద్యుల ఫీజులకు వందలు చాలటం లేదు. దీనికితోడు కొంత మందికి ప్లేట్‌లెట్స్ కూడా పడిపోతుండటంతో ఆందోళన కల్గిస్తున్నది. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే రూ.50 వేలకుపైగా ఖర్చు అవుతోంది.



చికిత్స పొందుతున్న సునీల్‌కుమార్



టైఫాయిడ్‌తో బాధపడుతున్న మంగమ్మ

● వైరల్ జ్వరాలు ఉన్నాయి



ప్రస్తుతం వైరల్ జ్వరాలు ఉన్నాయి. డెంగ్యూ కేసులు లేవు. కొద్ది రోజుల నుంచి ఓపీ సంఖ్య పెరిగింది. కావల్సిన మందులు అందుబాటులో ఉన్నాయి. జ్వరం రాగానే ఆందోళనచెందాల్సిన అవసరం లేదు.. పంచాయతీ, పీహెచ్‌సీల సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఎబెట్ మందు చల్లాలి. ప్రభుత్వ పరంగా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాం జ్వర పీడితులకు వైద్యం అందిస్తాం

- లక్ష్మీకుమారి, సూపరింటెండెంట్, నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి.

● పారిశుధ్య చర్యలు చేపట్టాలి

ముందుగా పారిశుధ్యం లోపం లేకుండా చర్యలు తీసుకోవాలి. మురుగునీరు నిల్వ లేకుండ చూడాలి. ముఖ్యంగా వర్షంనీరు ఇళ్ల పరిసరాల్లోని ఖాళీ డబ్బాలు, కొబ్బరి బొండాలు, టైర్లు, ఇతర వస్తువుల్లో చేరే అవకాశం ఉన్నందున అవి లేకుండా చూడాలి.

జ్వర పీడితులకు చికిత్స

● పాములలంకలో నలుగురు డాక్టర్ల సేవలు

● ప్రత్యేక వైద్యశిబిరాన్ని పరిశీలించిన డీఎంఅండ్‌హెచ్‌వో శాస్త్రి

పాములలంక(తోట్లవల్లూరు) : మండలంలోని పాములలంకలో జ్వర బాధితులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలను కల్పిస్తున్నట్టు డీఎంఅండ్‌హెచ్‌వో టివిఎస్ఎన్ శాస్త్రి చెప్పారు. పాములలంక ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించారు. రోగుల ఆరోగ్యంపై వాకబు చేశారు. డాక్టర్ గోపాలనాయక్, తహసీల్దార్ జి భద్రు, గ్రామ సర్పంచ్ పాముల శ్రీనివాసరావులతో మాట్లాడి గ్రామంలో పరిస్థితులను తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టామని, ఎక్కడ మురుగు లేకుండా చేశామని, రోడ్లపై మట్టిని తొలగించామని, దోమల నివారణ మందును ప్రతి ఇంటిలో స్ప్రే చేయించామని సర్పంచ్ డీఎంఅండ్‌హెచ్‌వోకి వివరించారు. గ్రామంలో జ్వరాల పెరుగుదల తగ్గిందని డాక్టర్ గోపాలనాయక్ చెప్పారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్‌వో శాస్త్రి విలేకరులతో మాట్లాడుతూ పాములలంకలో జ్వర బాధితులకు వైద్య సేవలు అందించటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని చెప్పారు. నలుగురు డాక్టర్లను ఏర్పాటు చేశామని, బయటి నుంచి వైద్య సిబ్బందిని తీసుకు వచ్చామని తెలిపారు. జిల్లా మలేరియా ఆఫీసర్ ఆదినారాయణ గ్రామంలో ఉండి పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్నవి వైరల్ జ్వరాలేనని, అందుచేత గ్రామస్థులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. సోమవారం 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, వీరిలో కొత్తగా జ్వరం సోకిన వారు ఐదుగురు మాత్రమే తేలారని, మిగతావారు పాతవారని చెప్పారు. బాగా నీరసించిన ఎనిమిది మందిని అంబులెన్స్ ద్వారా విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించామని తెలిపారు. చిన ఓగిరాల డాక్టర్ మనోజ్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీతమ్మ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు.



జ్వరం పీడితులను పరీక్షిస్తున్న శాస్త్రి

అప్పికట్లలో వైరల్ జ్వరాలు

పెదపారుపూడి : మండలంలోని అప్పికట్లలో వైరల్ జ్వరాలతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ శివారు వైఎస్ఆర్ కాలనీలో ఇంటికి ఒకరు చొప్పున జ్వరం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతోపాటు వర్షంనీరు డ్రెయిన్లలో నిల్వ ఉండ డంతో ఈ పరిస్థితి నెలకొంది.

దీంతో మండల స్థాయి అధికారులు అప్పికట్లలో వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటుచేశారు. ఈ వైద్యశిబిరాన్ని తహసీల్దార్ ఎండిఎంఎ ఆదిల్, డీఎల్‌పీవో విక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఏడుగురికి టైపాయిడ్, ఇద్దరికి మామూలు జ్వరాలు ఉన్నాయన్నారు. మిగిలిన వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పారిశుధ్యం మెరుగుదలకు వెంటనే చర్యలు తీసుకుం టున్నామన్నారు. గ్రామస్థులు ఎటువంటి అనారోగ్యం ఉన్నా వెంటనే ఈ వైద్య శిబిరంలో చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరాన్ని రెండు,మూడు రోజులు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు, సర్పంచ్ సాయిల ప్రమీలారాణి, ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వో బివిఆర్, కార్యదర్శి నరసింహారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పారిశుధ్యం పరిశీలిస్తున్న అధికారులు

సినిమాలు

చల్లపల్లి: సాగర్: లై, **కోమల:** ఆనందో బ్రహ్మ, **కమల్:** నేనే రాజు నేనే మంత్రి, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 24 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 23న

(ఆగస్టు 22వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

జాతీయ క్రీడా దినోత్సవం 29న

అవనిగడ్డ : హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని చల్లపల్లి సబ్‌జోన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వ్యాయామోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 17 సంవత్సరాలలోపు బాలబాలికలకు కబడ్డీ, బాలురకు 100 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, డిస్కస్ త్రో అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. బాలికల 100 మీటర్లు, 400 మీటర్లు, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, డిస్కస్ త్రో పోటీలను ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. 29న ఉదయం 9 గంటలకు క్రీడాజ్యోతి ర్యాలీ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమవుతుందన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఎంట్రీలను ఈ నెల 26 సాయంత్రం 5 గంటలలోపు అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ పి.ఎన్.వి.గోపాల్, కె.వి.ఎస్. ప్రసాద్‌లకు అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9490715943ను సంప్రదించాలని అన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన..

నాగాయలంక: స్థానిక జడ్పీ పాఠశాల ఆడిటోరియంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆహారజ్యోతి - చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగాయలంక, ఏటిమొగ సెక్టార్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అపరంజి జ్యోత్స్న, సలీమున్నీసా తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల్లో పోషకాలు, పౌష్టికాహారంపై డ్వాక్రా మహిళలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తామన్నారు.

ఎదురుమొండిలో సాగుకు శ్రీకారం

నాగాయలంక : ఎదురుమొండి దీవుల్లో వరిసాగుకు శ్రీకారం చుట్టినట్టు మాజీ సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాయుడు మస్తానరావు తెలిపారు. ఎదురుమొండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలను దృష్టిలో పెట్టుకుని వరిసాగుకు కమిటీ నిర్ణయించిందన్నారు. నారుమడులు పోసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఎత్తిపోతల ద్వారా రిజర్వాయర్‌లో నీటిని తోడుతున్నట్లు తెలిపారు.

పశుగ్రాస క్షేత్రాలకు అనుమతి

ఘంటసాల: మండలంలో 20 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ నుంచి అనుమతి లభించిందని ఏపీఎం శ్రీదేవి తెలిపారు. పాపవినాశనంలో ఏడు ఎకరాల 20 సెంట్లలోనూ, శ్రీకాకుళంలో ఏడు ఎకరాల 53 సెంట్లు, వేములపల్లిలో ఒక ఎకరం 54 సెంట్లు, దాలిపర్రులో మూడు ఎకరాల 15 సెంట్లు, దేవరకోటలో 56 సెంట్లలోనూ పశుగ్రాసాన్నిపెంచనున్నట్లు ఆమె తెలిపారు. లీజుదారునకు ఎకరానికి రూ.21,960 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

రహదారి నిర్మాణానికి రూ.లక్ష మంజూరు

ఘంటసాల: ప్రధాన రహదారి నుంచి స్త్రీశక్తి భవనం వరకు రహదారి నిర్మాణానికి రూ.లక్ష మంజూరైనట్లు తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు తెలిపారు. కొడాలి - ఘంటసాల ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి స్త్రీ శక్తి భవనం వరకు 100 మీటర్ల పొడవునా రబ్బీషతో ఈ రహదారిని అభివృద్ధి పర్చనున్నట్టు చెప్పారు.

వంతులవారీ విధానాన్ని రద్దు చేయండి

● సాగునీరు పూర్తిస్థాయిలో అందించండి
● బీజేపీ కిసాన్‌మోర్చా నాయకుడు సముద్రయ్య

కోడూరు: ఈస్ట్, సౌత్ చానల్‌కు వంతులవారీ నీటి సరఫరా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని బీజేపీ జిల్లా కిసాన్‌మోర్చా నాయకుడు సిద్ధినేని సముద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నదులకు వరదనీరు పుష్కలంగా వచ్చినా... అధికారులు అనాలోచితంగా ఆ నీటిని సముద్రం పాలు చేస్తున్నారే తప్ప రైతుల అవసరాలకు వినియోగించటం లేదని ఆరోపించారు. కోడూరు మండలంలో కాలువల చివరి భూములకు సాగునీరు నేటివరకు చేరకపోవటంతో అధిక శాతం రైతాంగం సాగుకు సంసిద్ధం కాలేదని ఆయన తెలిపారు. నారేపాలెం సమీపంలో 2, 3, 6వ నెంబర్ కాలువల వరకు సాగునీరు లేక నారుమళ్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి వంతులవారీ విధానాన్ని రద్దు చేసి సాగునీరు పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు.

పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు సంగాబత్తుల నర్సయ్య, రామారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హిందూ మతాన్ని కాపాడుకునేందుకే 'దివ్యదర్శన' యాత్ర



బస్సు యాత్రను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు

ఘంటసాల: రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యదర్శన కార్యక్రమంలో భాగంగా మండలం నుంచి 200 మంది యాత్రికులు పలు ఆలయాల సందర్శనకు సోమవారం బయలుదేరి వెళ్లారు. స్థానిక బాలపార్వతీ సమేత జలధీశ్వరస్వామి దేవాలయం నుంచి ఉదయం ఈ యాత్రను ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఎంపీపీ అందె సూర్యభవానిలు జెండా ఊపి ప్రారంభించారు. టీటీడీ ఏర్పాటు చేసిన నాలుగు బస్సులలో యాత్రికులు దివ్య దర్శనానికి తరలివెళ్లారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చెందిన పేదలు వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రభుత్వం దివ్యదర్శనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. హిందూ మతాన్ని, ధర్మాన్ని కాపాడుకునేందుకు ఈ యాత్ర ఎంతగానో దోహదపడుతుందన్నారు.

దివ్యదర్శన యాత్రలో భాగంగా భక్తులు సింగరాయకొండ, శ్రీకాళహస్తి, తిరుచానూరు, తిరుమల, ఒంటిమిట్ట, శ్రీశైలం, త్రిపురాంతకం, విజయవాడలో ఉన్న దేవాలయాలను దర్శించుకుని ఈ నెల 24న తిరిగి వస్తారని సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. సర్పంచ్ కౌతవరపు నాగరత్నం, పీఏసీఎస్ అధ్యక్షుడు బండి పరాత్పరరావు, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సమరసతా ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ దుర్గా ప్రసాద్, ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

హరిప్రసాద్ మృతి బాధాకరం

● వసతి గృహాన్ని సందర్శించిన బీసీ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ మాధవీలత



విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న మాధవీలత

అవనిగడ్డ: పులిగడ్డ వద్ద ఆదివారం కృష్ణానదిలో మునిగి తూపాటి హరిప్రసాద్ మృతి చెందటం బాధాకరమని బీసీ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ మాధవీలత అన్నారు. సోమవారం వసతిగృహాన్ని సందర్శించిన ఆమె మృతుడితోపాటు స్నానానికి వెళ్లిన ముగ్గురు విద్యార్థుల నుంచి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌డబ్ల్యూవో సురేష్ బాధ్యతాయుతంగానే విధులు నిర్వహిస్తున్నారని, మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు విద్యార్థులు అనుమతి తీసుకున్నారని ఆమె చెప్పారు. ఆలయానికి వెళ్లే ముందు హరిప్రసాద్ తన తండ్రికి కూడా ఫోన్ చేసినట్లు అతడి మిత్రులు తనకు చెప్పారన్నారు. ఆమె వెంట డీడీ యుగంధర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణారావు ఉన్నారు.

విద్యార్థి మృతికి సంతాపం

అవనిగడ్డ రూరల్: పులిగడ్డ వద్ద కృష్ణానదిలో మునిగి మృతి చెందిన తోపాటి హరిప్రసాద్ సంతాప సూచకంగా రామచంద్రపురం దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది హరిప్రసాద్ మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. మార్కాపురం నుంచి వచ్చిన మృతుడి తండ్రి యలమంద విలేకరులతో మాట్లాడుతూ, అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తమ కుమారుడు కృష్ణానదిలో మునిగి మృతి చెందటం తమను ఎంతగానో కుంగదీసిందన్నారు. హరిప్రసాద్ తనకు నాల్గవ సంతానమని చెప్పారు. కొద్దిపాటి వ్యవసాయం చేసు కుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు తెలిపారు. చేతికంది వచ్చిన కుమారుడి మృతిని జీర్ణించుకోలేక పోతున్నామని యలమంద కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ సందర్భంగా పలువురు ఆయనను ఓదార్చారు.

మొక్కలకు రక్షణ ఏది!

వేలాది రూపాయలతో కొనుగోలు చేసిన మొక్కలను ప్రధాన రహదారి వెంబడి నాటారు కానీ వాటిని రక్షించే నాథుడే కరువయ్యాడు. కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి.. కోడూరు-నాగాయలంక ప్రధాన రహదారుల వెంబడి నాటిన కొబ్బరి, మామిడి, నేరేడు మొక్కలకు ఎటువంటి రక్షణ కల్పించకపోవటంతో మూగజీవాలు వాటిని ధ్వంసం చేస్తున్నాయి. అధికారులు స్పందించి మొక్కలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

-కోడూరు





రాజశేఖరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

శైవక్షేత్రాలు కిటకిట

అవనిగడ్డ: శ్రావణమాసం ముగింపురోజైన సోమవారం స్థానిక రాజరాజేశ్వరీ సమేత రాజశేఖరస్వామి (శివాలయం) దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అర్చకుడు ఫణి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ఈవో కె.వి.గోపాలరావు పర్యవేక్షించారు.

శివాలయంలో మహాలింగార్చన

దక్షిణ చిరువోలులంక (అవనిగడ్డ రూరల్): సోమావతి అమావాస్య సంపూర్ణ సూర్యగ్రహణం సందర్భంగా చిరువోలులంక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి కన్నా సోమావతి అమావాస్య ముందుగా వస్తుందని, ఈ సందర్భంగా అభిషేకం చేయించుకున్న వారికి సమస్త దుష్టగ్రహాలు పోతాయని ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా మహాలింగార్చన కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు.



స్వామికి పూజలు నిర్వహిస్తున్న విజయలక్ష్మి

బ్యాంక్ ఉద్యోగుల నిరసన

మోపిదేవి: ప్రజావ్యతిరేక సంస్కరణలు, పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 22న జాతీయ స్థాయిలో చేపట్టిన బ్యాంక్‌ల సమ్మెకు మద్దతుగా స్థానిక ఎస్‌బీఐ ఉద్యోగులు సోమవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఆలిండియా బ్యాంకర్స్ యూనియన్ ఫోరం పిలుపు మేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలు అమలు చేయాలని, బ్యాంక్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. జేబులకు బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. లోకల్ సెక్రటరీ కె.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన జరిగింది.



ఎస్‌బీఐ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

'బొండాడ'కు పలువురి పరామర్శ

నాగాయలంక: ఎల్ఈడీ బల్బుల దాత, పర్రచివర గ్రామానికి చెందిన బొండాడ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత బొండాడ రాఘవేంద్రరావు మాతృమూర్తి నిర్మలావతి ఇటీవల చనిపోగా, సోమవారం ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు తలశిల స్వర్ణలత, బొండాడ గణపతిరావు, టీడీపీ మండల అధ్యక్షుడు తుంగల కోటేశ్వరరావులు రాఘవేంద్రరావును, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఏవో శ్రీనివాసరావుకు పదోన్నతి



చల్లపల్లి: చల్లపల్లి ఏవో కె.శ్రీనివాసరావుకు ఏడీఏగా పదోన్నతి లభించింది. 2002లో మోపిదేవిలో వ్యవసాయశాఖలో ఏవోగా చేరిన శ్రీనివాసరావు 2007 నుంచి గొల్లపూడి ఎస్టీఎల్‌లోను, 2012 నుంచి చల్లపల్లిలో ఏవోగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలో మచిలీపట్నంలో ఏడీఏ బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా చల్లపల్లి ఏవోగా ఘంటసాల ఏవో వి.ఉషారాణి వ్యవహరించనున్నారు.

చెరకు రైతుకు 'రోటరీ' సాయం

లక్ష్మీపురం (చల్లపల్లి): రోటరీక్లబ్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం కేసీపీలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో వక్కలగడ్డకు చెందిన చెరకు రైతు మట్టా కృష్ణకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని కేసీపీ సీవోవో జి.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు.



నిమ్మగడ్డ లాకుల వద్ద కేఈబీలో నిండుగా ప్రవహిస్తున్న నీరు



7వ నెంబరు కాలువలో..



పుచ్చగడ్డ 6వ నెంబరుకు చేరని సాగునీరు

ఆశ-నిరాశల నడుమ వ్యవసాయం!

(చల్లపల్లి)

ఖరీఫ్ సీజన్‌లో కేఈబీ కెనాల్‌కు అత్యధికంగా 1500 క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో వర్షాల కారణంగా బ్యారేజీకి వర్షపునీరు రావటం.. నీటిమట్టం పెరగటంతో కాలువలకు గతంతో పోలిస్తే హెచ్చు స్థాయిలో నీటిని విడుదల చేశారు. దీంతో మెరక కాలువల్లో సైతం నీరు ప్రవహిస్తోంది. అయితే కొన్ని ప్రాంతాలకు సాగునీరు అసలు చేరలేదు. ఈ నేపథ్యంలో సాగునీరు ఎన్ని రోజులు ఉంటుందో.. ఎప్పుడు తగ్గుతుందోనన్న మీమాంస రైతుల్లో వ్యక్తమవుతోంది. ఆశ..నిరాశల నడుమ అన్నదాతలు వ్యవసాయం చేస్తున్నారు. ఎట్టకేలకు 7వ నెంబరు పంటకాలువకు సాగునీరందింది. నాదెళ్లవారిపాలెం వద్ద ప్రారంభమయ్యే ఈ కాలువ నాదెళ్లవారిపాలెం, రాముడుపాలెం, మేకావారిపాలెం, పాగోలు గ్రామాల్లో సుమారు 700 ఎకరాలకు సాగునీరందించాల్సి ఉంది. మెరక కాలువ కావటం, కేఈబీలో బిలో బెడ్‌లెవల్ ఉండటంతో ఇప్పటివరకూ చుక్కనీరు కాలువకు ఎక్కలేదు. పూర్తి స్థాయిలో నీటివిడుదల చేయకపోవటంతో ఇప్పటి వరకూ సాగునీరందలేదు. అయితే ప్రస్తుతం 1500 క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో ఎట్టకేలకు 7వ నెంబరుకు సాగునీరందుతోంది. పూర్తిస్థాయిలో కాకున్నా..పాగోలు వరకూ సాగునీరు రాగా, ఈ నీరు ఎన్నిరోజులు వస్తుందో తెలియని గందరగోళ స్థితిలో రైతులున్నారు. కాలువకు నీరు రాకపోవటంతో ఎక్కువమంది రైతులు ఇప్పటివరకూ నారుమడులు పోసుకోలేదు. ఎగువ ప్రాంతంలో రైతులు నీటిని ఉపయోగించుకుని నాట్లు

- **కేఈబీకి 1500 క్యూసెక్కులు విడుదల**
- **ఎట్టకేలకు 7వ నెంబరుకు సాగునీరు**
- **నేటికీ పుచ్చగడ్డకు చేరని వైనం**
- **చివరి భూములకూ సరఫరా చేయాలని అన్నదాతల వినతి**

వేసుకునే అవకాశం ఉన్నా, పాగోలు ప్రాంత రైతులకు ఆ పరిస్థితి లేదనే చెప్పాలి. నీటి సరఫరా నిరంతరాయంగా జరుగుతూ, మరోవైపు వర్షాలు కురుస్తుంటే కనీసం ఇంజన్ల ద్వారా తోడుకు నైనా పనులు మొదలుపెట్టుకునే అవకాశం ఉంటుంది.

6వ నెంబరు పంట కాలువలో నీరు సరఫరా అవుతున్నా దిగువ గ్రామమైన పుచ్చగడ్డకు చేరుకోలేదు. గతంలో రైతులు ఆందోళన చేయటం, అధికారుల చుట్టూ తిరగటంతో నిమ్మగడ్డ వద్ద లాకులు దించి లెవల్ మెయిన్‌టెన్ చేసి 6వ నెంబరుకు నీటిని వదిలారు. కేఈబీలో ప్రస్తుతం నీటిసరఫరా ఎక్కువగా ఉండటం, నిమ్మగడ్డ వద్ద 155 రీడింగ్ ఉన్నప్పటికీ 6వ నెంబరు చివరి భూములకు సాగునీరందని దుస్థితి. రామానగరం వరకు సాగునీటి సరఫరా జరుగుతుండగా, పుచ్చగడ్డకు చుక్కనీరు రావటంలేదు. నారుమడులు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలతో కాలువల్లో, బోదెల్లో చేరిన నీటిని ఇంజన్ల సహాయంతో ట్యూబుల ద్వారా మళ్లించుకుని నాట్లు వేస్తున్నారు. చిల్లలవాగులోని నీటిని ట్యూబుల ద్వారా మళ్లించుకుని

చివరి భూములకు సాగునీరు ఇస్తాం

బి.శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ, చల్లపల్లి

7వ నెంబరుకు రెండు రోజులుగా నీటిసరఫరా జరుగుతోంది. కేఈబీలో నీటి సరఫరా తగ్గితే ఇంజన్లు ఏర్పాటుచేసి నీటిని ఎత్తిపోస్తాం. 6వ నెంబరు కాలువలో సాగునీరు సరఫరా అవుతున్నా చివరి భూముల వరకూ నీటిని అందించాల్సి ఉంది. కాలువ మీదకు వెళ్లి అడ్డంకులను అధిగమించుకుంటూ రైతుల సహకారంతో చివరి భూములకు నీరందించేందుకు కృషిచేస్తాం.

వ్యవసాయం చేస్తున్నారు. వర్షాల కారణంగా కొంత మేలు జరుగుతున్నా..అంతలోనే మండుతున్న ఎండలకు చేలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎగువ రైతుల నీటిచౌర్యం, అడ్డంకులను తొలగించి చివరి భూములకు నీటిసరఫరా జరిగేలా చూడాలని అధికారులను వేడుకుంటున్నారు. అంతరాయం లేకుండా సాగునీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీటి కష్టాలు తీర్చాలి

డొక్కు రాంబాబు, రైతు-పుచ్చగడ్డ



పుచ్చగడ్డకు కాలువ వచ్చి 20 రోజులైంది. నారుమడులు చచ్చిపోతున్నాయి. కాలువ ఎగువన నీరు ఉన్నా దిగువకు రావటంలేదు. వాగులో నీటిని మళ్లించుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి రైతుల కష్టాలు తీర్చాలి.



గ్రామస్థులకు నగదు అందజేస్తున్న తెలుగువన్ ఫౌండేషన్ అధినేత కంఠమనేని రవిశంకర్

రహదారుల అభివృద్ధికి కృషి

అవనిగడ్డ: లంకమ్మమాన్యం రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలుగువన్ ఫౌండేషన్ అధినేత కంఠమనేని రవిశంకర్ అన్నారు. సోమవారం అధ్వానంగా ఉన్న లంకమ్మమాన్యం, రాజశేఖరపురం రహదారులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు బురదమయంగా మారిన రహదారుల దుస్థితిని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వీధిదీపాలు సక్రమంగా వెలగకపోవటంతో చీకటిలో బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుందని, విషసర్పాల వల్ల ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని తల్లడిల్లిపోతున్నామని ఆయన వద్ద వాపోయారు. స్పందించిన రవిశంకర్.. రహదారులపై బుసక వేయించాలని, అందుకు తాను రూ. లక్ష అందజేస్తానని చెబుతూ తక్షణ సాయంగా రూ.25 వేలు వారికి అందజేశారు. ఆయన వెంట కంఠమనేని పెదబాబు, బచ్చు హనుమాన్, చెన్నగిరి సత్యనారాయణ, మురళీకృష్ణ, నారేపాలెం శంకరరావు ఉన్నారు.

పోలీసు అనుమతులు తప్పనిసరి

అవనిగడ్డ: వినాయక చవితి సందర్భంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలకు అనుమతులు పొందాలని సీఐ ఎస్.వి.వి.ఎస్.మూర్తి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, మైక్ ప్రచారాన్ని నియంత్రించాలని, వినాయకచవితి పందిళ్ల ఏర్పాటుకు సంబంధిత స్థలాల యజమానుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. పందిళ్లలో అశ్లీల నృత్యాలు జరగరాదని, భక్తిపూరిత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వినాయక నిమజ్జనం తేదీని ముందుగానే తెలియజేస్తే బందోబస్తు నిర్వహిస్తామన్నారు. తొమ్మిది రోజులకు మించి చవితి వేడుకలకు అనుమతి ఇచ్చేది లేదని ఆయన స్పష్టం చేశారు. నిర్ణీత పుష్కరఘాట్లలోనే నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎస్సై మణికుమార్ పాల్గొన్నారు.

పింఛన్ ఇప్పించండి

'మీకోసం'లో వినతి

మోపిదేవి: స్థానిక మండల కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసంలో వివిధ సమస్యలపై పలువురు అర్జీలను అధికారులకు అందజేశారు. ఉత్తరచిరువోలులంకకు చెందిన పీతా లక్ష్మీవెంకటేశ్వరమ్మకు 13 సంవత్సరాలుగా వితంతు పింఛన్ వస్తుండగా, గత నాలుగు నెలలుగా పింఛన్‌ను వేరే గ్రామానికి చెందిన వ్యక్తుల ఖాతాలోకి నగదు జమ అవుతుందని, పింఛన్ ఇప్పించి ఆదుకోవాలంటూ ఎంపీడీవో స్వర్ణభారతి వినతిపత్రం అందించారు. మూడు నెలలుగా పింఛన్ సొమ్ము కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోపిదేవిలంక - నాగాయితిప్ప వెళ్లే రహదారిలో చెత్త, వ్యర్థాలను వేసి డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని, దీంతో ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిందంటూ మోపిదేవిలంకకు చెందిన బళ్లా శ్రీను ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు.

ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయండి

కోడూరు: ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేయాలంటూ అబ్ధిదారులు అధికారులకు అర్జీలు అందజేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మీకోసంలో ఎంపీడీవో బి.వెంకటేశ్వరరెడ్డికి అందజేశారు. మొత్తం ఆరు అర్జీలు స్వీకరించినట్టు ఎంపీడీవో చెప్పారు. నాలుగు గృహనిర్మాణాలకు, ఒకటి వృద్ధాప్య, ఒకటి వితంతు పింఛన్ నిమిత్తం దరఖాస్తులు అందజేసినట్టు తెలిపారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంఈవో టి.వి.ఎం.రామదాసు, ఏపీవో రవికుమార్, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల బహూకరణ

చల్లపల్లి: పదో తరగతిలో సత్తాచాటి మండలం నుంచి ప్రతిభా అవార్డులకు ఎంపికైన ఆరుగురు విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం ట్యాబ్‌లు అందజేసినట్లు ఎంఈవో వి.మురళీకృష్ణ తెలిపారు. విజయశ్రీ సన్‌ఫ్లవర్ హైస్కూల్‌లో ముగ్గురు, శ్రీచైతన్య స్కూల్‌లో ఇద్దరు, సెయింట్ మదర్ థెరిస్సా నుంచి ఒకరు ప్రతిభా అవార్డులకు ఎంపికైనట్లు చెప్పారు.

చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ

రామానగరం (చల్లపల్లి): రామానగరం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కె.అనూరాధ తన మనుమడు వేమూరి అర్హన్ పుట్టినరోజును పురస్కరించుకుని అందజేసిన నోటుపుస్తకాలను 30 మంది విద్యార్థులకు ఎంఈవో వేమూరి మురళీకృష్ణ చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు.

ఏడో వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలి



నినాదాలు చేస్తున్న తపాల ఉద్యోగులు

అవనిగడ్డ: స్థానిక పోస్టాఫీసులో గ్రామీణ డాక్ సేవక్‌లు చేస్తున్న దీక్షలు సోమవారానికి ఆరో ఆరవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ న్యాయపరమైన తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

- **కొనసాగుతున్న పోస్టల్ ఉద్యోగుల సమ్మె**

ఆరో రోజుకు..

కోడూరు: కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ కోడూరు పోస్టాఫీసు వద్ద గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారానికి ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామీణ తపాల ఉద్యోగులు మాట్లాడుతూ ఏడవ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని పలు సమస్యలను తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. సమ్మె బాట పట్టిన ఉద్యోగులకు మద్దతుగా రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి బి.భవన్నారాయణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.నారాయణ, కె.శంకరశాస్త్రి, కె.నాగాంజనేయులు, ఎన్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ ఒడిలో.. జల క్రీడ

● నమూనా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు
● అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసేందుకు సన్నద్ధం
● త్వరలో పూర్తి స్థాయి అకాడమీ అందుబాటులోకి



జల క్రీడలను తిలకిస్తున్న విద్యార్థినులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్): వాటర్ స్పోర్ట్స్‌కు విజయవాడలో రంగం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ కృషితో జిల్లా క్రీడా రంగం అభివృద్ధి దిశగా అడుగులేస్తుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల్ని తయారుచేయడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. కనీవిని ఎరుగని రీతిలో తీర్చిదిద్దుతున్న జలక్రీడా అకాడమీ నమూనా కార్యక్రమాన్ని క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారుచేసేందుకు సకల సౌకర్యాలను ఏర్పాటుచేసినట్లుగా మంత్రి వివరించారు. జలక్రీడల్లో భాగంగా కెనాయింగ్, కయాకింగ్, కానో, కయాక్, రోయింగ్ వంటి క్రీడలను జిల్లాకు పరిచయం చేస్తున్నట్లుగా ప్రకటించారు. త్వరలో అమరావతి నుంచి అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఉద్భవించబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలను అభివృద్ధి చేయడంతోపాటు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి పది అకాడమీలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జలక్రీడా నమూనా కార్యక్రమాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆవిష్కరించిన క్రీడా పాలసీలో భాగంగా నాలుగు జలక్రీడా అకాడమీలు ఏర్పాటుచేయడంలో భాగంగా పున్నమి ఘాట్లో ఈ అకాడమీని ప్రారంభించినట్లు చెప్పారు.విజయనగరం జిల్లాలోని తాడిపూడి, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ, నాగాయలంకలోనూ అకాడమీలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నిష్ణాతులైన కోచ్‌ల ఆధ్వర్యంలో 12-18 సంవత్సరాల వయసు గల క్రీడాకారులకు శిక్షణ ఇస్తామని వివరించారు. మూడు స్పోర్ట్ సిటీలను రాష్ట్రవ్యాప్తంగా విశాఖ, అమరావతి, తిరుపతిలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయి ప్రణాళికలను రూపొందించిందని తెలిపారు. ఈ జలక్రీడా అకాడమీలను రూ.3కోట్లతో అన్ని వసతులు కల్పించడంతోపాటు దూరప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు హాస్టల్ వసతి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలను జారీచేశారని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, క్రీడాకారులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు బెస్ట్ పాలసీని రూపొందించిందని అన్నారు. నగరంలోని విద్యాదరపురంలో ఉన్న ఎనిమిది ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేసి క్రీడా మైదానం ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



సాయం సంధ్యలో కృష్ణా తీరం

పాల్వంచ ప్రక్రియపై స్పందన

పాల్వంచలో ఇటీవల జరిగిన కోచ్‌ల నియామకాలపై మంత్రి స్పందించారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు అందిపుచ్చుకున్న సంస్థ పాల్వంచలో నియామక ఇంటర్వ్యూలు నిర్వహించిందని, అంతకు మించి మరే తప్పు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఎంపికయిన వారి నుంచి రూ.50వేలు డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి దృష్టికి పలువురు తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఒకవేళ డిమాండ్ చేస్తే పూర్తి వివరాలను తన దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పోటీపడుతున్న క్రీడాకారులు



హోరెత్తనున్న జానపదం

● నేడు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా భారీగా ప్రదర్శనలు
● ముస్తాబైన సంగీత కళాశాల ● అన్ని జిల్లాల నుంచి కళాకారుల రాక

విజయవాడ కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించనుంది. సత్యనారాయణపుర ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాల ఆవరణంలో సుమారు 500 మంది జానపద కళాకారులు తమ జానపదుల ప్రదర్శనలతో హోరెత్తించనున్నారు. విశాఖపట్నంకు చెందిన కళాకారులతో నెమలి నృత్యాలు, శ్రీకాకుళంకు చెందిన కళాకారులతో తప్పెటగుళ్లు, ముదినేపల్లి ప్రాంతానికి చెందిన కళాకారులతో డప్పు నృత్యాలు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కళాకారులతో గరగలు, నగరానికి చెందిన కళాకారులతో పులివేషాలు, కడప జిల్లాకు చెందిన కళాకారులతో 'చెక్కభజన', తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కళాకారులతో బుట్టబొమ్మలు, కథాకళి నృత్యాలు, కర్నూలు ప్రాంతానికి చెందిన కళాకారులతో పిచ్చిగుంట్ల వారి జానపదాలతో బయలాట ప్రదర్శనలు చేయనున్నారు. వీరితో పాటు వేదికపై రాష్ట్ర సాంస్కృతిక యువజన రాయబారి జువ్వాది అంబికా నరసమ్మ ప్రత్యేక జానపద బృంద నృత్యాలు, ప్రముఖ జానపద పరిశోధకులు పిళ్లా ఉమామహేశ్వరరావు పాత్రుని బృందం వీరనాట్యం, కరగలు, నాట్యాచార్యులు యల్లా జోష్యుల అనురాధ, సప్పా శివకుమార్, ఘంటసాల పవన్‌కుమార్, లంబాడీ నృత్యాంశాలు, పద్మశ్రీ హేమంత్, గుట్టు రాజగోపాల్, మావులూరి త్రినాథచారి బృందాలతో నృత్యాలు ప్రదర్శించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలకు ముందు కళాకారులతో బీఆర్‌టీఎస్ రోడ్డులో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్ పేర్కొన్నారు.

ఉప రాష్ట్రపతి సన్మానానికి ఏర్పాట్లు

● సచివాలయం వద్ద వేదిక
● ఐదు వేల మందితో బహిరంగ సభ
● స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ శశిధర్
● మూడు హెలీప్యాడ్‌లు సిద్ధం చేయాలని ఆదేశం

తుళ్లూరు: రాజధాని అమరావతిలోని సచివాలయం వద్దనే ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. వెలగపూడి సచివాలయం దక్షణ భాగంలోని ఎమ్మెల్యేల వాహన పార్కింగ్ ప్రదేశంలో సన్మాన కార్యక్రమం జరపాలని అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు. సభ జరిగే ప్రదేశం రోడ్డు అవతలి వైపు మూడు హెలీ ప్యాడ్‌లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అత్యున్నత పదవికి తెలుగు తేజం వెంకయ్య నాయుడు ఎన్నిక కావటంతో ప్రభుత్వం పౌర సన్మానం చేయాలని నిర్ణయించింది. ఈ నెల 26న ఉదయం పది గంలకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఐదువేల మందితో ఈ సన్మాన సభ జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. కలెక్టర్‌తోపటు సీఆర్‌డీయే కమిషనర్ శ్రీధర్, లాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు, ఏడీ సర్వే శ్రీనివాసకుమార్, ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశిధర్


ఎయిమ్స్ ముఖద్వార నిర్మాణం

'ఎయిమ్స్' రహదారికి గ్రీన్ సిగ్నల్


ప్రహరీ నిర్మాణ పనులు

- 1.60 కి.మీ పొడవున నాలుగు వరసల రహదారి
- పరిపాలన అనుమతి
- రూ.10 కోట్లు కోర్‌నెట్ ప్లాన్ కింద విడుదల
- ఎన్‌హెచ్-16తో అనుసంధానం
- సిద్ధమవుతున్న పశ్చిమ ప్రవేశ ద్వారం
- చివరి దశలో ప్రహరీ నిర్మాణం

ఆంధ్రజ్యోతి, గుంటూరు/మంగళగిరి: మంగళగిరిలో నిర్మాణం జరుగుతున్న ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్డుని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అటవీ భూముల్లో భూసేకరణకు ఉన్న అడ్డంకులను తొలగించడంతో నాలుగు వరసల రహదారి నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ ముందుకొచ్చింది. 1,600 మీటర్ల పొడవున నిర్మాణం జరగనున్న ఈ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం కోరనెట్ ప్లాన్ కింద నిధులను మంజూరు చేసింది. అత్యవసర పనిగా ప్రభుత్వం గుర్తిస్తూ ఆర్‌అండ్‌బీ శాఖ పిలిచిన షార్టుటెండర్ల నిర్ణయాన్ని ఆమోదిస్తూ సోమవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుమితా దావ్రా ఉత్తర్వులు వెలువరించారు.

ఎయిమ్స్‌కు పాత జీఎన్‌టీ రోడ్డు నుంచి ఒకవైపు కనెక్టివిటీ ఉన్నది. అయితే ఎన్‌హెచ్-16 నుంచి రోడ్డు కనెక్టివిటీ కావాలని ఎయిమ్స్ యాజమాన్యం కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు సమ్మతించింది. సెంట్రల్ డివైడర్, లైటింగ్ సౌకర్యంతో నాలుగు వరసల రహదారిని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలి. అలానే రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ తప్పనిసరి. అలానే డ్రైనేజీ నిర్మాణం చేయాలి. సుమారు 1.60 కిలోమీటర్ల పొడవునా ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి ఇవ్వాల్సిన బాధ్యతను ఆర్‌అండ్‌బీ జిల్లా శాఖకు ప్రభుత్వం అప్పగించింది. సుమారు రూ.10 కోట్లు రోడ్డు నిర్మాణానికి అవసరమౌతాయని అంచనా వేసి పరిపాలన అనుమతిని ఇచ్చింది. ఈ రోడ్డుని ఎమర్జెన్సీ వర్కు కింద రోడ్లు, భవనాల శాఖ చేపడుతుంది. ఈ నేపథ్యంలో షార్టు టెండర్లు పిలిచి ఏజెన్సీని ఎంపిక చేసేందుకు ముందస్తు అనుమతిని కూడా మంజూరు చేసింది. దీని దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా కాంట్రాక్టర్‌ని ఎంపిక చేసి రోడ్డు నిర్మాణం చేపడతామని ఆర్‌అండ్ బీడిపార్టుమెంట్ పర్యవేక్షక ఇంజనీర్ కేవీ రాఘవేంద్రరావు తెలిపారు.

తుది దశకు ప్రహరీ

ఇప్పటికే ఎయిమ్స్ నిర్మాణ ప్రాంతం చుట్టూ నాలుగైదు కిలోమీటర్ల నిడివిలో రూ.8.86 కి.మీ. వ్యయంతో ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం పశ్చిమ నైరుతీ దిశలో మిగిలివున్న నిర్మాణ పనులను జరుగుతున్నాయి. మంగళగిరి ఓవర్ బ్రిడ్జి నుంచి ఎయిమ్స్‌లోకి దారితీసే ప్రస్తుత రోడ్డు మార్గంలో తొలి మలుపు సమీపంలో అంటే పాత హైవే నుంచి 500మీటర్ల దూరంలో ఎయిమ్స్ ముఖద్వారాన్ని రెండు వరుసలుగా నిర్మిస్తున్నారు. ఎయిమ్స్ ప్రహరీ పనుల్లో భాగంగా దీనిని కూడ నిర్మిస్తున్నారు. ఈ పనులు నెల రోజుల్లో పూర్తి కాగలవని అంచనా వేస్తున్నారు. మరి కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రధాన భవంతుల నిర్మాణాలను చేపట్టనున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ చెబుతున్నారు.

ముందున్న పనులు ఇలా..

మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఎయిమ్స్ పనులు జరిపించాలంటే.. అందులో వున్న పాత టీబి శానిటోరియం తాలూకు భవంతులను పూర్తిగా తొలగించాలి. వీటితో పాటు ఎన్డీఆర్‌ఎఫ్ నిర్మించుకున్న రెండు భవంతులను సైతం తొలగించాల్సి రావొచ్చు. పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ చేపట్టాల్సి వుంటుంది. ప్రాంగణంలోకి నిర్మాణ ముడి పదార్థాలను తరలించడానికి, భారీ మెషినరీని తీసుకురావడానికి తూర్పువైపున్న హైవే నుంచి కిలోమీటరు పొడవున వందడుగుల రహదారి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సివుంది. ప్రత్యేక తాగునీటి పథకాన్ని, ప్రత్యేక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేసుకోవల్సివుంది. ప్రధానంగా పర్యావరణ అనుమతులను సాధించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాల్సివుంది. నిర్మాణ పనులు మొదలయ్యేలోగా ఈ పనుల్లో కొంత పురోగతిని సాధించగలిగితేనే 2019 నాటికి ఎయిమ్స్ ప్రారంభోత్సవానికి సన్నద్ధం అవుతుంది.

అగ్రి కోర్సులతో ఉద్యోగ అవకాశాలు

వీసీ డాక్టర్ వీ దామోదరనాయుడు

తాడికొండ: వ్యవసాయ అనుబంధ కోర్సులను కష్టపడి చదివితే ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వీ దామోదరనాయుడు అన్నారు. లాం ఆడిటోరియంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న బైపీసీ స్ట్రీమ్ డిగ్రీ కోర్సుల కౌన్సెలింగ్‌ను సోమవారం ఆయన పరిశీ ంచారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులు రైతు సేవలకు అంకితం కావాలని అన్నారు. కూలీ చేసుకుని, బిడ్డలను చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని వృథా కానివ్వ కుండా విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివి, ఉన్నత స్థానా లకు ఎదగాలని సూచించారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ, డీన్ డాక్టర్ టీ రమేష్‌బాబు, లాంఫాం ఏడీఆర్ డాక్టర్ పీ రత్నప్రసాద్ పాల్గొన్నారు.

ఎవరెస్ట్ అధిరోహకులకు ప్రోత్సాహకం

తాడేపల్లి టౌన్: ఇటీవల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులకు హైదరాబాద్ స్వర్ణభారతి ట్రస్ట్ వారు రూ.3 లక్షల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ మొత్తాన్ని ఒక్కో విద్యార్థికి రూ.17 వేల చొప్పున నగదు చెక్కులను ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి దేవర వాసు తమ సంస్థ కార్యాలయంలో సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న సంస్థ కార్యదర్శి వాసు

దూర విద్య పీజీ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: వర్సిటీ దూర విద్యా కేంద్రం పరిధిలో ఈ ఏడాది మేలో నిర్వహించిన పీజీ పరీక్షల ఫలితాలను విడుదల చేరసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. ఎంఏ ఎకనామిక్స్, ఎమ్మెస్సీ (ఐటీ) ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలను వెల్లడించామన్నారు. సెప్టెంబరు 2వ తేదీ లోగా రీవాల్యూయేషన్ ఫీజు చెల్లించాలన్నారు.

నేడు ఎంపీఈడీ రెండో విడత కౌన్సెలింగ్

వర్సిటీ పరిధిలో ఎంపీఈడీ ప్రవేశాలలో భాగంగా మంగళవారం రెండో విడత కౌన్సెలింగ్ జరుగుతుందని పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ ఎం.రామిరెడ్డి తెలిపారు. విద్యార్థి కేంద్రం, మొదటి అంతస్తులో కౌన్సెలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.

నేడు జిల్లాకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాక

గుంటూరు (మెడికల్): కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఆయన వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొంటారు. మంగళవారం ఉదయం 9 గంటలకు కేంద్రమంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుని ఆయన నివాసగృహంలో కలుస్తారు. ఉదయం 11.15 గంటలకు గుంటూరు వైద్యకళాశాలకు అనుబంధంగా తాడికొండలో రూ.నాలుగు కోట్ల వ్యయంతో ఆధునికీకరించిన రూరల్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.10 గంటలకు గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాలలో బీజేపీ కార్యకర్తలతో కలిసి సంకల్ప దీక్షలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు గుంటూరు వైద్యకళాశాలకు చేరుకుని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు గుంటూరు రూరల్ మండలం పొత్తూరులోని కేర్ దంత వైద్య కళాశాలకు అనుబంధంగా నిర్మించే కేర్ దంత వైద్యశాల నిర్మాణానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా శంకుస్థాపన చేస్తారు. రాత్రి 7.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడ నుంచి ఢిల్లీకి బయల్దేరతారు.

బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలు

- ఆడిట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి
- ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లు (డీసీసీబీ)లో సకాలంలో ఆడిట్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు ఆదేశించారు. గుంటూరు శ్యామలానగర్‌లోని సహకార శాఖ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం డీసీసీబీలో సీఈవోలు, డీఆర్‌లు, డీసీవోలు ఇతర అధికారులతో ఆయన సమీక్షించారు. సమావేశానికి సహకార శాఖ రాష్ట్ర కమిషనర్ మురళీ అధ్యక్షత వహించారు. పిన్నమనేని మాట్లాడుతూ జాతీయ బ్యాంకులకు ధీటుగా సహకార వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. సొసైటీలు, డీసీసీబీలపై వస్తున్న ఆరోపణలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ డీసీవోలు క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. బోగస్ ధ్రువీకరణ పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలతో సహకార సంఘాల్లో రుణాలు తీసుకునే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బోగస్ ఆస్తులు తాకట్టుపెట్టుకుని రుణాలు ఇచ్చేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ మురళీ మాట్లాడుతూ కొత్త ఆడిట్ విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో 13 జిల్లాల అధికారులు, జీడీసీసీబీ చైర్మన్ ముమ్మనేని వెంకటతిసుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకార శాఖ హైలెవల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

హైవేపై ద్విచక్రవాహనాలు, ఆటోలు నిషేధం

మంగళగిరి రూరల్: ఇక నుంచి హైవే మీదుగా ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళితే పోలీసుల చర్యలు తప్పవు. ప్రమాదాల నివారణకు అర్బన్ ఎస్పీ విజయరావు, రోడ్డు సేఫ్టీ అధికారి కమలాకర్‌రావుల ఆదేశాల మేరకు పోలీసులు ఈ దిశగా చర్యలు ప్రారంభించారు. సోమవారం నాగార్జున యూనివర్సిటీ సమీపంలో పోలీసు సిబ్బంది హైవే వద్ద నిలబడి ద్విచక్రవాహనాలను, ఆటోలను హైవేపైకి వెళ్లకుండా పక్కన వున్న సర్వీసు రోడ్డు మీదుగా మళ్లించారు. హైవే రూల్స్ ప్రకారం కూడా ద్విచక్ర వాహనాలు, ఆటోలు హైవేపై వెళ్లరాదని, ఎక్కడ వున్నా సర్వీసు రోడ్డు నుండే వెళ్లాలని పెదకాకాని ఎస్ఐ రంగారావు చెప్పారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ పోలీసు సిబ్బంది హైవేపై వెళుతున్న ఆటోలు, వాహనదారులకు విషయాన్ని వివరిస్తూ సర్వీసు రోడ్డులోకి మళ్లించారు. కనకదుర్గమ్మ వారధి నుంచి సర్వీసు రోడ్డు మీదుగానే ఆటోలు, ద్విచక్రవాహనాలు రావాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం నుండి హైవేల ప్రాంతంలో బోర్డులు కూడా ఏర్పాటు చేయనున్నట్టు రంగారావు తెలిపారు.



బైపాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు సూచనలు ఇస్తున్న మంగళగిరి రూరల్ పోలీసులు

బండరాళ్ల మధ్య భయం.. భయం

- ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ ● కనిపించని రక్షణ చర్యలు
- ప్రమాదం జరిగినా బయటకు రాదు ● పేరుకే ప్రభుత్వ నిబంధనలు
- నాలుగు దశాబ్దాలుగా మారని లీజు ● ఫిర్యాదుతో కదలిన కేంద్ర మైనింగ్ అధికారులు

కొండలు కరుగుతున్నాయి. కాంట్రాక్టర్ల జేబులు నిండుతున్నాయి. పాటించవలసిన నిబంధనలు గాలికొదిలేశారు. అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. జిల్లాలో ఉన్న క్వారీలను పరిశీలిస్తే పై విషయం స్పష్టంగా కనిపిస్తోంది. కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో ఉన్న కొండల్లో నిత్యం బ్లాస్టింగ్ జరుగుతూనే ఉంటుంది. డేంజర్ జోన్ అయినప్పటికీ ఎక్కడా రక్షణ చర్యలు కనిపించవు. ప్రమాదాలు జరిగినా బయటకు రావు. జిల్లాలో ఉన్న క్వారీలపై కథనం.

కంచికచర్ల: నిబంధనలకు విరుద్ధంగా క్వారీల్లో బ్లాస్టింగ్ జరుగుతున్నా పట్టించుకునే వారే లేరు. ప్రమాదాలు జరిగినా బయటకు రాని వైనం. జిల్లాలో మొత్తం 187 రాతి క్వారీలు ఉన్నాయి. వీటిలో కంచికచర్ల మండలం పరిటాల పరిధిలోనే 97 క్వారీలు ఉన్నాయి. సుమారుగా నాలుగు దశాబ్దాల నుంచి క్వారీల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. మొదట్లో బండరాళ్లను కూడా కూలీలే బలమైన సుత్తులతో పగులకొట్టేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావటంతో కొండలను ఒకేసారి పేలుడు పదార్థాలతో ముక్కలు చేస్తున్నారు. బ్లాస్టింగ్ సమయంలో రక్షణ చర్యలు లేవన్నది బహిరంగ రహస్యం. పరిటాల గ్రామంలో టీడీపీ వర్గీయులతో నెలకొన్న వైషమ్యాల దృష్ట్యా వైసీపీ నేతలు, క్వారీల్లో అడ్డగోలుగా జరుగుతున్న బ్లాస్టింగ్ గురించి కేంద్ర ప్రభుత్వ మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. హైకోర్టులో కూడా పిటీషన్ వేశారు.కేంద్ర మైనింగ్‌శాఖ ఉన్నతాధికారులు రెండు దఫాలుగా ఇక్కడికి వచ్చి రాతి క్వారీలను నిశితంగా పరిశీలించారు. ఏ ఒక్క క్వారీలో కూడా నిబంధనలు అమలు చేయడం లేదని తెలిసింది.

బ్లాస్టింగ్ కోసం కొండలను ఎక్కేందుకు ప్రస్తుతం గట్టితాడు (రోప్)లను వాడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో రోప్‌లు వాడకూడదు. కొండ ఎక్కేందుకు, దిగేందుకు వీలుగా ముందుగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఏ క్వారీలో కూడా మెట్ల మార్గం కనిపించటం లేదు. కార్మికులు రోప్‌లనే వాడుతున్నందున ప్రమాదాలకు గురవుతున్నారు.


కొండను ఎక్కేందుకు మెట్ల మార్గం ఏర్పాటు చేయకుండ వినియోగిస్తున్న గట్టితాడు

పేలుడు పదార్థాలు నింపేందుకు కొండలపై గాతాల లోతు 7.5 మీటర్ల మాత్రమే ఉండాలి. ఇక్కడ రిగ్‌లతో 20 మీటర్ల లోతకు పైగా గాతాలు వేస్తున్నారు. ఒకేసారి వందల సంఖ్యలో గాతాలు వేసి పేల్చుతున్నారు. కొండను పైభాగం నుంచి బ్లాస్టింగ్ చేయాల్సి ఉంది.పైభాగంతో పాటు మధ్యన, అడుగున కూడా బ్లాస్టింగ్ చేస్తున్నారు. మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా క్వారీలు నడుస్తుంటంతో కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నారు. త్వరలో లీజుదారులకు నోటీసులు ఇవ్వనున్నట్టు తెలిసింది.

రాతి క్వారీలను రెవెన్యూశాఖ అనుమతితో లీజులకు ఇవ్వటం, సీనరేజ్ వసూలుచేయటం వరకు రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని మైనింగ్ శాఖ బాధ్యత. క్వారీల్లో తవ్వకాలు, బ్లాస్టింగ్ అంతా కేంద్ర మైనింగ్ శాఖ పర్యవేక్షణలో ఉంటుంది. ఇక్కడ 2011 తర్వాత కొత్తగా ఎవరికీ లీజులు ఇవ్వలేదు. పాత లీజులే నడుస్తున్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తున్నందున లీజులు రద్దు చేయాల్సిందిగా కేంద్ర మైనింగ్ ఉన్నతాధికారులు సిఫార్సు చేయవచ్చంటున్నారు.

దీనిపై మైనింగ్ నందిగామ ఏడీ వైఎస్ బాబును వివరణ అడగ్గా, కేంద్రం నుంచి వచ్చే నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

బాక్సింగ్ రగడ

- ముదురుతున్న అసోసియేషన్ల ఆధిపత్య పోరు
- గుర్తింపు లేకుండా ఛాంపియన్‌షిప్‌ల నిర్వహణపై అభ్యంతరాలు
- రాఘవులుదే నిజమైన ప్యానెల్ అంటున్న రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్
- స్పందించని జిల్లా క్రీడాధికారులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఆదిపత్య పోరు అడ్డదారులు తొక్కుతోంది. గుర్తింపు లేకున్నా.. బూటకపు పోటీలను నిర్వహించేందుకు వెనుకాడటంలేదు. రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు రాఘవులు ప్యానల్‌కు జిల్లాలో అధికారిక గుర్తింపునిచ్చినట్టు ప్రకటిస్తున్నా.. రెండో వర్గం ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తూనే ఉంది. గుర్తింపు లేని బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న క్రీడల కారణంగా అటు క్రీడాకారులు, ఇటు క్రీడారంగం తీవ్రంగా నష్టపోతుందంటూ పలు క్రీడా సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ఇరవై ఏళ్లుగా ఉన్న రాఘవులు వర్గానికి చెందిన అసోసియేషన్‌ను కాదని, రెండో అసోసియేషన్‌ను ఇటీవల భుజాన వేసుకున్న కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్(కేడీఓఏ) పెద్దల తీరు ప్రశ్నార్థకంగా మారుతోంది.

జిల్లాలో బాక్సింగ్ అసోసియేషన్ రెండుగా చీలిన నేపథ్యంలో నిబంధనలకు నీళ్లొదిలి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కేడీఓఏపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక అసోసియేషన్‌ను అధికారికంగా గుర్తించే ముందు దానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్నదీ లేనిది గమనించాలి. కనీసం ఆ నిబంధనను కూడా పాటించని కేడీఓఏ సభ్యులు గుర్తింపును ప్రకటించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. 2016లో గుర్తింపు పొందినట్లు ఆధారాలు చూపుతున్న రెండో వర్గంపై రాఘవులు ప్యానెల్ అసోసియేషన్ ఆరోపణలు చేస్తుండగా, ఆ ఆరోపణలు నిజమేనంటూ కేడీఓఏ ఒకవైపు సమర్థిస్తూనే.. గుర్తింపుపై మాత్రం చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తుండడంతో బాక్సింగ్ క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఎప్పుడు? ఎక్కడ?

రాష్ట్ర విభజన అనంతరం బాక్సింగ్ అసోసియేషన్‌కు 2016 అక్టోబర్ 23న ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు జిల్లా క్రీడా శాఖ నుంచి బాక్సింగ్ కోచ్ కె.వి.ఎస్.కృష్ణ, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ నుంచి యూ.వి.రాఘవులు పరిశీలకులుగా వ్యవహరించారు. అప్పటివరకు సెక్రటరీగా వ్యవహరించిన రాఘవులును ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా చైతన్యకుమార్‌ను, వైస్‌ప్రెసిడెంట్‌గా కృష్ణను ఎన్నుకున్నారు. గుర్తింపులేని మరో అసోసియేషన్‌కు పోలీస్ శాఖలో ఉన్నతాధికారి మద్దతిస్తుండటంతో ఆ అధికారిపై డీజీపీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధం కానున్నట్టు తెలిపారు.

● పోటీల నిర్వహణపై అభ్యంతరాలు

గుర్తింపు లేకుండానే పోటీలను నిర్వహిస్తున్నారంటూ రెండో అసోసియేషన్ వ్యవహార తీరును పలు క్రీడా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. విజయవాడలోని రైల్వే స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలపై ప్రస్తుతం హాట్‌హాట్ చర్చలు జరుగుతున్నాయి. ఆ రెండో వర్గానికి గుర్తింపులేదని రాష్ట్ర స్థాయి బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు ప్రకటిస్తున్న సందర్భంలో నిర్వహించిన పోటీలకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్జా పాండురంగారావు, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఏ.రాఘవేంద్రరావులు పోటీలు నిర్వహింపజేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

రాఘవులదే అసలైన అసోసియేషన్

జి.వి.రవిరాజు, ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ

జిల్లాలో ఒలింపిక్ అసోసియేషన్ రెండుగా చీలిన నేపథ్యంలో ఏర్పడ్డ గందరగోళంలో భాగంగా ప్రెసిడెంట్ చిట్టిబాబు ప్యానెల్‌కు అవకాశం కల్పించాం. కృష్ణా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అందుకు మద్దతు పలికింది. కానీ అప్పటికే ఉన్న రాఘవులు ప్యానెల్ ప్రశ్నించడంతో అసలు విషయం తేటతెల్లమైంది. అందుకే చిట్టిబాబు ప్యానెల్‌ను పక్కన పెట్టాం. చివరగా రాఘవులు ప్యానల్‌నే అసలైన అసోసియేషన్‌గా గుర్తించాం. త్వరలో అందరికీ స్పష్టత ఇస్తాం.

శనగపప్పుపై జీఎస్టీ మినహాయించాలి

రాష్ట్ర ఫ్రైడ్ గ్రామ్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం

ఈడుపుగల్లు (కంకిపాడు) : శనగపప్పుపై కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ మినహాయించినా స్థానిక అధికారులు అమలుచేయడం లేదని ఆంధ్రప్రదేశ్ ఫ్రైడ్ గ్రామ్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం అన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు గ్రామ పరిధిలో ఉన్న రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ రమేష్‌బాబును రాష్ట్రంలోని 13 జిల్లాల మిల్లర్ల అసోసియేషన్ నాయకులు సోమవారం కలిసి విజ్ఞాప పత్రాన్ని అందచేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, శనగల నుంచి ఉత్పత్తి అయ్యే పచ్చిపప్పు, శనగపప్పుల్లో పచ్చిపప్పుకు జీఎస్టీని మినహాయించారని, అయితే శనగపప్పుకు జీఎస్టీ కట్టాల్సిందే అని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కోడ్ 07136000 ప్రకారం శనగపప్పుకు కూడా జీఎస్టీ మినహాయింపు ఉందన్నారు. జీఎస్టీ అమలు అయిన నాటి నుంచి నేటి వరకు కమర్షియల్ ట్యాక్స్ అధికారులను మూడు సార్లు కలిసి విన్నవించడం జరిగిందన్నారు. అయినా అధికారుల్లో చలనం లేదన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మినహా ఏ రాష్ట్రంలోనూ శనగపప్పుపై జీఎస్టీ విధించటం లేదన్నారు. కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కమి షనర్ రమేష్‌బాబును కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆర్‌వి సుబ్బయ్య, టి. సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా అగ్రస్థానం

విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనుల అమల్లో భాగంగా జిల్లా అగ్రస్థానంలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. ఉపాధి హామీ ప్రగతిపై సోమవారం జరిగిన ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన వివరాలను వెల్లడించారు. జిల్లాలో అమలవుతున్న ఉపాధి హామీ పనుల్లో మొత్తం 68926 మంది కూలీలకు ఉపాధి కల్పించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పంట సంజీవని పనుల్లో కూడా జిల్లా ముదంజలో ఉందని తెలిపారు.

అద్దె భత్యం పెంపుపై హర్షం

విజయవాడ: రాష్ట్రంలోని మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం పట్టణ పరిధిల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అద్దె ఇంటి భత్యం 20 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ఎపీ ఎన్జీఓ ఉద్యోగ సంఘాల నేతలు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న 14.5 శాతం నుంచి 20 శాతం పెంచాలని ఇటీవల శ్రీకాకుళం సిక్కోలులో జరిగిన సభలో ఎపీ ఎన్జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అశోక్‌బాబు, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి విజ్ఞప్తి చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అద్దె అలెవెన్సుల దస్త్రాలపై సంతకం చేయడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.


పైలాన్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

చింతలపూడి ఎత్తిపోతల పైలాన్ పనుల పరిశీలన

రెడ్డిగూడెం: మండల పరిధిలోని మద్దులపర్వ ఎన్ఎస్‌పి కెనాల్‌పై ఈనెలాఖరున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించనున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం పైలాన్ నిర్మాణ పనులను సోమవారం నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టే సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎ.కొండూరు నుంచి విస్సన్నపేట వరకు ట్రాఫిక్‌కు సంబంధించిన మార్కింగ్‌లు ఇచ్చారు. కార్యక్రమంలో మైలవరం సీఐ రామచంద్రరావు, రెడ్డిగూడెం, మైలవరం ఎస్ఐలు సతీష్‌కుమార్, రామకృష్ణ, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ నాదెళ్ళ చెన్నకేశవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బందరు రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం పెంపు?

పెనమలూరు : బందరురోడ్డు విస్తరణలో భాగంగా రైతులు తమకు ఇచ్చిన నష్టపరిహారం చాలదని ఆర్బిట్రేషన్ దరఖాస్తు చేసుకోవడంతో జాయింట్ కలెక్టర్‌తో జరిగిన చర్చల్లో బాధితులకు 10 శాతం నష్టపరిహారం చెల్లించే యోచనలో ఉన్నట్లు అధికారుల నుంచి సమాచారం. కంకిపాడు, పెనమలూరు మండలాలకు చెందిన కొన్ని గ్రామాలకు చెందిన బందరురోడ్డు విస్తరణ బాధితులు తమ భూముల విలువలు తక్కువ ధర నిర్ణయించి నష్టపరిహారం అందించారని, ప్రస్తుతం ధర ప్రకటించి మరింత నష్టపరిహారం అందించాలని జాయింట్ కలెక్టర్‌కి ఆర్బిట్రేషన్ కింద దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కంకిపాడు మండలానికి చెందిన బాధితులకు నష్టపరిహారం కింద కేటాయించిన ధరకు 10 శాతం పెంచి ఇస్తున్నట్లు జేసీ ప్రకటించారని, అదేవిధంగా పెనమలూరు మండలానికి చెందిన వారికి కూడా 10 శాతం లేదా కొంత పెంచి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దరఖాస్తు చేసుకున్న బాధితులందరికి వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

హైకోర్టు స్టేపై కౌంటర్ ఫైల్

బందరురోడ్డు విస్తరణలో భాగంగా పోరంకికి చెందిన కొందరు బాధితులు తమ నష్టపరిహారం విషయమై అధికారులు ఏకపక్ష ధోరణి అవలంభిస్తున్నారని హైకోర్టును ఆశ్రయించడంతో 2 వారాల పాటు తొలగించవద్దని స్టే మంజూరు చేశారు. దీంతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కలసి పెనమలూరు తహసీల్దార్‌తో స్టే వెకేట్‌కు కావాల్సిన ఆధారాలు తీసుకొని హైకోర్టుకు వెళ్ళారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారులు కూడా స్టే వెకేట్‌కి సంబంధించి వారు హైకోర్టుకు వివరాలను అందించనున్నారు. సెప్టెంబర్ 4న వాయిదా కావడంతో అధికారులు కౌంటర్ ఫైల్ సిద్ధం చేశారు. సెప్టెంబర్ 4న కోర్టు తీర్పు వెలువడనుంది.

వెలుగు ఫలాలు



● పేదరిక నిర్మూలనకు పండ్ల తోటల పెంపకం
● పెట్టుబడి లేకుండా పెంచే అవకాశం
● జిల్లాలో 1500 ఎకరాల్లో ● మూడేళ్లపాటు ఇన్‌పుట్స్



ఆంధ్రజ్యోతి, విజయవాడ : సన్న, చిన్నకారు రైతులు తమ భూమిలో రూపాయి పెట్టుబడి లేకుండా ఫల సాయం పొందవచ్చు. జిల్లాలో పేదరిక నిర్మూలనకు వెలుగు ప్రాజెక్ట్ ద్వారా పండ్లతోటల పెంపకాన్ని ఇటీవలే ప్రారంభించారు. వెలుగు ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 50వేలు, జిల్లాలో 1500 ఎకరాల్లో పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, వెలుగు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తోటల అభివృద్ధిపై పర్యవేక్షణ జరుగుతుంది. అన్ని జిల్లాల కంటే తక్కువగా కృష్ణాజిల్లాలో పండ్లతోటల పెంపకానికి కేటాయించారని, లక్ష్యాన్ని సాధిస్తామని అధికారులు చెబుతున్నారు.

ఏ యే పండ్ల తోటలు పెంచితే మంచి ఫలితాలు వస్తాయన్న దానిపై ముందుగా ఎంపిక చేసిన పొలంలో భూసార పరీక్షలు చేయిస్తారు. నీరు నిలువని సారవంతమైన భూమి పెంపకానికి అనుకూలం. రాతిపొర నేలలు పనికిరావు. ఈ దృష్ట్యా పరీక్షలు చేయించి సర్టిఫికెట్ తీసుకోవాలి. ఆ సర్టిఫికెట్ ఆధారంగా అనుకూలమైన పండ్ల మొక్కలు ఎంచుకోవాలి.

గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు గుర్తించిన నర్సరీలోనే మొక్కలను తీసుకోవాలి. రెండునుంచి రెండున్నరేళ్ల వయస్సు ఉన్న మొక్కలు మాత్రమే నాటాలి. మొక్కలకు అయిన వ్యయాన్ని నేరుగా రైతు ఖాతాకు గానీ, నర్సరీ ఖాతాకు గానీ జమ చేస్తారు. పొలం దున్నుకున్నందుకు రైతుకు ఏడాదికి వెయ్యి, లేదా ఏక మొత్తంగా రెండు వేల ఇస్తారు. మొక్కలు నాటేందుకు నిపుణుల సూచనలు పాటించాలి. నాటిన తరువాత వాటి ఎదుగుదలకు ఎరువులు వాడాలి. దానికి ఒక్కో మొక్కకు ఒకసారికి రూ.12.50 చొప్పున మొత్తంగా ఏడాదికి రెండుసార్లకు గాను రూ.25 ఇస్తారు. ఇలా మూడేళ్లు ఎరువులకు డబ్బులిస్తారు. వర్మీకంపోస్ట్ మాత్రమే వాడాలి. రసాయనిక ఎరువులు వాడకూడదు. మొక్కలు పడిపోకుండా ఊతం ఏర్పాటు చేసేందుకు ఒక్కోమొక్కకు రూ.7.23 చెల్లిస్తారు.

వర్షాధార భూముల్లోని మొక్కలకు ఏడాదికి 40సార్లు నీరు పెట్టాలి. తడులు పెట్టడం కోసం మొక్కకు రూ.4.25 చెల్లిస్తారు. డ్రిప్ కింద సాగు చేసే పొలాల్లో మాత్రం మొదటి ఏడాదికి సంబంధించి 40 సార్లు వరకే డబ్బు చెల్లిస్తారు.



ఏయే పండ్ల తోటలు వేసుకోవచ్చు

మామిడి, జీడిమామిడి, బత్తాయి, నిమ్మ, జామ, సపోటా, కొబ్బరి, ఆయిల్‌పామ్, నేరేడు, చింతపండు, పెదరేగి పండ్ల మొక్కలతోపాటు, గట్ల వెంట సీతాఫలం కూడా వేసుకోవచ్చు. మామిడి మొక్కలయితే ఎకరాకు 70, నేరేడు 40, కొబ్బరి 60, జామ 110 మొక్కలు నాటాలి. ఇలా అన్ని మొక్కలకు సంబంధించి నిపుణులు సూచించారు. వాటికి వచ్చే ప్రతిఫలం కూడా వేర్వేరుగా ఉంటుంది. ఉదాహరణకు జామకు ఎకరాకు మూడేళ్లకు రూ.1,05,845, అదే వర్షాధారమయితే రూ.1,32,062 ఆదాయం వస్తుంది. ఇలా ప్రతి పండ్ల మొక్కలకు సంబంధించి మాగాణి, వర్షాధార భూముల్లో ఎంత ఆదాయం వస్తుందన్న దానిపై అధికారులు అవగాహన కల్పిస్తారు.

ఎంపిక ఇలా...

- లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చేస్తారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు కనీసం 50సెంట్ల నుంచి గరిష్ఠంగా ఐదెకరాల భూమి ఉండాలి. మెట్ట అయితే 5, మాగాణయితే 2.5 ఎకరాలుండాలి.
- రేషన్ కార్డు, జాబ్‌కార్డు, పట్టాదారు పుస్తకం, మీసేవా ద్వారా పొందిన 1బి, ఆర్వోఆర్, నీటి, విద్యుత్ సౌకర్యం వంటి వివరాలతో సహా దరఖాస్తులను మండలంలోని అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారికి అందజేయాలి.

పర్యవేక్షణ ఖర్చూ ఇస్తారు...

నాటిన మొక్కల్లో కనీసం 75శాతం బతికేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు పరిశీలించినప్పుడు 75 శాతంపైగా బతికి ఉంటే పర్యవేక్షణకు మొదటి ఏడు నెలలకు గరిష్ఠంగా నెలకు రూ.2814 చొప్పున, తరువాత రెండు, మూడేళ్లలో 24 నెలలకు నెలకు రూ.1641 చొప్పున చెల్లిస్తారు. జాబ్ కార్డులోని కుటుంబ సభ్యుల పేరిట మాత్రమే రోజువారీ కూలీ కింద రోజుకు రూ.197 చొప్పున వంద రోజులు మించకుండా చెల్లిస్తారు.

అంతర్ పంటలూ వేసుకోవచ్చు...

నేలకోత తగ్గడానికి, కలుపు నివారణకు మొక్కల మధ్య అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చు. ఎక్కువ ఎత్తు పెరిగి, భూసారాన్ని లాగివేసే అంతర్ పంటలు వేయకూడదు. కూరగాయలు, పూలు, పసుపు పంటలు వేసుకోవచ్చు, వేరుశనగ, పెసర, మినుము, అలసంద, ఉలవ పంటలు వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. ఈ పంటలు వేయడానికి రెండేళ్లపాటు ఏడాదికి వెయ్యి రూపాయలు చెల్లిస్తారు. తోటలో నేమ్ బోర్డు పెట్టడానికి రూ.750 కూడా చెల్లిస్తారు.

ఉప రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

● కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఈనెల 27న ఆత్కూరులో జరగనున్న మెగా మెడికల్ క్యాంపులో వెంకయ్య పాల్గొంటారని, అందులో భాగంగా ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయం నుంచి రాష్ట్ర అతిథిగృహానికి ఆయన చేరుకునే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, మున్సిపల్, ప్రొటోకాల్‌తోపాటు విద్యుత్, ఆర్ అండ్ బీ, పోలీస్, సమాచార, రవాణా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు మూడు హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో నగర కమిషనర్ జె.నివాస్, ఆర్డీవో హరీష్, డీసీపీ బ్రహ్మానందరెడ్డి, ట్రాన్స్‌కో డీఈ ఎ.మురళిమోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు బ్యాంకుల సమ్మె

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ప్రైవేటీకరణ ప్రయత్నాలు నిలుపుదల చేయాలని, ఇతర డిమాండ్లతో మంగళవారం బ్యాంకులు సమ్మె పాటిస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు పేర్కొన్నారు.

విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఆఫీసర్ల సంఘం నేత మోహన్, ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు హనుమంతరావు, కె.ఎస్.రావు, బ్యాంకు ఆఫీసర్ల సంఘం నేత శ్యామ్‌బాబు, బ్యాంకు ఆఫీసర్ల ఫెడరేషన్ నేత ఆర్. అజయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

మొత్తంగా 17 డిమాండ్లతో ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నట్లు వివరించారు. గాంధీనగర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఉద్యోగుల నిరసన ధర్నా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నేతలు గోడ పత్రికను ఆవిష్కరించారు.

జిల్లా వ్యవసాయ శాఖకు సీఎం ప్రశంస

విజయవాడ : జిల్లా వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ శాఖను ప్రశంసించినట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల హెక్టార్లలో వరినాట్లు వేసినట్లు వివరించారు. ఇతర జిల్లాల కంటే ముందుగా నాట్ల ప్రక్రియ పూర్తి చేయడం పట్ల జిల్లా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అభినందించినట్లు పేర్కొన్నారు.



గిరిజన ఐక్య వేదిక నాయకుల సంఘీభావం

ఎస్సీల మాదిరే సీట్లు కేటాయించాలి

● రాష్ట్ర గిరిజన సంఘాల అధ్యక్షుడు రవి

గాంధీనగర్ : ఎస్సీ వర్గాలకు రాజకీయంగా ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన విధంగానే జిల్లా యూనిట్‌గా తీసుకుని ఎస్టీలకు కూడా సీట్లు కేటాయించాలని రాష్ట్ర గిరిజన సంఘాల అధ్యక్షుడు పాలకీర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రెస్‌క్లబ్‌లో సోమవారం గిరిజన సంఘాల జేఏసీ కార్యవర్గ కమిటీ ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన మాట్లాడుతూ బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న ఎస్టీలను గుర్తించి, చర్యలు చేపడతామని హెచ్చరించారు.

మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు ఎమ్మెల్సీ, రాజ్యసభ, జడ్పీ చైర్మన్లు, నామినేటెడ్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్త కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్, ట్రెజరర్‌గా ఎం.శివనాయక్, వైస్ ప్రెసిడెంట్‌గా ఇట్లా బాబురావు, దావీదు, ప్రధాన కార్యదర్శిగా పరమేష్ ఎన్నికయ్యారు.

ఖరీఫ్‌కు పుష్కలంగా సాగునీరు

● ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

గుడ్లవల్లేరు : కృష్ణా డెల్టాలో ఖరీఫ్ సాగుకు నీటి కొరత లేదని, పుష్కలంగా ఉందని ఇరిగేషన్ ఎస్ఈ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గుడ్లవల్లేరులో బంటుమిల్లి లాకుల వద్ద నీటి ప్రవాహాన్ని, రికార్డులను సోమవారం రాత్రి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది కృష్ణాడెల్టాలో 5.61 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగుకుగాను ఇప్పటివరకు 4.80 లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయన్నారు. ఈనెల 26లోపు నూరుశాతం పూర్తవుతాయన్నారు. మునేరు నుంచి వరద నీరు ఐదువేల క్యూసెక్కులు వచ్చిందని, కీసర వద్ద 11 వేల క్యూసెక్కులు నీటి ప్రవాహం ఉందని వివరించారు. పట్టిసీమ నుంచి 7,200 క్యూసెక్కుల గోదావరి జలాలు తీసు కుంటున్నట్లు ఆయన చెప్పారు. 2015 నుంచి ఇప్పటివరకు పట్టిసీమ ద్వారా 98 టీఎంసీల నీరు తీసుకున్నామన్నారు. వరద నీరు కృష్ణాబ్యారేజీ వద్ద సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు 11.7 అడుగుల మట్టానికి చేరుకుందన్నారు. తూర్పు కృష్ణా డెల్టాకు 15,035 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, కేఈబీ కెనాల్‌కు 1507 క్యూసెక్కులు, బందరుకాల్వకు 1412, ఏలూరు కాల్వకు 1204, రైవస్ కాల్వకు 3,910, కేడబ్ల్యూఎస్‌కు 6,752 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. ఇవికాక పులిచింతలలో మూడు టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగునీటికి ఎటువంటి ఇబ్బంది ఉండద న్నారు. బంటుమిల్లి కెనాల్‌కు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామని, నీటిని ఉపయోగించుకొని త్వరితగతిన వరినాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశంలో జేఈ సిద్ధార్థ, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.



లాకుల వద్ద రికార్డులు పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

తెలుగుకు వెలుగులు

● ప్రభుత్వానికి తెలుగు భాష సంస్కృతుల అధ్యయన కమిటీ సూచనలు
● త్వరలో భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు


డాక్టర్ డి.విజయభాస్కర్, సీఈవో రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక సమితి

విజయవాడ కల్చరల్ : తెలుగు భాష విశిష్టతను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. తెలుగు భాషా సంస్కృతుల అభివృద్ధి అధ్యయన కమిటీ ఇచ్చిన సూచనలను అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏడు విభాగాలతో తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు చేస్తూ తెలుగు భాషా దినోత్సవం రోజు జీవో విడుదల చేసే అవకాశం ఉంది. కర్నాటక, ఒరిస్సా, తమిళనాడు, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలు పర్యటించిన అధ్యయన కమిటీ అక్కడి భాష సంస్థలు, అకాడమీలు, విద్యాలయాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి తెలుగు భాష అభివృద్ధి కోసం ఏడు విభాగాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచనలిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ ఈ సూచనలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

పాలన మాతృభాషలోనే..

కమిటీ సూచనల ప్రకారం ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులు, సచివాలయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే ఉండాలి. తెలుగు అమలును నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్య తీసుకునే అధికారం ప్రాధికార సంస్థకుండాలి. ప్రభుత్వ సమీక్షా సమావేశాల్లో తెలుగు అమలు చర్చనీయాంశంగా ఉండాలి. అధికార భాష అమలు పర్యవేక్షణ బాధ్యతను ప్రతి జిల్లాలోనూ ఒక అధికారికి అప్పగించాలి. ఇందుకవసరమైన సాంకేతిక శిక్షణ ప్రభుత్వోద్యోగులకు ఎప్పటికప్పుడు ఇవ్వాలి. పాలనలో తెలుగు భాష అమలుకు తగినంత మంది సిబ్బందిని నియమించాలి. నామఫలకాలు, శిలాఫలకాలు తెలుగులో ఏర్పాటు చేయడంతో పాటు, ఉన్నత స్థాయి ప్రభుత్వ సమావేశాలు కూడా తెలుగులోనే నిర్వహించాలి.

బోధనలో తెలుగు...

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక విద్యను తెలుగులోనే బోధించాలని కమిటీ సూచించింది. ఓరియంటల్ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేయాలి. హైస్కూలు నుంచి ఇంటర్మీడియట్ వరకూ రెండు మధ్యమాలూ సమాంతరంగా ఉండి, మాధ్యమాన్ని ఎంచుకునే అవకాశం విద్యార్థికి ఇవ్వడం, ఇంగ్లీషు మాధ్యమంలో తెలుగును, తెలుగు మాధ్యమంలో ఇంగ్లీషునూ ఒక బోధనాంశంగా ఉంచడం, డిగ్రీ స్థాయిలో అన్ని సెమిస్టర్లలోనూ, సాంకేతిక వృత్తివిద్యా కోర్సుల్లో మొదటి రెండు సంవత్సరాలూ తెలుగు తప్పనిసరిగా బోధించడం, ఇంటర్మీడియట్, డిగ్రీల స్థాయిల్లో పదవ తరగతి వరకూ అమలులో ఉన్న పద్ధతిలో తెలుగు, సంస్కృతం మిశ్రమ బోధనా విధానాన్ని పాటించడం. తెలుగు మాధ్యమంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలలో పది శాతం రిజర్వేషను కల్పించడం ఈ సూచనల్లో ముఖ్యమైనవి.

ఇ-తెలుగు...

ఆన్‌లైన్లో తెలుగు బోధన, అంతర్జాలంలో తెలుగు సాహిత్యం, శాస్త్ర సాంకేతిక గ్రంథాల వ్యాప్తి, శాసనాల డిజిటలైజేషన్, తెలుగులో వెబ్‌సైట్ల నిర్వహణ, కంప్యూటర్లో తెలుగు ఉపకరణాల అభివృద్ధి లాంటి చర్యలు వేగవంతం చేయడం. ప్రభుత్వ వ్యవహారాలలో యూనీకోడ్ వాడకాన్ని ప్రవేశపెట్టడం. రాష్ట్రేతర ప్రాంతాల్లోనూ, విదేశాల్లోనూ ఉన్న తెలుగు వారికి, తెలుగు నేర్చుకోవాలనుకునే ఇతరులకు ఆన్‌లైన్లో సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించడం ఈ సూచనల్లో ముఖ్యమైనవి.

అంతర్జాతీయంగా తెలుగు..

సరిహద్దు రాష్ట్రాల్లో తెలుగును రెండవ అధికార భాషగా గుర్తించేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని, త్రిభాషా సూత్రం ప్రకారం హిందీ రాష్ట్రాల్లో మూడవ భాషగా తెలుగు నేర్పేలా, కేంద్ర అధికార భాషా సంఘం కేవలం హిందీకి పరిమితం కాకుండా అన్ని రాష్ట్రాల అధికార భాషలనూ అభివృద్ధి చేయటానికి కృషి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని, రాష్ట్రేతరాంధ్రులు, విదేశీ ఆంధ్రుల భాషా సమస్యలను పరిష్కరించాలని కమిటీ సూచించింది.

అకాడమీల ఏర్పాటు తప్పనిసరి..

రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, సంగీత నృత్య అకాడమి, నాటక, లలితకళా, చరిత్ర అకాడమీలను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సాంకేతిక, జానపద కళల అకాడమీని ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది. ప్రాచీన భాషా కేంద్రంను అవసరమైన వనరులతో అమరావతిలో ఏర్పాటు చేయాలని సూచించింది.

న్యాయ పాలనలో తెలుగు..

హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పరచి, న్యాయపాలనలో తెలుగు అమలు కోసం సత్వర చర్యలు తీసుకోవాలి. తెలుగులో తీర్పులు వెలువరించేలా న్యాయమూర్తులను ప్రోత్సహించాలి.

పురావస్తు ప్రాచీన భాండాగార శాఖలు

భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విజయవాడ, విజయనగరం, కర్నూలులో సంగీత నృత్య కళాశాలలు, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరులలో స్కూళ్లు, విద్యార్థులకు సంగీతం, నాట్యాలలో శిక్షణ సంస్థలను ఇంకా బలోపేతం చేయాలి.

తెలుగులో సాంకేతిక విజ్ఞానం..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుగులో పని చేయించే విధంగా ఉపకరణాలు, తెలుగు యునికోడ్ ఫాంట్‌లను ఇంగ్లీషుకు సమానంగా ఉపయోగించే ఉపకరణాలను రూపొందించే పరిశోధనలు, వైజ్ఞానిక గ్రంథాలను తెలుగులో ప్రామాణికంగా అనువదింప చేయించి ప్రచురించడం.

గ్రాంథాలయ సంస్థ

రాష్ట్రంలో గ్రంథాయాల నిర్వహణను తెలుగు ప్రాధికార సంస్థకు అప్పగించాలని, గ్రంథాలయ జిల్లా కార్యదర్శికి కలెక్టర్ ఆధ్వర్యంలో తెలుగు అధికార భాష అమలు పర్యవేక్షకునిగా అదనపు బాధ్యతలను అప్పగించాలని, మూడు నాలుగేళ్లుగా నిలిచిపోయిన పుస్తకాల కొనుగోళ్లను పునరుద్ధరించాలని సూచించింది.

దేశ విదేశీ పర్యాటకులను, పరిశోధకులను ఆకర్షించే విధంగా అమరావతిలో సమగ్ర భాషా సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. తెలుగు వారి సంప్రదాయ పండుగలైన వినాయక చవితిని పర్యావరణ చైతన్యోత్సవంగానూ, శ్రీరామ నవమిని కుటుంబోత్సవంగానూ, దీపావళి పండుగను మహిళా సాధికార దినోత్సవంగానూ, ఉగాది పండుగను తెలుగు సాంస్కృతిక మహోత్సవంగానూ, క్రిస్మస్ పండుగను కారుణ్య మహోత్సవంగానూ, రంజాన్‌ను సౌహార్ద్ర మహోత్సవంగానూ అమలు చేయాలని కమిటీ సూచించింది.

మట్టి మహా గణపతి

● నగర వాసుల్లో పెరుగుతున్న పర్యావరణ కాంక్ష

● ఈసారి మండపాల్లోనూ మట్టి గణనాథులే ● గుణదల యువకుడి వినూత్న ప్రయోగం
● విగ్రహాల్లో బెండ విత్తనాలు ● ఇంటి ఆవరణలో నిమజ్జనం చేసుకునేలా కుండీలు ● త్వరలో విగ్రహాలతో భారీ ర్యాలీ



గణనాయకాయ.... గణాదిత్యాయ.... అంటూ పచ్చని పత్రితో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజల్లో పెట్టే బెజవాడ వాసులు మనస్సు మార్చుకుంటున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బైబై... చెప్పి, మట్టి గణపతే... మహా గణపతి అంటున్నారు. పర్యావరణ గణపతులకు జై అంటున్నారు. గడచిన మూడేళ్లతో పోల్చి చూస్తే మట్టి గణపతుల కొనుగోళ్ల సంఖ్య పెరిగిందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు. ఎకో (పర్యావరణ) వినాయకుడి వినియోగాన్ని ఉద్యమంలా చేపట్టాలని వారు ప్రతినబూనుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు మార్కెట్లోకి వచ్చిన తర్వాత కుమ్మరి వృత్తిదారులకు భా రీ దెబ్బ తగిలింది. మట్టితో తయారు చేసిన విగ్రహాలు ప్రదర్శనకే పరిమితమయ్యేవి. ఈసారి ప్రజానికం తీరు మారింది. పర్యావరణంపై మమకారం పెరిగింది. 'మనం ఇప్పటికే డేంజర్ జోన్‌లో ఉన్నాం' అన్న భావన విద్యావంతుల్లో వ్యక్తమవుతోంది. అటు విదేశాల్లో స్థిరపడి సొంత గడ్డపై అడుగుపెట్టిన వారూ పర్యావరణంపైనే దృష్టి సారిస్తున్నారు. రెండు, మూడేళ్లలో విజయవాడను ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడానికి యువతరం అడుగులు వేస్తోంది.

- ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్

● మన గణపతి - మన మొక్క

చవితికి రెండు, మూడు రోజుల ముందు పూజా సామగ్రితో పాటు గణనాథుడి ప్రతిమను కొనుగోలు చేస్తారు. చవితి రోజున పూజిస్తారు. తర్వాత పత్రితోపాటు కాలువల్లోనో, చెరువుల్లోనో నిమజ్జనం చేస్తారు. ఇదంతా ఇప్పటి వరకు జరుగుతున్న ప్రక్రియ. మనం ఇంట్లో పూజించిన విగ్రహం నుంచే మొక్క పుట్టుకొస్తే ఎలా ఉంటుంది? అదీ మన పెరట్లో అయితే ఇంకెంతో బాగుంటుంది. ఈ నయా ట్రెండ్‌కి చిన్న టెక్నిక్ ఉపయోగించి శ్రీకారం చుట్టాడు గుణదల యువకుడు. కుమ్మరి బజార్‌లో ఉండే సంగెపు శంకర్ రవిచంద్రశేఖర్ ఎంబీఏ పూర్తి చేశాడు. కుండలు, ప్రమిదలు తయారు చేయడమే ఈ కుటుంబానికి జీవనోపాధి. ఎర్రమట్టితో సీజన్ వారీగా పరికరాలు తయారు చేస్తుంటారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడంతోపాటు తమ కుల వృత్తికి వన్నె తీసుకురావడానికి వినూత్నంగా ఏదోఒకటి చేయాలనుకున్నాడు. ఇంటర్నెట్‌లో ముంబయి, పుణె నగరాల్లో మట్టి విగ్రహాల తయారీపై పరిశీలన చేసిన అతడు వాటిని ఇంటి ఆవరణలో నిమజ్జనం చేసుకు నేలా ప్రాణం పోశాడు. విగ్రహాలకు కింది భాగాన బెండ విత్తనాలను పెట్టాడు. తయారు చేసేటప్పుడు విగ్రహాలకు అడుగున లోపల ఈ విత్తనాలను పెట్టి మట్టితో మూసేశాడు. నవరాత్రులు పూర్తయిన తర్వాత ఇంటి ఆవరణలో గానీ, కుండీల్లో గానీ వీటిని నిమజ్జనం చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా మట్టి కుండీలనూ తయారు చేశాడు. ఎర్రమట్టితోపాటు ఎరువులు కలిపిన మట్టిని మిశ్రమం చేసి విగ్రహాలను, కుండీలను తయారు చేస్తున్నాడు. ఈ విగ్రహాలపై మూడు, నాలుగు రోజులపాటు నీళ్లు పోస్తే అదంతా మట్టిగా మారుతుంది. అందులో ఉన్న బెండ విత్తనాల నుంచి కొద్దిరోజుల తర్వాత మొక్కలు మొలకెత్తడం మొదలవుతుంది. వాస్తవానికి మహిళలు వారాల్లో పూజలు చేసే తులసి విత్తనాలను ఈ విగ్రహాల్లో పెట్టాలనుకున్నాడు. వేల సంఖ్యలో ఆ విత్తనాలను సేకరించాలంటే పెద్ద ప్రహసనంగా ఉంటుంది. పైగా ఇంటింటికీ వెళ్లి వాటిని సేకరించాలి. అందుకోసమే బెండ విత్తనాలు ఎంచుకున్నానని శేఖర్ రవిచంద్రశేఖర్ చెప్పారు. ఇలా చేయడం వల్ల పర్యావరణ గణపతులను పూజిస్తున్నామన్న సంతృప్తి, దాని ద్వారా పచ్చని మొక్కలను పెంచుతున్నామన్న భావన కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.


● బెంగళూరులో నిమజ్జనం ఇలా..

నది నాశనమైపోయినా, చెరువు చెడిపోతున్నా, కాలువ కలుషితమైపోతున్నా పట్టించుకోకుండా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను అందులో నిమజ్జనం చేస్తారు ఇక్కడ. బెంగళూరులో మాత్రం నిమజ్జనం పూర్తి భిన్నంగా ఉంటుంది. విగ్రహాలను పట్టుకుని ప్రజలు చెరువులు, కాలువల వద్దకు వెళ్లాల్సిన పని లేదు. ఒక నిమజ్జనమే కాదు ఉత్సవాల నిర్వహణ కూడా అలాగే ఉంటుంది. వినాయక చవితి నుంచి మొత్తం నెల రోజులపాటు ఒక్కో ప్రాంతంలో ఉత్సవాలను నిర్వహిస్తారు. ప్రతిష్ఠించిన విగ్రహాలను అక్కడే నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకుంటారు. బెంగళూరు నగర పాలక సంస్థ ప్రత్యేకంగా నీళ్ల ట్యాంకర్లను, డస్ట్‌బిన్లను కాలనీలకు పంపుతుంది. ఇళ్లలో ప్రతిష్ఠించిన చిన్నచిన్న విగ్రహాలను ఈ ట్యాంకర్లలో నిమజ్జనం చేస్తారు. చెరువులు, కాలువలు, నదులు చెత్తా చెదారంతో నిండి పోకుండా దానికోసం ప్రత్యేకంగా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేస్తారు.



జీవం పోసుకున్న మట్టి విగ్రహాలు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పేరు వినిపించకూడదు



ముంబయి, పుణెలో జరుగుతున్న మట్టి విగ్రహాల తయారీ గురించి నేను ఇంటర్నెట్‌లో పరిశీలించాను. ఆ రెండు నగరాల్లో అంతా మట్టి విగ్రహాల్నే ప్రతిష్ఠిస్తారు. వ్యాపారులూ వీటినే ఎక్కువగా విక్రయిస్తారు. ఇక్కడ కూడా ఏదోఒకటి చేయాలన్న ఆలోచన వచ్చింది. చిన్నప్పటి నుంచి మట్టి విగ్రహాల తయారీపై ఆసక్తి ఉన్నందున చిన్న విగ్రహాలను ఇళ్లలోనే నిమజ్జనం చేసుకునేలా రూపొందించా. విగ్రహాల తయారీకి ఉపయోగించే మట్టి చాలా సారవంతమైనది. వీటి నుంచే మొక్కలను మొలకెత్తిస్తే ఎలా ఉంటుందని ఆలోచించా. అందుకే విగ్రహాలకు అడుగు భాగాన బెండ విత్తనాలు పెడుతున్నా. కుండీల్లో ఈ విగ్రహాలను నిమజ్జనం చేశాక అదంతా మట్టిగా ఉండిపోతోంది. అందులో నుంచి పచ్చని బెండ మొక్కలు మొలకెత్తుతాయి. విజయవాడలో రెండు, మూడేళ్ల తర్వాతైనా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పేరు వినిపించకుండా చేయాలన్నదే నా లక్ష్యం.

- శంకర్ రవిచంద్రశేఖర్

ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా మారాలి



నగరంలో ఎక్కడ చూసినా పందిళ్లలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల్నే ప్రతిష్ఠిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దీనిపై ఒక సర్వే చేశాం. పందిళ్లలో మట్టి విగ్రహాలను ఎందుకు ప్రతిష్టించడం లేదని నిర్వాహకులను అడిగాం. వాళ్లంతా చెప్పేది ఒకటే... మట్టి విగ్రహాల్లో మోడల్స్ రావడం లేదని. అందుకోసం వివిధ రకాల ఆకారాలు, పరిమాణాల్లో ఉండే విగ్రహాలను తీసుకొచ్చాం. ఈ విగ్రహాలను మహారాష్ట్రంలోని కల్కచర్ల మండలంలో తయారు చేయించాం. వీటిని ఇక్కడే తయారు చేయించాలనుకున్నాం. అంత సమయం లేకపోవడంతో మహారాష్ట్రలో తయారు చేయించాం. అక్కడ కళాకారులంతా మట్టితోనే విగ్రహాలు చేస్తారు.- రఘురాం మాగులూరి


జింఖానా గ్రౌండ్స్‌లో డూండీ మట్టి గణపతి

● పందిళ్లలో విగ్రహాలపై సర్వే

ప్రతి ఏడాది వినాయక చవితి వచ్చిందంటే వేలల్లో పందిళ్లు వెలుస్తాయి. అదే స్థాయిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన భారీ విగ్రహాలను ప్రతిష్టిస్తారు. పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు దీనిపై నగరంలో ఓ సర్వే చేశారు. గడచిన ఏడాది పందిళ్లు వేసి, ఉత్సవాలను నిర్వహించిన కమిటీల వద్దకు ఈ సభ్యులు వెళ్లారు. పందిళ్లలో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. మట్టి విగ్రహాల్లో సరైన ఆకారాలు, రంగులు లేకపోవడం వల్ల వాటిని కొనుగోలు చేయలేకపోతున్నామని చాలామంది నిర్వాహకులు చెప్పారు. దీంతో కాస్తంత ఖర్చు పెరిగినా, మంచి కళాకారులతో మట్టి విగ్రహాలకు ప్రాణం పోయిస్తే బాగుంటుందని పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు భావించారు. మహారాష్ట్రలోని కల్కచర్ల మండలంలో చేయి తిరిగిన కళాకారులు ఉన్నారని గుర్తించి అక్కడ విగ్రహాలను తయారు చేయించి ఇక్కడికి తీసుకొచ్చారు. వీటికి ఓ కళ రావడానికి సహజసిద్ధమైన రంగులనే ఉపయోగిస్తున్నారు. వివిధ రకాల కూరగాయలను మిశ్రమం చేసి వాటి నుంచి వచ్చిన రసాన్ని రంగుగా ఉపయోగిస్తున్నారు. ఈ విగ్రహాలను గ్రామాల్లోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేసినా పర్యావరణానికి ప్రమాదం ఉండదని నిపుణులు చెబుతున్నారు. విజయవాడ వాసుల్లో పర్యావరణంపై మరింత అవగాహన పెంపొందించడానికి భారీ మట్టి విగ్రహాలతో ర్యాలీ నిర్వహించడానికి సమాయత్త మవుతున్నారు.


ఇంట్లో ఇలా నిమజ్జనం చేసుకోవచ్చు.

అంతా వైటే..

● 12.40 లక్షల కుటుంబాలకు తెల్లకార్డులు ● బీపీఎల్‌కు ఎగువన లక్షా 63 వేల కుటుంబాలే!

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

రాష్ట్రంలోనే సుసంపన్నమైన జిల్లాగా కృష్ణాకు పేరుంది. కాని ఈ జిల్లాలో అందరూ పేదలే కనిపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 14.03 లక్షల కుటుంబాలు ఉండగా వీరిలో 12.40 లక్షల కుటుంబాలు దారిద్ర్య రేఖకు (బీపీఎల్) దిగువన ఉన్నాయి. కేవలం లక్షా 63 వేల కుటుంబాలు మాత్రమే బీపీఎల్‌కు ఎగువన ఉన్నాయి. జిల్లా పౌరసరఫరాల శాఖ లెక్కలు ఈ అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ లెక్కలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. పదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వంలో విచ్చలవిడిగా తెలుపు కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పింఛనుతో పాటు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం కోసం అప్పట్లో అందరికీ తెల్లకార్డులు అవసరం అయ్యాయి. ఇప్పటికీ ప్రభుత్వ పథకం ఏది కేటాయించాలన్నా తెల్లరేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటారు. దీంతో ఆ కార్డుకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఫలితంగా అర్హులతో పాటు అనర్హులు ఈ కార్డులు పొందారు. ఏ కుటుంబానికైతే తెల్ల రేషన్‌కార్డు ఉంటుందో ఆ కుటుంబాన్ని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు అంచనా వేస్తారు. గ్రామీణ ప్రాంతంలో సంవత్సరం ఆదాయం 65 వేల రూపాయలు ఉన్న వారికి అలాగే అర్బన్‌లో 70 వేల ఆదాయం గల కుటుంబాలకు తెల్ల రేషన్‌కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్డు ద్వారా సబ్సిడీపై రేషన్‌షాపుల్లో నిత్యావసర సరుకులు పొందడంతో పాటు, పింఛన్లు పొందడానికి, కార్పొరేట్ వైద్య సదుపాయంతో పాటు ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ధిపొందడం జరుగుతుంది. ఇవన్నీ నిజమైన పేదలకు సమకూరితే తప్పులేదు. కాని అందుకు భిన్నంగా జరుగుతోంది. తెల్లకార్డు గల ప్రతి వారికి పింఛను సదుపాయం ఉండడంతో అనేక గ్రామాలు, పట్టణాల్లో పెద్ద పెద్ద షావుకార్లు పింఛను పొందుతున్న దాఖలాలు ఉన్నాయి. అలాగే రేషన్‌షాపుల ద్వారా సబ్సిడీపై సరుకులు పొందుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేసే రూపాయి కిలో బియ్యానికి ఒక్కొక్క కిలోకి 28 రూపాయలు సబ్సిడీ అందిస్తున్నారు. పోని ఈ బియ్యం తీసుకున్న వారంతా కడుపుకు తింటున్నారా అంటే అదీ జరగడం లేదు. సగానికి సగం మంది తినడం లేదనేది నగ్నసత్యం. ఈనేపథ్యంలో ప్రభుత్వం అందించే సబ్సిడీ పక్కాగా పక్కదారి పడుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా ఇది వరకు అంటే అదో రకం. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగాక వేల కోట్ల లోటు బడ్జెట్‌లో పడ్డాక ఇలాంటి వాటిని అరికట్టకపోతే మనుగడ కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆదాయ వనరులు పెరిగిన వారు గ్యాస్ సబ్సిడీ వదులుకుంటున్నట్టు రేషన్‌బియ్యం తినని వారు కనీసం వాటిని తీసుకోకుండా ఉంటే ప్రభుత్వంపై కొంతైనా భారం తగ్గించడానికి అవకాశం ఉంటుంది.

ఆధార్ అనుసంధానంతో అడ్డుకట్ట...

కొత్తగా తెలుపురంగు కార్డు జారీ చేయాలంటే వారి వారి ఆధార్‌కార్డు నెంబర్లు పరిగణలోకి తీసుకుంటున్నారు. దీంతో అక్రమాలకు ప్రస్తుతం కొంతమేర అడ్డుకట్ట పడుతోంది. గతంలో సంవత్సర ఆదాయాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుని కార్డులు పంపిణీ చేసే వారు. ఆ లెక్కన తూతూ మంత్రం ఆదాయాలతో అడిగిన వారికి లేదనకుండా తెల్లకార్డులు పంపిణీ జరిగి పోయింది. ఇప్పుడు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని సరి చేయడంతో వారి పేరున ఉన్న ఆస్తిపాస్తులు బయట పడుతున్నాయి. ఫలితంగా అనేక మంది బీపీఎల్ కు ఎగువన కనిపిస్తున్నారు. దీంతో అలాంటి వారికి గులాబి కార్డులు పంపిణీ చేస్తున్నారు. గతంలో ఇలా జరగలేదు. కేవలం సంవత్సర ఆదాయం మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. దానికి ఒక నిర్ధిష్టత లేకపోవడంతో అడిగిన వారికి లేదనకుండా తెల్లకార్డుల పంపిణీ జరిగిపోయింది.

ప్రస్తుతం జిల్లాలో తెల్లకార్డులు 12.40 లక్షలుండగా ప్రతి నెలా 18,500 మెట్రిక్ టన్నుల బియ్యం కిలో రూపాయికి పంపిణీ చేస్తున్నారు. ఈ బియ్యంలో మూడొంతులు నల్లబజారుకు తరలి పోతున్నాయి. ప్రస్తుత విధానం ద్వారా తెల్లకార్డు పొందడం గతంలో మాదిరి సాధ్యం కాదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన 33 శాతం మాత్రమే ఉండగా తెల్లకార్డులు 90 శాతం వరకు ఉన్నాయి. ఇప్పటికైనా దీనిని కట్టడి చేయాలనే అభిప్రాయంతో ఆధార్ అనుసంధానం చేస్తున్నారు. దీంతో ఇన్‌కంటాక్స్ చెల్లించే వారు, కారు (ఫోర్‌వీల్స్) ఉంటే, లేదా రెండున్నర ఎకరాల భూమి ఉన్నా, నెలకు నాలుగువేల రూపాయల కరెంట్ బిల్లు చెల్లిస్తున్నా అలాంటి వారిని తెల్లకార్డు పొందడానికి అనర్హులుగా గుర్తిస్తున్నారు. ఇవన్నీ ఆధార్ లింక్‌తో ఇట్టే బయటకు వస్తున్నాయి.

ప్రచారం శూన్యం

రేషన్ బియ్యం వద్దనుకునే వారి నుంచి డిక్లరేషన్ కోరుతున్న పౌరసరఫరాల శాఖాధికారులు అందుకుతగ్గ ప్రచారం నిర్వహించడం లేదు. దీంతో ఈ ప్రక్రియ జిల్లాలో ఇంకా మొదలుకాలేదు. గ్యాస్ సబ్సిడీ వద్దనుకునే వారి విషయంలో ఇటీవల పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఆ రీతిలో రేషన్ బియ్యం వద్దనుకునే అంశంపై ప్రచారం లేకపోవడంతో ఆ ప్రక్రియ చడీచప్పుడు లేకుండా ఉంది. ఫలితంగా ప్రభుత్వ ఆలోచన అమలుకు నోచుకోవడం లేదు. దీనిపై ఎవరికైనా సదుద్దేశం ఉన్నప్పటికీ సరైన అవగాహన లేకపోవడంతో ముందుకొచ్చే వారు కనిపించడం లేదు. ఇప్పటికైనా దీనిపై దృష్టి సారిస్తారేమో చూడాల్సి ఉంది.

డిక్లరేషన్ అడుగుతున్నాం

నాగేశ్వరరావు, డీఎస్‌వో

కిలో రూపాయి బియ్యం బ్లాక్ మార్కెట్ జరుగుతున్న విషయం ప్రభుత్వం గుర్తించింది. దానిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటుంది. దానిలో భాగంగానే రేషన్ బియ్యం తినని వారు ఒక డిక్లరేషన్ ఇస్తే సరిపోతుంది. బియ్యం వద్దంటూ డిక్లరేషన్ అడుగుతున్నాం. అలాంటి వారికి తెల్లకార్డు తొలగించడం జరగదు. చౌకధరల డిపో ద్వారా రేషన్ బియ్యం మినహా మిగిలిన అన్ని ప్రభుత్వ పథకాలకు వారి తెల్లకార్డు వర్తిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే పింఛను, ఇళ్లతో పాటు సంక్షేమపథకాలకు తెల్లకార్డు వాడుకోవచ్చు. కార్డుల ప్రక్షాళనకు ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ విధంగా అనర్హత గల కార్డులు తొలగింపునకు అవకాశం ఉంటుంది.

నూటికి 90 శాతం పేదలే

ప్రభుత్వ లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన 33 శాతం ప్రజలు మాత్రమే ఉన్నట్టు లెక్కలు చెపుతుండగా, జిల్లాలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. జిల్లాలో నూటికి 90 శాతం మందికి తెల్ల రేషన్‌కార్డులు ఉండటం ఇందుకు నిదర్శనం. ఈ లెక్కల ప్రకారం జిల్లాలో ఉన్న 14.03 లక్షల కుటుంబాలలో 12.40 లక్షల కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండగా మిగిలిన లక్షా 63వేల కుటుంబాలు మాత్రమే బీపీఎల్‌కు ఎగువన ఉన్నాయి. తెల్లరేషన్‌కార్డులు గల 12.40 లక్షల కుటుంబాలు పేద కుటుంబాలని నిర్ధారించడానికి ఆస్కారం కానరావడం లేదు. అపార్టుమెంట్‌లలో నివాసం ఉంటున్న వారు, కార్లు, బంగ్లాలు గల వారు జిల్లాలో తెల్లరేషన్ కార్డుదారులుగా ఉండటం గమనార్హం. వీరంతా కలసి 90 శాతం మేర అంతా పేదలుగా కనిపిస్తున్నారు.

సకాలంలో బియ్యం సరఫరాకు సహకరించండి

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ప్రభుత్వ హాస్టళ్లు, మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే సన్న బియ్యంపై సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖాధికారులు, రైసుమిల్లర్స్ అసోసియేషన్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో నాగేశ్వరరావు మాట్లాడుతూ, సన్నబియ్యం సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో బియ్యం సరఫరాకు మిల్లర్లు సహకరించాలని కోరారు. దీనిపై అసోసియేషన్ జిల్లా నాయకులు సోమూరి కృష్ణాజి, వీరయ్య మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం నవంబరులో వస్తాయని, డిసెంబర్ నుంచి సరఫరాకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతుబజార్లలో అమ్మకాలు జరుగుతున్న సన్నబియ్యం ధరలు పెంచాలని నాయకులు కోరారు. జిల్లాలో 21 రైతుబజార్లు ఉండగా, తిరువూరు, కైకలూరు మినహా మిగిలిన అన్ని రైతుబజార్లలోను బీపీటీ సన్నబియ్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. రైతుబజార్లలో కిలో బియ్యం ప్రస్తుతం 30 రూపాయలకు అమ్మకాలు జరుగుతున్నాయని, ఈ ధరను రూ.36కు పెంచాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరా శాఖ మేనేజరు వరకుమార్, ఏజీపీవో మహమ్మద్‌ఖాన్, ఏఎస్‌వో రాముడు, ఏరియా రైసుమిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులతో సమీక్షిస్తున్న సివిల్ సప్లైస్ డీఎం వరకుమార్, చిత్రంలో డీఎస్‌వో నాగేశ్వరరావు, ఏఎస్‌వో రాముడు

ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరిద్దాం: ఎస్పీ

మచిలీపట్నం- టౌన్: ప్రజలతో మమేకమవుతూ ప్రజాసమస్యలను పరిష్కరిద్దామని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా పోలీసుల సహాయం కోరివచ్చిన అర్జీదారుల నుంచి ఆయన వినతి పత్రాలు స్వీకరించారు. తక్షణ సహాయం కోసం కిందిస్థాయి అధికారులతో చర్చలు జరిపారు. మతాంతర వివాహం చేసుకున్న సందర్భంగా పెండ్లికుమార్తె కేసు విషయంలో తల్లిదండ్రులకు నచ్చ చెప్పారు. ఉయ్యూరు మండలంలో ఇటీవల జరిగిన హత్య కేసు పురోగతిపై ఆరా తీశారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

'ఉపాధి' పనుల్లో జిల్లా ప్రథమం

మచిలీపట్నం-టౌన్: ఉపాధి హామీ పనుల్లో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. సోమవారం సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జిల్లాలో ఉపాధి పనుల వివరాలను వెల్లడించారు. జిల్లాలో ఆదివారం 68926 మంది కూలీలతో ఉపాధి పనులు చేయించడంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ఇదే విధంగా పంట సంజీవని పనుల్లో కూడా జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....

రంగులద్దండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను

లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను

వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

బైక్‌లపై దూకుడు..

యువకుల ప్రతాపానికి జనం బెంబేలు ● పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

నూజివీడు టౌన్: బైక్ రేస్‌ల పిచ్చి నూజివీడుకు పాకింది. ఓ మోస్తరు పట్టణంగా చెప్పుకునే నూజివీడులో స్పోర్ట్స్ బైక్‌లపై యువకులు దూసుకుపోతున్నారు. రద్దీగా ఉండే నూజివీడు పట్టణంలో బైక్‌లపై దూసుకుపోతుండటంతో ఇతర వాహనదారులు, పాదచారులు హడలెత్తిపోతున్నారు. ప్రధానంగా పట్టణంలో కళాశాలలు ప్రారంభమయ్యే సమయంలోనూ, ముగిసే సమయంలోనూ వీరి హడావుడి అంతాఇంతా కాదు. వీరి తీరుకు నూజివీడు ఆర్టీసీ బస్‌డిపో డ్రైవర్లు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల బస్టాండులో ఇద్దరు, ముగ్గురు ఇదే విధంగా బైక్‌లు తోలడంతో వారికి దేహశుద్ధి చేసేందుకు సిబ్బంది ప్రయత్నించారు. నిమిషంలో వారి నుంచి తప్పించుకుని దూసుకుపోయారు. ట్రాఫిక్ పోలీసులు వీరిని చూసీ చూడనట్టు మిన్నకుంటున్నారు. మరోవైపు ఉదయం 8 గంటల ప్రాంతంలోనూ, రాత్రి 8 తరువాత నూజివీడు సెయింట్ థామస్ పాఠశాల నుంచి కొన్నంగుంట రోడ్డు వైపు, నూజివీడు పెద్దచెరువు కళింగ వద్ద నుంచి బైపాస్ వైపు బైక్ రేసులు జరుగుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగేవరకూ అధికారులు పట్టించుకోరని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు బైక్ రేసింగ్‌లను అరికట్టాలని కోరుతున్నారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సులు లేనివారు కూడా బైక్‌లు తోలుతూ ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నారని, ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న యువకులు

విద్యుదాఘాతంతో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి



నాగేశ్వరరావు (పాతచిత్రం)

నూజివీడు టౌన్: నూజివీడు పట్టణంలో ఏఎల్ఎమ్‌గా పనిచేస్తున్న జి.నాగేశ్వరరావు ఆదివారం రాత్రి విద్యుదాఘాతానికి గురై మృతిచెందారు. వీరవల్లి గ్రామానికి చెందిన జి.నాగేశ్వరరావు కొంతకాలంగా నూజివీడు పట్టణంలో ఏఎల్ఎమ్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి మొగల్‌చెరువు సమీపంలో లైన్‌ను పరిశీలించేందుకు స్తంభం ఎక్కగా విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావును నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించగా అతడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంతాప సూచకంగా నూజివీడు ట్రాన్స్‌కో సిబ్బంది ఏరియా ఆసుపత్రి నుంచి వీరవల్లి వరకు ర్యాలీ నిర్వహించారు.

యువకుడిపై పారతో దాడి

ఆగిరిపల్లి: మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామంలో ఇంటి ముందు నుంచి వర్షపు నీరు వెళ్లే విషయమై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పెనుముచ్చు మురళి(24)కి గాయాలు అయ్యాయి. ఈనెల 19న ఉదయం కురిసిన వర్షం నీరు పక్కింటి ముందు నుంచి వెళుతున్న విషయమై పెనుముచ్చు సుభాష్‌చంద్రబోస్, అతని తండ్రి ఘర్షణకు దిగి పారతో మురళి తలపై కొట్టడంతో తలపగిలి గాయపడ్డాడు.

అతడు చికిత్స నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రిలో చేరాడు. అతడి ఫిర్యాదు మేరకు ఆగిరిపల్లి ఎస్సై ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేశారు.



ఖైదీలు ఇచ్చిన అనుమతి పత్రాలు చూపుతున్న జిల్లా జైలు అధికారి నభీఖాన్

స్వచ్ఛందంగా వస్తే ఖైదీలతో పని చేయించవచ్చు

జిల్లా జైలు అధికారి నభీఖాన్

గుడివాడ (రాజేంద్రనగర్): సబ్‌జైలులో ఉన్న రిమాండ్ ఖైదీలు ముందుకొస్తే వారితో జైలులో అవసరమైన పనులు చేయించుకోవచ్చని జిల్లా జైలు అధికారి నభీఖాన్ అన్నారు. 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన 'జైలు క్వార్టర్స్‌లో ఖైదీలతో పని' శీర్షికకు స్పందించిన ఆయన సబ్‌జైలును తనిఖీ చేశారు. శిక్షపడిన వారు, రిమాండ్ ఖైదీలను వారి స్వచ్ఛంద అనుమతితో జైలులోగాని, జైలు క్వార్టర్స్‌లో గాని స్వచ్ఛ భారత్, పరిసరాల బాగు చేత పనులు చేయించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఖైదీలు తాము పనిచేసేందుకు అంగీకరిస్తూ ఇచ్చిన పత్రాలను ఆయన చూపించారు. ఈ విషయంపై జైలర్ దుర్గారావు మాట్లాడుతూ, తాను శని, ఆదివారాల్లో ఖైదీలతో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. ఈ క్రమంలోనే జైలు క్వార్టర్స్‌లో ఫ్లోరింగ్ పాడవడంతో పనులకు రిమాండ్ ఖైదీలను వినియోగించామన్నారు. తాను ప్రభుత్వ క్వార్టర్స్‌లోనే పనిచేయించినట్లు భావించాను మినహా తనలో ఎటువంటి స్వార్థం లేదని పేర్కొన్నారు.

పొలంలో మృతదేహం ఖననంపై ఉద్రిక్తత

రెండు గ్రామాల పెద్దలతో పోలీసులు, అధికారుల చర్చలు ● కుదిరిన రాజీ

గోపాలకృష్ణాపురం (పమిడిముక్కల): శవాన్ని ఖననం చేసిన విషయమై రెండు గ్రామాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రెండు రోజుల క్రితం పెనుమెత్స ఎస్సీ కాలనీకి చెందిన కొల్లూరి రవికుమార్ తల్లి మృతి చెందటంతో ఆమె మృతదేహాన్ని గోపాలకృష్ణాపురం సరిహద్దులో ఉన్న తమ స్వంత పొలంలో ఖననం చేశారు. దీనిపై గోపాలకృష్ణాపురం వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. మృతదేహాన్ని పాతిపెట్టిన స్థలం నుంచి దుర్వాసన వస్తోందని, అంతేగాక ఇక్కడ పొలంలో శవాలను పాతిపెట్టడం వలన సమీపంలో ఉన్న కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో కొద్ది సేపు ఆందోళన చేసి, అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సమస్యను పరిష్కరించే నిమిత్తం తహసీల్దారు జి.విక్టర్ బాబు, ఉయ్యూరు సీఐ సత్యనారాయణ, పమిడిముక్కల ఎస్సై రమేష్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

ఇరు వర్గాలను మండల కేంద్రానికి రప్పించి చర్చలు జరిపారు. చోరగుడి, పెనుమెత్సకు చెందిన పెద్దలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కొల్లూరి రవికుమార్ మాట్లాడుతూ, తన తల్లి అంతిమ కోర్కె మేరకు తాను స్వంత పొలంలో ఖననం చేయాల్సి వచ్చిందని, వెంటనే దుర్వాసన రాకుండా సిమెంట్‌తో సమాధి నిర్మిస్తానని, భవిష్యత్‌లో ఇక్కడ మరో మారు తమ కుటుంబాలకు చెందిన మృతదేహాలను ఖననం చేయనని పదేపదే వేడుకోవటంతో గ్రామస్థులు శాంతించారు. ఇరు గ్రామాల వారు తహసీల్దారు, సీఐ సత్యనారాయణ సమక్షంలో ఒప్పంద పత్రం రాసి ఇవ్వటంతో సమస్య పరిష్కారం అయింది. చోరగుడి నుంచి మాజీ ఏఎంసీ చైర్మన్ మద్ది దుర్గారావు పాల్గొన్నారు.

ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఉయ్యూరు సీఐ జి.వి.వి.సత్యనారాయణ, తహసీల్దారు జి.విక్టర్ బాబు ఇరువర్గాలకు సలహా ఇచ్చారు. ఉదయం మొదలైన ఈ ఆందోళన సాయంత్రానికి సమసింది.



గోపాలకృష్ణాపురం సరిహద్దులో పొలంలో శవాన్ని పాతిపెట్టిన ప్రాంతం, ఇరువర్గాలతో చర్చలు జరుపుతున్న అధికారులు

రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

నందిగామరూరల్: మండలంలోని మునగచర్ల వద్ద జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన మేకల తిరుపతయ్య మోటార్ సైకిల్‌పై నందిగామ వైపు వస్తుండగా, అదే మార్గంలో వస్తున్న వాహనాన్ని తప్పించబోగా మోటార్ సైకిల్ అదుపు తప్పి పల్టీకొట్టింది. తీవ్రంగా గాయపడిన తిరుపతయ్యను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

ఆటోను ఢీకొన్న బస్సు

కైకలూరు: పామర్రు - దిగమర్రు జాతీయ రహదారిపై మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమంలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. సోమవారం ఉదయం కైకలూరు నుంచి మండవల్లి వైపు ఆరుగురు ప్రయాణికులతో ఆటో వెళుతుండగా దత్తాశ్రమం సమీపంలో గుడివాడ నుంచి కైకలూరు వస్తున్న ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. ఆటోలో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన జంగం జ్యోతి, కైకలూరు రూరల్ పోలీసు కానిస్టేబుల్ శివాజీకి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108లో కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి శివాజీని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. జ్యోతికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కొరకు ఏలూరు తీసుకువెళ్లారు. మండవల్లి ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన తిరుపతయ్య, జ్యోతి, ధనుంజయ

గుట్కా వ్యాపారిపై బైండోవర్ కేసు

గంపలగూడెం: గుట్కా వ్యాపారిపై పోలీసులు బైండోవర్ కేసు నమోదుచేసి తహసీల్దారు ఎదుట సోమవారం హాజరుపరిచారు. వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన మల్లిఖార్జునరావు గంపలగూడెం, నెమలి గ్రామాల్లో గుట్కా వ్యాపారం చేస్తున్నాడు. దీంతో అతనిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

భారీ ఇసుక డంప్

జగ్గయ్యపేట: స్థానిక డీవీఆర్ నగర్‌లో భారీ ఎత్తున ఇసుక నిల్వలను పట్టణ పోలీసులు కనుగొన్నారు.

అదే ప్రాంతానికి చెందిన రావూరి శ్రీనివాసరావుకు చెందినదిగా గుర్తించారు. సుమారు 80 యూనిట్లు ఉంటుందన్న వీఆర్వో ఫిర్యాదు మేరకు జగ్గయ్యపేట ఎస్సై ప్రియకుమార్ వాల్టా చట్టం కింద కేసు నమోదు చేశారు.

విద్యుత్ తీగ తెగిపడి గేదె మృతి



మృతిచెందిన గేదె

ముసునూరు: మండలంలోని గోపవరం గ్రామంలో సోమవారం విద్యుదాఘాతానికి గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన తాడిగడప హనుమంతరాజు తన పశువులను పొలంలో మేపుతున్న సమయంలో 11 కె.వి విద్యుత్‌లైన్ తీగ తెగి గేదెపై పడటంతో మృతిచెందింది.

గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని హనుమంతురాజు తెలిపాడు. గత నెలలో ఇదే విద్యుత్‌లైన్ తీగలు తెగిపడి రెండు పశువులు మృతిచెందాయని, ఈ లైన్ సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించుకున్నా ఇప్పటివరకు పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి సంఘటనలు పదేపదే జరుగుతున్నాయని వారు వాపోతున్నారు.

ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ట్రాన్స్‌కో సిబ్బంది, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నివేదిక తయారు చేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

కోడూరు: మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో కోటబాబూరావుకు చెందిన రెండు నిట్టాడుల పూరిల్లు సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. బంగారం, నిత్యావసర సామగ్రి కాలిబూడిదవ్వటంతో బాధితులు కట్టుబట్టలతో రోడ్డునపడ్డారు. అవనిగడ్డ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. వీఆర్వో కె.రామాంజనేయులు పంచనామా నిర్వహించి ఆస్తినష్టం రూ.3 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

India's largest trade partner?

Current Affairs & GK

FOR ALL COMPETITIVE EXAMS



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on.....
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

			16) 5	22) 1	28) 3
			17) 1	23) 3	29) 1
1) 2	6) 1	11) 1	18) 1	24) 1	30) 2
2) 1	7) 3	12) 4	19) 1	25) 4	31) 2
3) 5	8) 5	13) 3	20) 2	26) 5	32) 5
4) 3	9) 2	14) 1	21) 2	27) 2	33) 4
5) 1	10) 1	15) 1			

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^5 J బి) 36×10^5 ev
సి) 36×10^6 J డి) 36×10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు


21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్పెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

సినిమాలు

నటరాజ్	: రతీమన్మథులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాథం
రామరాజు	: టాయ్‌లెట్

అపార్టుమెంట్లకు ఆదరణ

బందరులో విస్తరిస్తున్న అపార్టుమెంట్ కల్చర్ ● ప్లాట్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్న ఉన్నత, మధ్య తరగతి ప్రజలు



నరసింహనగర్‌లో అపార్టుమెంట్

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో అపార్టుమెంట్ కల్చర్ రోజురోజుకీ పెరుగుతోంది. వివిధ ప్రాంతాల్లో అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారు. ఉన్నత, మధ్యతరగతి ప్రజల ఆదరణతో అపార్టుమెంట్లకు డిమాండ్ పెరుగుతోంది. స్థలం కొనడం ఒక ఎత్తయితే, ఇల్లు కట్టించడం మరొక ఎత్తు. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్న సామెత అక్షర సత్యం. పెరిగిన ఐరన్, సిమెంట్ ధరలకు తోడు, సొంతంగా ఇళ్లు కట్టుకునేందుకు సమయం లేక, కష్టనష్టాలు భరించలేక అపార్టుమెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు బ్యాంకులు హౌస్‌లోన్లు ఇస్తుండటం, ఎల్ఐసీ, సహకార సంఘాల వంటివి ఇళ్ల కొనుక్కునే వారికి రుణాలు ఇస్తుండటంతో అపార్టుమెంట్లలో ప్లాట్లు కొనుక్కునేందుకు ఉద్యోగులు ముందుకు వస్తున్నారు. బిల్డర్లు కూడా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు సాయం అందిస్తున్నారు. పలు చోట్ల అపార్టుమెంట్లలో కల్పిస్తున్న సౌకర్యాలు కూడా ఆకర్షిస్తున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే జనరేటర్ ఏర్పాటు, బ్యాటరీలు, సోలార్‌ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నారు. బందరు అభివృద్ధి చెందుతుండటం, పోర్టు నిర్మాణం కానున్న నేపథ్యంలో ఇప్పటికే డబుల్ రూమ్ ప్లాట్ రూ.30 నుంచి 40 లక్షలు పలుకుతోంది.

అపార్టుమెంట్ కమిటీలు

అపార్టుమెంట్లలోని సమస్యలు అన్నీ ఉమ్మడి సమస్యలే. డ్రైనేజీ, తాగునీరు, లిఫ్ట్ సమస్యలు తలెత్తుతాయి. వీటిని పరిష్కరించుకునేందుకు పలు అపార్టుమెంట్లలో అభివృద్ధి కమిటీలు ఏర్పడ్డాయి. ఈడేపల్లి, భాస్కరపురం, బ్రహ్మపురం, బైపాస్‌రోడ్డు, గాంధీనగర్, నరసింహనగర్, రాజుపేట, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో అపార్టుమెంట్లు 50 వరకు ఉన్నాయి. కాగా ప్రభుత్వం కూడా శారదానగర్‌లో పేదలకు అపార్టుమెంట్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది.

పండుగలు, పబ్బాలు

అపార్టుమెంట్ కల్చర్‌లో ఇటీవల మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు ఒకరితో ఒకరు మాట్లాడుకోని పరిస్థితి ఉండేది. ఇప్పుడు పండుగలు, పబ్బాలు అందరూ కలసి చేసుకుంటున్నారు. శుభకార్యాలు, విందు సమావేశాలు వంటి వాటితో అపార్టుమెంట్‌లోని కుటుంబాలు ఒకచోట చేరి సందడి చేస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలు వంటివి సామూహికంగా నిర్వహిస్తున్నారు.



లక్ష్మీటాకీసు సెంటర్‌లోని ఎస్‌బీఐ ఎదురుగా, గాంధీనగర్‌లో అపార్టుమెంట్లు



కలెక్టరేట్ ఎదురుగా నిరసన తెలుపుతున్న గ్రామీణ డాక్ సేవకులు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

గ్రామీణ డాక్ సేవకుల డిమాండ్

మచిలీపట్నం-రూరల్: గ్రామీణ డాక్ సేవకులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ మచిలీపట్నం అధ్యక్షుడు వినోద్‌రావు కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ డాక్ సేవకులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడుతూ, గ్రామీణ డాక్ సేవకులు దేశవ్యాప్తంగా తమ న్యాయమైన హక్కుల సాధనకు ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు. ఏడో వేతన సంఘం వెంటనే అమలు చేసి, జీడీఎస్‌లకు ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఆర్.ప్రకాశ్, ఎస్.రమేష్, బి.రామకృష్ణ, పి.రామ్మోహనరావు, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, బాపిరాజు, నరసింహారావు, అజీజ్, మహలక్ష్మి, సుశీలకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మచిలీపట్నం-రూరల్: పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్‌టీఆర్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మీవో జి.వి.సూర్యనారాయణ ఆదేశించారు. సోమవారం ఎమ్మీవో కార్యాలయంలో జరిగిన మీ కోసంలో ఆయన మాట్లాడారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో అధికారులు గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, వీధి దీపాలు, పరిశుభ్రత కోసం స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని తెలిపారు. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికాని గ్రామాల్లో త్వరితగతిన నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పంటకుంటలు మరిన్ని ఏర్పాటు చేసేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నారదముని, కార్యదర్శులు, ఏఈలు, వెలుగు అధికారులు పాల్గొన్నారు.

పంచదార, కిరోసిన్ సరఫరా చేయాలి

మచిలీపట్నం-టౌన్: చౌకడిపోల ద్వారా కిరోసిన్, పంచదార, నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని కలెక్టరేట్ వద్ద స్త్రీ విముక్తి సంఘటన జిల్లా ఉపాధ్యక్షురాలు పామర్తి అంజమ్మ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ (న్యూ) నాయకులు ముచ్చు సుధాకర్ మాట్లాడుతూ, ఆహార సబ్సిడీ పొందుతున్న పేదలకు బ్యాంకు ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే ఆలోచనకు స్వస్తి పలకాలన్నారు. నూతన మద్యం పాలసీ వల్ల మద్యం షాపులు ఎక్కడ పడితే అక్కడ వెలిశాయని, పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలన్నారు. ఈ ధర్నాలో గంజాల కుమారి, రాణి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరల మేరకు నిధులు ఇవ్వాలి

జేసీకి వంట ఏజెన్సీల వినతి

మచిలీపట్నం-రూరల్: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మిడ్ డే మీల్స్ ఏజెన్సీలకు నిధులు విడుదల చేయాలని జేసీ గంధం చంద్రుడుకు బందరు మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల సంఘ నాయకురాలు గరికపాటి సత్యవతి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న సొమ్ముల్లో కోడిగుడ్ల సరఫరాకు కోతపెట్టి ఇస్తామంటున్నారని, అలా చేస్తే నష్టపోతామన్నారు.

అన్ని పాఠశాలలకు కోడిగుడ్లు ఒకే ఏజెన్సీ ద్వారా సరఫరా చేస్తామంటున్నారని, విద్యార్థికి ఇస్తున్న రూ.6.48 పైసల్లో రూ.2.35 పైసలు కోడిగుడ్డుకు కోత విధిస్తే మిగిలేది రూ.4.13 పైసలేనని అన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మిడ్‌డే మీల్స్ ఏజెన్సీలకు ఇచ్చే సొమ్మును పెంచాలని కోరారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

మచిలీపట్నం-రూరల్: బందరు మండలంలోని క్యాంప్‌బెల్‌పేట ఎస్సీ కాలనీలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, భోజనానికి ప్లేట్లు తదితర వస్తువులను క్రాసా సంస్థ పంపిణీ చేసింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు సుబ్రమణ్యం మాట్లాడుతూ, పేద విద్యార్థులు దాతలు చేస్తున్న సహాయాన్ని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకుని ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. 30 మంది విద్యార్థులకు ఈ వస్తువులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్రాసా సంస్థ డైరెక్టర్ టి.ఏసుపాదం, సిబ్బంది, ఎండి.సనావుల్లా, కె.సుధారాణి, టీచర్ ఆశాజ్యోతి, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



ఎస్‌ఎస్‌ఏ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు

పార్టు టైం ఇన్‌స్ట్రక్టర్ల ధర్నా

మచిలీపట్నం-టౌన్: వేతనాల బకాయిలు చెల్లించాలంటూ సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం వద్ద సోమవారం పార్టు టైం కాంట్రాక్టు ఇన్‌స్ట్రక్టర్లు ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.ఎన్.దేవేంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో సంఘ నాయకులు మల్లికార్జునరావు, పద్మావతి, కె.శ్రీనివాసరావు, ఎం.కోటేశ్వరరావు, సీతారామయ్య, సుజాత, సీతమ్మ, శ్రీదేవి, దుర్గాప్రసాద్, శేషుబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, కనీస వేతనంగా 20 వేలు చెల్లించాలని నాయకులు కోరారు.

మట్టి వినాయకుని పూజించండి

మచిలీపట్నం-టౌన్: మట్టి వినాయకుని పూజిస్తూ పర్యావరణాన్ని రక్షించాలని జవ్వారుపేట వెంకటేశ్వర ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు హెచ్ఎం ఎం.ఎస్.నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్రకు, ట్రాఫిక్ డీఎస్పీ ఖాన్‌కు విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలు అందజేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

సాగునీరు ఇప్పించండి

మచిలీపట్నం-రూరల్: బందరు మండలంలోని చిన్నాపురం, సింహాచలం తదితర ప్రాంతాలకు సాగునీరు ఇప్పించాలని జేసీ గంధం చంద్రుడుకు ఆయా గ్రామాల నాయకులు, రైతులు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. చిన్నాపురానికి నీరు వచ్చే పంటబోదెలను పూడ్చివేశారని జన్ను రాఘవరావు, రాంబాబు, పుట్టి మహాలక్ష్మి, జె.మాధవరావు, తదితరులు ఫిర్యాదు చేశారు. కాలువ చివర భూముల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్	(రూ.లలో)
ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,99,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిర్‌ఇండియా	సమయం
దిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూరు	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

ఎగుమతులపై అవగాహన కల్పిస్తాం



జేసీ చంద్రుడుని కలసి మాట్లాడుతున్న బీజేపీ నాయకురాలు మాలతీరాణి

మచిలీపట్నం-టౌన్ : పారిశ్రామిక వేత్తలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవగాహన కల్పిస్తున్నట్టు ఎక్స్‌పోర్ట్స్ కౌన్సిలింగ్ బోర్డు డైరెక్టర్ ఎస్.మాలతీరాణి తెలిపారు. సోమవారం జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడును కలసి తమ కార్యకలాపాలను వివరించారు. విజయవాడలో, బందరులో పారిశ్రామిక వేత్తలతో అవగాహనా సదస్సులు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని రోల్డు గోల్డు నగలు, కలంకారీ వస్త్రాలు విదేశాల వారికి ఎలా విక్రయించాలో అవగాహన కల్పిస్తామన్నారు. ఇందుకు అనుమతించాలని జేసీని మాలతీరాణి కోరారు.

వేతనాలు పెంచండి



కలెక్టరేట్ ఎదుట కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

మచిలీపట్నం-టౌన్ : వేతనాలు పెంచాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న క్లస్టర్ రీసోర్సు పర్సన్లు ధర్నా నిర్వహించారు. సీఆర్పీల సంఘం నాయకులు ఎం.కాశి, వెంకట్, జోసఫ్‌లు ఈ ధర్నాకు నాయకత్వం వహించారు. ప్రాజెక్టు ఆఫీసరు నిరంకుశ వైఖరి అవలంబిస్తున్నారని సీఐటీయూ నాయకులు బి.సుబ్రహ్మణ్యం విమర్శించారు. సీఆర్పీలు, పార్టుటైం ఇన్‌స్ట్రక్టర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, పీవోలు ముందుకు రావాలని సంఘ నాయకులు కోరారు.

నిర్వాసిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న బుడమేరు నిర్వాసిత రైతులు, సీపీఎం నాయకులు

నందివాడ : బుడమేరు ఆధునీకరణ వలన భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం అన్యాయమని సీపీఎం నాయకులు, రైతులు అన్నారు. పుట్టగుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. పుట్టగుంట, ఒద్దులమెరక, చేదుర్తిపాడు, మోపర్రు గ్రామాల్లో 174 మంది రైతులు 127.82 ఎకరాల భూమిని కోల్పోయారన్నారు. రైతులకు దాదాపుగా రూ. 26.92 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. భూములు కోల్పోవడం వలన చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిహారం ఇవ్వకపోవడం వలన పస్తులుంటున్న పరిస్థితులు ఉంటున్నాయన్నారు. బుడమేరు తవ్వకం వలన ముంపు సమస్య పోయిందన్నారు. దీనివలన ప్రభుత్వానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే పనిలేకపోవడంతో లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్వాసిత రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అబ్బూరి భాస్కరరావు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి మహిళల ప్రదర్శన



మచిలీపట్నం-టౌన్ : ఇళ్ళ స్థలాలు, పక్కా ఇళ్లు ఇప్పించాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం ముదినేపల్లి, విన్నకోట, ఏపూరు గ్రామాల మహిళలు ప్రదర్శన నిర్వహించారు. పాతికేళ్లుగా అధికారులచుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నామని నాయకురాలు వెంకట లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనకు సీఐటీయూ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు మద్దతు తెలిపారు.

డీబీపీఎస్ ధర్నా



సత్యంబాబుకు న్యాయం చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దళిత బహుజన పరిరక్షణ సంఘం నాయకులు

మచిలీపట్నం-టౌన్ : దళితుల పట్ల వివక్ష పూరిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి సిహెచ్.ఆదినారాయణ రెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం దళిత బహుజన పరిరక్షణ సంఘం (డీబీపీఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డీబీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఆయేషా హత్యకేసులో నిర్దోషి గా విడుదలైన సత్యంబాబుకు న్యాయం చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ ఆందోళనలో ఎగ్గోని గాంధీ, తరకటూరి డానియేలు, చింతగుంట పోతురాజు, బేతపూడి మనోహర్, ఆశీర్వాదం, మోహనరావు, పాల్గొన్నారు.

పనిలో నైపుణ్యానికే శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న నాక్ జిల్లా అధికారి శ్రీహరిబాబు

గుడివాడ (రాజేంద్రనగర్) : భవన నిర్మాణ కార్మికులకు వృత్తిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి వారి వృత్తిలో దీటైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి నాక్ వారికి శిక్షణ ఇస్తుందని నాక్ జిల్లా అధికారి శ్రీహరిబాబు అన్నారు. స్థానిక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(నాక్)లో భవన నిర్మాణ కార్మికులకు తాపీ పని, పెయింటింగ్ వృత్తుల్లో 15 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణల సహకారంతో ఈ తరగతులు అందిస్తున్నామన్నారు. ఇప్పటికే భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ కార్మిక శాఖ వద్ద పేర్లు రిజిస్టర్ చేసుకున్న వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ పొందే వారికి 15 రోజులపాటు రోజుకు రూ. 4500లు ఉపకార వేతనం అందించి టీ, టిఫిన్, మధ్యాహ్న భోజన సదుపాయాలను కల్పిస్తామన్నారు. శిక్షణతోపాటు షూస్, యూనిఫాం, హెల్మెట్ కూడా అందజేస్తామన్నారు. శిక్షణ పూర్తయిన వారికి ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్ అందించి అవసరమైన వారికి ఉపాధి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సహాయ కార్మిక శాఖ అధికారి సుబ్బారావు, నాక్ గుడివాడ ఇన్‌చార్జి ఎ.రవిసుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు జేమ్స్, నాయకులు సత్యనారాయణ, భైరవ్, సీఐటీయూ నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ విద్య.. మిథ్య

- అభాసుపాలవుతున్న ప్రభుత్వాల ప్రకటనలు
- విద్యార్థులకు అందని ద్రాక్షగా సాంకేతికవిద్య

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దుతామన్న నేతల మాటలు నీటిమూటలవుతున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించే దిశగా కంప్యూటర్ తరగతులు, డిజిటల్ తరగతులద్వారా విద్యాబోధన అందిస్తున్నట్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో అభాసుపాలవుతున్నాయి. నూజివీడు డివిజన్‌లో కంప్యూటర్ తరగతుల అమలుతీరు పై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.



మీర్జాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో దొంగలపాలవగా మిగిలిన మోనిటర్లు

(నూజివీడు టౌన్- నూజివీడు రూరల్)

ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు 2008లో రాష్ట్ర ప్రభుత్వం కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా సిట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఆరు నుంచి 10వ తరగతి వరకు గల విద్యార్థులకు ప్రతి రోజూ ఒక పిరియడ్ (40 నిమిషాల సమయం) కంప్యూటర్ తరగతుల బోధనకు వినియోగించేవారు. ఇందుకుగాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నిష్పత్తిని ప్రామాణికంగా తీసుకుని ప్రతి పాఠశాలకు కంప్యూటర్‌లను సరఫరా చేశారు. తదనంతరం ఐదు సంవత్సరాలు ఈ విద్య సవ్యంగానే సాగినా గత నాలుగు సంవత్సరాలుగా కంప్యూటర్ బోధకులను తొలగించడంతో ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సాంకేతికవిద్య అందని ద్రాక్షగానే మారింది.

నూజివీడు డివిజనల్ విద్యాశాఖ అధికారి పరిధిలో 83 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా, వాటిలో 41 పాఠశాలలకు కంప్యూటర్‌విద్యను అందించేందుకు గాను కంప్యూటర్‌లను పంపిణీ చేశారు. అయితే ప్రస్తుతం అవి వినియోగానికి దూరంగా మూలకు చేరాయనటంలో అతిశయోక్తి లేదు.

దొంగలపాలవుతున్న కంప్యూటర్లు

నూజివీడు డివిజన్‌లోని ఉన్నత పాఠశాలలకు సరైన భద్రతాసౌకర్యాలు లేకపోవడంతో కంప్యూటర్లు దొంగల పాలవుతున్నాయి. ఈ క్రమంలో మైలవరం మండలపరిధిలో ఒక పాఠశాలలోనూ, నూజివీడు పాఠశాలలో, మరో రెండు పాఠశాలలు కంప్యూటర్లు దొంగల పాలవ్వగా మిగిలిన పాఠశాలల్లో కంప్యూటర్ల భద్రత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తలకుమించిన భారంగా మారుతోంది.

ప్రతిపాఠశాలను డిజిటల్ చేయవచ్చు

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నూతనంగా డిజిటల్ తరగతులను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో సంబంధిత కంప్యూటర్ విద్యకు సంబంధించిన కంప్యూటర్ సీపీయూ, మోనిటర్‌లను డిజిటల్ తరగతుల నిర్వహణకు ఉపయోగిస్తే మరిన్ని పాఠశాలలను డిజిటల్ విద్యావిధానంలోకి తీసుకురావచ్చు. నూజివీడు డివిజన్‌లోని గన్నవరం, మైలవరం, ఏ.కొండూరు మండలాల్లో ఒక్కో పాఠశాలలో మాత్రమే డిజిటల్ తరగతులు నిర్వహిస్తుండగా, సంబంధిత కంప్యూటర్ విద్యకు సంబంధించిన కంప్యూటర్‌లను వినియోగిస్తే దాదాపు డివిజన్‌లోని ప్రతిపాఠశాలను డిజిటల్ విద్యావిధానంలోకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందనటంలో అతిశయోక్తిలేదని ఉపాధ్యాయసంఘ నేతలు పేర్కొంటున్నారు.

నూజివీడు మండలంలో

నూజివీడు మండలంలోని 8 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు గాను ఆరు పాఠశాలలకు కంప్యూటర్‌లను అందజేశారు. ఇందుకు సంబంధించి యనమదల, పల్లెర్లమూడి గ్రామాల్లో కంప్యూటర్‌విద్య ప్రారంభంలో సంబంధిత పాఠశాల విద్యార్థులు ఉత్తమఫలితాలను సాధించగా, తదనంతర కాలంలో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌లను తొలగించడంతో కంప్యూటర్ విద్యకాస్త మరుగున పడిపోయింది. ఇక మీర్జాపురం, గొల్లపల్లి పాఠశాలల్లోని కంప్యూటర్లు చోరులపరం కాగా కొంతమేర పోలీసులు కంప్యూటర్‌లను రికవరీ చేశారు. అయితే పూర్తిస్థాయిలో కంప్యూటర్లు అపహరణకు గురికాగా కొన్నిమాత్రమే రికవరీ అవ్వడంలో మర్మం ఏమిటో ఎవరికి అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే మిగిలిన పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్ల భద్రత ఏవిధంగా కల్పించాలో తెలియక ప్రధానోపాధ్యాయులు కొన్ని కంప్యూటర్‌లను బీరువాలకు పరిమితం చేయటం విశేషం.

మీ కోసం అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జేసీ గంధం చంద్రుడు

మచిలీపట్నం-రూరల్ : మీ కోసంలో ప్రజలు దరఖాస్తు చేసుకున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జేసీ గంధం చంద్రుడు అధికారులను ఆదేశించారు. సోమవారం జేసీ కలెక్టరేట్‌లో జరిగిన మీ కోసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అధికారులకు సూచనలు చేశారు. బుడమేరు ఆధునీకరణ కోసం సేకరించిన భూమికి అదనపు నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా గన్నవరం వాసులు కడియాల సుబ్బారావు, అట్లూరి దిలీప్‌లు అర్జీ అందజేశారు. బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామానికి చెందిన ఆరేపల్లి వెంకట భూలక్ష్మి తన భూమికి ఎదురుగా ఆర్అండ్‌బి రోడ్డు అక్రమణ తొలగించాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. బందరు ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు మిలటరీ కోటాలో మొవ్వలో ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఆక్రమణ తొలగించాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. విస్సన్నపేట మండలం కొర్లమండ శివారు చేవూరిపాలెంలోని తన భూమిలో తూములు వేశారని, తొలగించాలని కేసాని సాయిశివరావు, గూడురు మండలం ఆకులమన్నాడు గ్రామంలో ఇళ్ళ స్థల పట్టా పోయిందని, డూప్లికేట్ పట్టా ఇప్పించాలని కోరుతూ పింజా మావుళ్ళమ్మ అర్జీలు ఇచ్చారు. దొంగ సర్టిఫికెట్‌తో హిందీ పండిట్ ఉద్యోగం పొందిన వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని అవనిగడ్డకు చెందిన వికలాంగురాలు సిహెచ్.ధనలక్ష్మి అర్జీ అందజేశారు. చల్లపల్లి మండలం రాముడుపాలెం గ్రామానికి చెందిన తన భూమిని ఆ క్రమించి దౌర్జన్యం చేస్తున్నారని, న్యాయం చేయాలని కోరుతూ మాతంగి ఎస్తేరురాణి అర్జీ అందజేశారు. ముదినేపల్లిలో చేపల, రొయ్యల చెరువు అక్రమంగా తవ్వుతున్నారని, తగిన విచారణ జరిపించి సాగు భూములను కాపాడాలని కోరుతూ సి. అశోక్ చౌదరి, ఎం.రాజేష్‌లు అర్జీ అందజేశారు. సమాచార హక్కు చట్టం జిల్లా సమన్వయకమిటీ సమావేశాన్ని నిర్వహించాలని జంపాన శ్రీనివాస్ గౌడ్ అర్జీ ఇచ్చారు. గుడ్లవల్లేరు మండలం పెసరమిల్లి గ్రామంలో మాజీ సైనికుని కోటాలో తన భర్త సీతారామయ్యకు ప్రభుత్వం ఇచ్చిన రెండున్నర ఎకరాల్లో కొంత భూమి అన్యాకాంత్రం అయిందని, దానిని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని చందన సూర్యకాంతమ్మ అర్జీ అందజేశారు. సూర్యకాంతమ్మ వీల్‌చైర్ పాడైపోయిన స్థితిని చూసి జేసీ స్పందించారు. వెంటనే వికలాంగుల శాఖ ఏడీని పిలిపించి బాధితురాలికి వీల్‌చైర్ ఇప్పించారు. అంతకు ముందు కలెక్టరేట్ లోని తెలుగుతల్లి విగ్రహానికి జేసీ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 మార్కండేయులు, ఆర్డీవో సాయిబాబు పాల్గొన్నారు.



జేసీని కలసి సమస్యను వివరిస్తున్న అవనిగడ్డకు చెందిన వికలాంగురాలు ధనలక్ష్మి



వికలాంగురాలు సూర్యకాంతమ్మకు ట్రైసైకిల్ అందజేస్తున్న జేసీచంద్రుడు

బకాయిల వసూలుకు చర్యలు

- ఎస్‌పీఎం బాధితులకు త్వరలో న్యాయం
- ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల వెల్లడి



మార్కెటింగ్ కమిషనర్ శ్యామ్యూల్ ఆనంద్‌తో మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

నందిగామ : సిర్పూర్ పేపర్ మిల్స్ (ఎస్‌పీఎం) రైతులకు చెల్లించాల్సిన బకాయిల వసూలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటీవల చందర్లపాడు వచ్చిన పంచాయతీరాజ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్, జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎస్‌పీఎం బాధిత రైతులకు త్వరలోనే సొమ్ము అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రులు దీనిపై పలు మార్లు చర్చలు జరిపారు. ఇప్పటికే ఎస్‌పీఎం యాజమాన్యంపై కేసులు పెండింగ్‌లో ఉన్నందున అరెస్టు చేసి సొమ్ము వసూలు చేయాలని నిర్ణయించారు. పోలీస్, మార్కెటింగ్ శాఖలను సమన్వయ పరిచి వారి ఆధ్వర్యంలో బృందాన్ని ఢిల్లీ పంపి ఎస్‌పీఎం యాజమాన్యాన్ని అదుపులోకి తీసుకోనేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచన మేరకు నందిగామ ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు సోమవారం మార్కెటింగ్ కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్‌ను కలిశారు. మార్కెటింగ్ సిబ్బంది ఢిల్లీ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పోలీసుల సహకారంతో ఎస్‌పీఎం యాజమాన్యాన్ని అదుపులోకి తీసుకొని బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా చిరుమామిళ్ల మాట్లాడుతూ, రైతులకు బకాయిలు చెల్లించకుండా ముఖం చాటేసిన ఎస్‌పీఎం యాజమాన్యాన్ని అరెస్టు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఇచ్చిన హామీ మేరకు మంత్రులు పట్టుదలతో ఉన్నారని, త్వరలోనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే ఢిల్లీ వెళ్ల నున్నట్లు ఆయన తెలిపారు. అధికారులకు తాము కూడా అండగా ఉండి సొమ్ము వసూలుకు కృషి చేస్తామన్నారు.

126 మందికి వైద్య పరీక్షలు

- తునికిపాడులో కొనసాగిన శిబిరం



రోగులకు మందులు అందిస్తున్న వైద్యసిబ్బంది

తునికిపాడు - గంపలగూడెం: తునికిపాడులో విషజ్వరాలు పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఊటుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రెండవ రోజు కూడా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దగ్గు, జలుబు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, జ్వరం పీడితులు 126 మందికి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరాన్ని మంగళవారం కూడా కొనసాగించనున్నారు. గత 20 రోజులుగా జ్వరాలతో బాధపడుతున్న వారు తునికిపాడు సమీపంలో గల మధిరపట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. దళితవాడలో వేల్పుల బుచ్చిబాబు కుమారుడు శివకుమార్ జ్వరంతో బాధపడుతూ మెదడువాపు లక్షణాలతో ఆగస్టు 15న మృతిచెందాడు. ఆర్‌డబ్లూఎస్ ఏఈ పాపారావు గ్రామంలో గల రెండు వాటర్ ట్యాంక్‌లు, డైరెక్ట్ పంపింగ్ స్కీం, వాటర్‌ప్లాంట్, మంచినీటి బోర్లుకు సంబంధించి శ్యాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపారు. బాధితులను ఆదుకునేందుకు టాటా ట్రస్టు నిర్వాహకులు ఇంటింటి సర్వే నిర్వహించి కార్డులు పంపిణీ చేస్తున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో గ్రామపంచాయతీ, ఊటుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎసిఫేట్, మలాథీన్‌లు స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు మెడికల్ ఆఫీసర్ వై. పల్లవి, ఎంపీడీవో కుర్రా ప్రభాకరరావు, చతుర్వేదుల శ్రీనివాసరావు, కార్యదర్శి నాగమణి, సర్పంచ్ చావా కృష్ణకుమారి, ఎంపీహెచ్‌వో సోమరాజు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూపాలు వేరైనా స్వరూపం ఒక్కటే

● పండుగల ప్రాశస్త్యాన్ని తెలుపుతూ చిత్రాలు ● విద్యార్థులకు అవగాహన
● సృజనాత్మకత వెలికితీస్తున్నానంటున్న రమేష్

గూడూరు : మానవ సమాజంలో విలువలను, సంప్రదాయాలను పండుగల ప్రాశస్త్యాన్ని నేటి తరం విద్యార్థులకు తన చిత్రాల ద్వారా అవగాహన కల్పిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల అభినందనలు అందుకుంటున్నారు రాష్ట్ర ఉత్తమ డ్రాయింగ్ ఉపాధ్యాయుడుగా ఎంపికైన బి.ఎస్.వి. రమేష్. మండల పరిధిలోని మల్లవోలు ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రమేష్ మాస్టారు తాను పనిచేసిన ప్రతి పాఠశాలలోను విద్యార్థులకు సామాజిక అంశాలు, పౌరాణిక ఇతిహాసాలు, సంప్రదాయాలపై చిత్రాలు గీసి అవగాహన కల్పిస్తుంటారు. ప్రస్తుతం ఈనెల 25వ తేదీన జరుపుకునే వినాయక చవితిని పురస్కరించుకుని వివిధ రూపాలతో కూడిన గణనాథుని చిత్రాలను కనువిందుగా చిత్రీకరించారు. రూపాలు వేరైనా వినాయకుని స్వరూపం ఒక్కటే అంటారు రమేష్. మనుసును రంజింప చేసేది చిత్రకళ అని, దీనిని దృశ్యకళ అని కూడా అంటారన్నారు. విద్యార్థులకు ఆయా పాఠ్యాంశాలలో విద్యాబోధనతో పాటు ప్రేక్షకులకు ఆహ్లాదాన్ని కలిగించే రీతిలో సామాజిక అంశాలతో కూడిన చిత్రాలపై తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిలోని సృజనాత్మకత వెలికితీయడంతో పాటు భావి కళాకారులను తయారు చేయడానికి తనవంతు కృషి చేస్తున్నానన్నారు. చిత్రలేఖనం కళమాత్రమే కాకుండా జీవనోపాధికి సైతం దోహదపడుతుందని, విద్యార్థులు విద్యతో పాటు చిత్రలేఖనంపై మక్కువ పెంచుకుని నేర్చుకోవాలని రమేష్ మాస్టాఉ సూచించారు.



రమేష్, డ్రాయింగ్ మాస్టారు

సీఎం చేతుల మీదుగా పురస్కారం



వివిధ సామాజిక అంశాలు, సంప్రదాయాలు, పండుగలపై తన చిత్రాలద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిలోని సృజనాత్మకత వెలికితీసేందుకు కృషి చేస్తున్న రమేష్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2016 సంవత్సరానికి డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయుడు అవార్డు ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. అలాగే జిల్లా స్థాయిలో కూడా అనేక అవార్డులు అందుకున్న రమేష్ మాస్టారు వినాయక చవితిని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ ఆకృతులతో కూడిన గణపతి చిత్రాలను చిత్రీకరించి పండుగ ప్రాశస్త్యాన్ని వివరిస్తున్నారు. ఆయన గీసిన చిత్రాలలో మచ్చుకకు కొన్నింటిని సేకరించాం.


పూజా గణపతి


మృదంగ గణపతి


లంబోదరుడు


మూషికవాహనుడు

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు
ఎస్‌వీఎల్ విద్యార్థులు


జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులతో కరస్పాండెంట్ దుట్టా

అవనిగడ్డ : ఈ నెల 24 నుంచి 28 వరకు బెంగుళూరులో జరుగనున్న జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు స్థానిక ఎస్‌వీఎల్ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ నెల 20వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో కళాశాలకు చెందిన సిహెచ్.నవ్య, ఎన్.నందినిలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.వి.నాగేశ్వరరావు, పీడీ జి.శ్రీనివాస్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

విస్సన్నపేట విద్యార్థి


జాతీయస్థాయి త్రోబాల్‌క్రీడకు ఎంపికైన విద్యార్థి దుర్గారావుతో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు

విస్సన్న పేట: జాతీయస్థాయి త్రోబాల్‌కు విస్సన్నపేట జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం.వెంకటేశ్వరమ్మ తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 20వ తేదీన అండర్ -19 త్రోబాల్‌లో విస్సన్నపేట జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన స్వర్గం దుర్గారావు తన ప్రతిభను కనబర్చి ఎంపికయ్యారని తెలిపారు. గతంలో ఇదే పాఠశాల నుంచి త్రోబాల్ అండర్ -14 విభాగంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి స్వర్గం దుర్గారావును అతనికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.సుగుణరావును గతంలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రమేష్‌ను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ విద్యార్థి ఈనెల 23వ తేదీనుంచి 29వ తేదీవరకు బెంగుళూరులో జరిగే జాతీయస్థాయి త్రోబాత్‌లో పాల్గొని ఆడనున్నట్లు తెలిపారు.

అందాల కనువిందు

● పూలమొక్కలు, నీడనిచ్చే చెట్లు
● రాముడుపాలెం పుష్కరఘాట్‌కు పర్యాటక శోభ

చల్లపల్లి : మండలంలోని రాముడుపాలెం పుష్కరఘాట్ సరికొత్త అందాలను సంతరించుకుంది. కృష్ణా పుష్కరాలు పూర్తయిన తర్వాత ఘాట్‌కు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. రాము డుపాలెం ప్రస్తుతం పర్యాటక ప్రదేశంగా దర్శనమిస్తోంది. సొసైటీ మాజీ అధ్యక్షుడు కొర్రపాటి భాస్కరరావు, న్యాయవాది కొర్రపాటి వీరసింహుడు కృషితో రాముడుపాలెం పుష్కరఘాట్ సుందరంగా తయారైంది. గన్నేరు, సువర్ణ గన్నేరు, ఎంపోరియర్ తదితర పూలమొక్కలు, నీడనిచ్చే కదంబ మొక్కలను కడియం నుంచి తీసుకువచ్చి నాటించారు. సుమారు 200 మొక్కలను నాటించి సంరక్షణకు ప్రత్యేకంగా కూలీని ఏర్పాటు చేశారు. మొక్కలు ఏపుగా పెరగటంతో పుష్కరఘాట్ ప్రాంతం పచ్చదనం..పుష్పసోయగంతో అలరారుతూ ఆహ్లాదకరంగా మారింది. కృష్ణానదిలో రాముడుపాలెం పుష్కరఘాట్ వద్ద ఎప్పుడూ నీరు ఉంటూనే ఉంటుంది. కరకట్టపై వాహనాల రాకపోకలు ఎక్కువైన తరుణంలో ప్రయాణికులు కొద్దిసేపు సేద తీరుతున్నారు. వచ్చే దసరాకు మళ్లీ మొక్కలు నాటి మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని భాస్కరరావు తెలిపారు.


గన్నేరు, సువర్ణ గన్నేరు పుష్పసోయగం...


రాముడుపాలెం పుష్కరఘాట్ మార్గం


నీడనిచ్చే కదంబ తదితర మొక్కలు

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాథం
రామరాజు	: టాయ్‌లెట్



నరసింహనగర్‌లో అపార్టుమెంట్

అపార్టుమెంట్లకు ఆదరణ

బందరులో విస్తరిస్తున్న అపార్టుమెంట్ కల్చర్ ● ప్లాట్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్న ఉన్నత, మధ్య తరగతి ప్రజలు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో అపార్టుమెంట్ కల్చర్ రోజురోజుకీ పెరుగుతోంది. వివిధ ప్రాంతాల్లో అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారు. ఉన్నత, మధ్యతరగతి ప్రజల ఆదరణతో అపార్టుమెంట్లకు డిమాండ్ పెరుగుతోంది. స్థలం కొనడం ఒక ఎత్తయితే, ఇల్లు కట్టించడం మరొక ఎత్తు. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్న సామెత అక్షర సత్యం. పెరిగిన ఐరన్, సిమెంట్ ధరలకు తోడు, సొంతంగా ఇళ్లు కట్టుకునేందుకు సమయం లేక, కష్టనష్టాలు భరించలేక అపార్టుమెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు బ్యాంకులు హౌస్‌లోన్లు ఇస్తుండటం, ఎల్ఐసీ, సహకార సంఘాల వంటివి ఇళ్లు కొనుక్కునే వారికి రుణాలు ఇస్తుండటంతో అపార్టుమెంట్లలో ప్లాట్లు కొనుక్కునేందుకు ఉద్యోగులు ముందుకు వస్తున్నారు. బిల్డర్లు కూడా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు సాయం అందిస్తున్నారు. పలు చోట్ల అపార్టుమెంట్లలో కల్పిస్తున్న సౌకర్యాలు కూడా ఆకర్షిస్తున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే జనరేటర్ ఏర్పాటు, బ్యాటరీలు, సోలార్‌ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నారు. బందరు అభివృద్ధి చెందుతుండటం, పోర్టు నిర్మాణం కానున్న నేపథ్యంలో ఇప్పటికే డబుల్ రూమ్ ప్లాట్ రూ.30 నుంచి 40 లక్షలు పలుకుతోంది.

అపార్టుమెంట్ కమిటీలు

అపార్టుమెంట్లలోని సమస్యలు అన్నీ ఉమ్మడి సమస్యలే. డ్రైనేజీ, తాగునీరు, లిఫ్ట్ సమస్యలు తలెత్తుతాయి. వీటిని పరిష్కరించుకునేందుకు పలు అపార్టుమెంట్లలో అభివృద్ధి కమిటీలు ఏర్పడ్డాయి. ఈడేపల్లి, భాస్కరపురం, బ్రహ్మపురం, బైపాస్‌రోడ్డు, గాంధీనగర్, నరసింహనగర్, రాజుపేట, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో అపార్టుమెంట్లు 50 వరకు ఉన్నాయి. కాగా ప్రభుత్వం కూడా శారదానగర్‌లో పేదలకు అపార్టుమెంట్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది.

పండుగలు, పబ్బాలు

అపార్టుమెంట్ కల్చర్‌లో ఇటీవల మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు ఒకరితో ఒకరు మాట్లాడుకోని పరిస్థితి ఉండేది. ఇప్పుడు పండుగలు, పబ్బాలు అందరూ కలిసి చేసుకుంటున్నారు. శుభకార్యాలు, విందు సమావేశాలు వంటి వాటితో అపార్టుమెంట్‌లోని కుటుంబాలు ఒకచోట చేరి సందడి చేస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలు వంటివి సామూహికంగా నిర్వహిస్తున్నారు.



లక్ష్మీటాకీసు సెంటర్‌లోని ఎస్‌బీఐ ఎదురుగా, గాంధీనగర్‌లో అపార్టుమెంట్లు



కలెక్టరేట్ ఎదురుగా నిరసన తెలుపుతున్న గ్రామీణ డాక్ సేవకులు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

గ్రామీణ డాక్ సేవకుల డిమాండ్

మచిలీపట్నం-రూరల్: గ్రామీణ డాక్ సేవకులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ మచిలీపట్నం అధ్యక్షుడు వినోద్‌రావు కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ డాక్ సేవకులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడుతూ, గ్రామీణ డాక్ సేవకులు దేశ వ్యాప్తంగా తమ న్యాయమైన హక్కుల సాధనకు ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు. ఏడో వేతన సంఘం వెంటనే అమలు చేసి, జీడీఎస్‌లకు ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఆర్.ప్రకాశ్, ఎస్.రమేష్, బి.రామకృష్ణ, పి.రత్నాకరరావు, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, బాపిరాజు, నరసింహారావు, అజీజ్, మహలక్ష్మి, సుశీలకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మచిలీపట్నం-రూరల్: పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్‌టీఆర్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ ఆదేశించారు. సోమవారం ఎమ్డీవో కార్యాలయంలో జరిగిన మీ కోసంలో ఆయన మాట్లాడారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో అధికారులు గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, వీధి దీపాలు, పరిశుభ్రత కోసం స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని తెలిపారు. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికాని గ్రామాల్లో త్వరితగతిన నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పంటకుంటలు మరిన్ని ఏర్పాటు చేసేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నారదముని, కార్యదర్శులు, ఏఈలు, వెలుగు అధికారులు పాల్గొన్నారు.

పంచదార, కిరోసిన్ సరఫరా చేయాలి

మచిలీపట్నం-టౌన్: చౌకడిపోల ద్వారా కిరోసిన్, పంచదార, నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని కలెక్టరేట్ వద్ద స్త్రీ విముక్తి సంఘటన జిల్లా ఉపాధ్యక్షురాలు పామర్తి అంజమ్మ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ (న్యూ) నాయకులు ముచ్చు సుధాకర్ మాట్లాడుతూ, ఆహార సబ్సిడీ పొందుతున్న పేదలకు బ్యాంకు ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే ఆలోచనకు స్వస్తి పలకాలన్నారు. నూతన మద్యం పాలసీ వల్ల మద్యం షాపులు ఎక్కడ పడితే అక్కడ వెలిశాయని, పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలన్నారు. ఈ ధర్నాలో గంజాల కుమారి, రాణి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరల మేరకు నిధులు ఇవ్వాలి

జేసీకి వంట ఏజెన్సీల వినతి

మచిలీపట్నం-రూరల్: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మిడ్ డే మీల్స్ ఏజెన్సీలకు నిధులు విడుదల చేయాలని జేసీ గంధం చంద్రుడుకు బందరు మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల సంఘ నాయకురాలు గరికపాటి సత్యవతి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న సొమ్ములో కోడిగుడ్ల సరఫరాకు కోతపెట్టి ఇస్తామంటున్నారని, అలా చేస్తే నష్టపోతామన్నారు.

అన్ని పాఠశాలలకు కోడిగుడ్లు ఒకే ఏజెన్సీ ద్వారా సరఫరా చేస్తామంటున్నారని, విద్యార్థికి ఇస్తున్న రూ.6.48 పైసల్లో రూ.2.35 పైసలు కోడిగుడ్డుకు కోత విధిస్తే మిగిలేది రూ.4.13 పైసలేనని అన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మిడ్‌డే మీల్స్ ఏజెన్సీలకు ఇచ్చే సొమ్మును పెంచాలని కోరారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

మచిలీపట్నం-రూరల్: బందరు మండలంలోని క్యాంప్‌బెల్‌పేట్ ఎస్టీ కాలనీలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, భోజనానికి ప్లేట్లు తదితర వస్తువులను క్రాసా సంస్థ పంపిణీ చేసింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు సుబ్రమణ్యం మాట్లాడుతూ, పేద విద్యార్థులు దాతలు చేస్తున్న సహాయాన్ని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకుని ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. 30 మంది విద్యార్థులకు ఈ వస్తువులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్రాసా సంస్థ డైరెక్టర్ టి.ఏసుపాదం, సిబ్బంది, ఎండి.సనావుల్లా, కె.సుధారాణి, టీచర్ ఆశాజ్యోతి, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఏ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు

పార్టు టైం ఇన్‌స్ట్రక్టర్ల ధర్నా

మచిలీపట్నం-టౌన్: వేతనాల బకాయిలు చెల్లించాలంటూ సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం వద్ద సోమవారం పార్టు టైం కాంట్రాక్టు ఇన్‌స్ట్రక్టర్లు ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.ఎన్.దేవేంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో సంఘ నాయకులు మల్లికార్జునరావు, పద్మావతి, కె.శ్రీనివాసరావు, ఎం.కోటేశ్వరరావు, సీతారామయ్య, సుజాత, సీతమ్మ, శ్రీదేవి, దుర్గాప్రసాద్, శేషుబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, కనీస వేతనంగా 20 వేలు చెల్లించాలని నాయకులు కోరారు.

మట్టి వినాయకుని పూజించండి

మచిలీపట్నం-టౌన్: మట్టి వినాయకుని పూజిస్తూ పర్యావరణాన్ని రక్షించాలని జవ్వారుపేట వెంకటేశ్వర ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు హెచ్‌ఎం ఎం.ఎస్.నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్రకు, ట్రాఫిక్ డీఎస్పీ ఖాన్‌కు విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలు అందజేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

సాగునీరు ఇప్పించండి

మచిలీపట్నం-రూరల్: బందరు మండలంలోని చిన్నాపురం, సింహాచలం తదితర ప్రాంతాలకు సాగునీరు ఇప్పించాలని జేసీ గంధం చంద్రుడుకు ఆయా గ్రామాల నాయకులు, రైతులు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. చిన్నాపురానికి నీరు వచ్చే పంటబోదెలను పూడ్చివేశారని జన్ను రాఘవరావు, రాంబాబు, పుట్టి మహాలక్ష్మి, జె.మాధవరావు, తదితరులు ఫిర్యాదు చేశారు. కాలవ చివర భూముల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు.

బందరు ఉద్యోగులకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ పెంపు

మచిలీపట్నం-టౌన్: జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ పెంచేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఆమోదించారని తూర్పు కృష్ణా ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు ఉల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి దారపు శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఈడేపల్లిలో జరిగిన సమావేశంలో ఉల్లికృష్ణ మాట్లాడుతూ, బందరుతో పాటు శ్రీకాకుళం, చిత్తూరు జిల్లా ప్రధాన కేంద్రాల్లో 20 శాతం హెచ్‌ఆర్‌ఏ పెంచేందుకు అంగీకరించారన్నారు. ఈ సందర్భంగా ఎన్జీవోల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డికి సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.


శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న న్యాయవాది లంకిశెట్టి బాలాజీ

ముగిసిన ఉపాధి శిక్షణా తరగతులు

మచిలీపట్నం-టౌన్: నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెల్‌ఫోన్ రిపేరింగ్, సర్వీసింగ్ శిక్షణా తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా శిక్షణ పొందిన యువతీ యువకులకు బాలాజీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, ఏసురత్నం, రాంబాబు, కిషోర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

మచిలీపట్నం-టౌన్: వేతనాలు పెంచాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మంగళవారం పట్టణంలోని బ్యాంకు ఉద్యోగులు ఒక రోజు సమ్మె నిర్వహించనున్నారు. స్టేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంకుతో సహా వివిధ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారు. గత వారం 12, 13, 14, 15 తేదీల్లో బ్యాంకులకు సెలవు దినాలు కావడంతో లావాదేవీలు జరగలేదు. కాగా, ఈనెల 25, 26, 27 తేదీల్లో సెలవులు రానున్నాయి. అందువల్ల ఖాతాదారులు ఇబ్బందులు పడక తప్పదు.

తెలుగు వారి హరికథకు ప్రత్యేకత

మచిలీపట్నం-కల్చరల్: తెలుగు వారి హరికథకు ఒక ప్రత్యేకత ఉందని జిల్లా రచయితలసంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఈడేపల్లి ఆంజనేయ స్వామి వారి దేవాలయ కళా మండపంలో ఆదిభొట్ల నారాయణదాసు ఆరాధనోత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను గుత్తికొండ సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు పుల్లారావు, పి.వెంకటేశ్వరరావు, దత్తాత్రేయ శర్మ, రాధికారాణి తదితరులు మాట్లాడారు. మడమల రాంబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆనందదాసు కృష్ణమూర్తి హరికథాగానం చేశారు.

పారిశుధ్య పనులపై శ్రద్ధ వహించాలి

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో పారిశుధ్య పనులపై శ్రద్ధ వహించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ సూచించారు. చైర్మన్ చాంబర్‌లో సోమవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో చైర్మన్ బాబా ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న సీజన్లను దృషిలో ఉంచుకుని ప్రజలకు విషజ్వరాలు సోకకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెత్తను కాల్వల్లో వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకో వచ్చన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భానువరప్రసాద్, రఘు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్

మట్టి వినాయకులను పూజించాలి



మట్టి వినాయక ప్రతిమలను పూజిస్తూ వాతావరణాన్ని పరిరక్షించాలని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మట్టి వినాయక ప్రతిమల ఆవశ్యకతపై ఆయన మాట్లాడారు. ప్లాస్టరాఫ్ పారిస్ విగ్రహాల వల్ల వాతావరణ కాలుష్యం సంభవిస్తుందన్నారు. రూరల్ సీఐ నవీన్‌మూర్తి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయక ప్రతిమను జిల్లా ఎస్పీకి రిసెప్షనిస్టు లక్ష్మి అందజేశారు **- మచిలీ పట్నం టౌన్**

ఆకట్టుకున్న కళాజాతాలు

మచిలీపట్నం-టౌన్: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని రుస్తుంబాదా మునిసిపల్ హైస్కూల్‌లో కళాకారులు మట్టి గణపతులపై నిర్వహించిన కళాజాతా అందరినీ ఆకట్టుకుంది. విభూతి కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళాజాతాలో కళాకారులు మట్టి వినాయక ప్రతిమలు పూజించాలంటూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో లోవరాజు, చిరంజీవి, జయశంకర్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బంటుమిల్లి: మండలంలోని పెదతుమ్మిడి పంచాయతీ పరిధిలో పెనుమాలగూడెం వంతెన వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బంటుమిల్లి పోలీసుల కథనం ప్రకారం, గుడ్లవల్లేరు మండలం కూరాడ గ్రామానికి చెందిన మేకల బాలాజీ (48) పెందుర్రు గ్రామంలో గల వ్యవసాయ పనుల నిమిత్తం ఆదివారం వచ్చి రాత్రికి మోటారు సైకిల్‌పై తిరుగు ప్రయాణం అయ్యాడు. అర్ధరాత్రి సమయంలో పెనుమాలగూడెం వంతెన వద్ద రోడ్డుపై గోతుల కారణంగా వాహనం అదుపుతప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పంచనామా నిర్వహించి ఎస్సై దుర్గామహేశ్వరరావు కేసు నమోదు చేశారు.


మృతిచెందిన మేకల బాలాజీ

చోరీల నివారణకు సీసీ కెమెరాలు దోహదం

బంటుమిల్లి: శాంతిభద్రతలు కాపాడి, దొంగతనాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని సీఐ మూర్తి పేర్కొన్నారు. మండల కేంద్రమైన బంటుమిల్లిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక సాయంతో 11 కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మూర్తి మాట్లాడుతూ, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాలకు బంటుమిల్లి అనుసంధానమై ఉందని, వివిధ జిల్లాల్లో దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారికి బంటుమిల్లి జాతీయ రహదారి ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. దాదాపు రెండు లక్షల రూపాయల వ్యయంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు సహకారం అందించడం వల్ల నాగేశ్వరరావుపేట సెంటర్, ఆంధ్రాబ్యాంకు, నటరాజ్ థియేటర్, గాంధీబొమ్మ సెంటర్, లక్ష్మీపురం సెంటర్ వంటి పలు కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పోలీసు వారు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నట్టుగా ఆయన తెలిపారు. పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రముఖ వ్యాపారులు యిల్లూరి లీలాకృష్ణ, గుప్తా, కంతేటి వెంకట్రావు, కొల్లా శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఎస్సై దుర్గామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


వ్యాపారులతో సమావేశమైన సీఐ మూర్తి

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు సిద్దాని నాగహిమ నందిని, లీలా ప్రసాద్ ల వారి తండ్రి గారైన సిద్దాని కోట ఉమామహేష్ మరో 4 గురిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తుల పంపకంపై కృష్ణాజిల్లా 10వ అదనపు జిల్లా కోర్టులో దావా దాఖలు చేశారు. సదరు దావాలో IA. 413/17 in OS. 51/17 లో పరోక్షపు యింజక్షన్ ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున సదరు ఈ దిగువ షెడ్యూలు ఆస్తులపై ఎటువంటి క్రయ, విక్రయాలు, అగ్రిమెంట్లు, తనఖాలు, ఇష్తులు అవి చట్ట ప్రకారం చెల్లనేరవని యిందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు : ఐటం-1 : కృష్ణాజిల్లా, బందరు సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, బందరు మున్సిపాలిటిలోని భాస్కరపురం ఆర్.ఎస్.నెం. 340, ప్లాటు నెం. 43, డోర్ నెం. 21/453/1లో 786.66 చ.గజాలలో ఆర్.సి.సి. బిల్డింగ్‌కు హద్దులు. తూర్పు: చందన నాంచారయ్య ఆస్తి, దక్షిణం: బజారు, పడమర: నిడుమోలు రాఘవరావు ఆస్తి, ఉత్తరం: ఐటం నెం.2, దావా దాఖలా షెడ్యూలు ఆస్తి.
షెడ్యూలు-2 : కృష్ణాజిల్లా, బందరు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా బందరు మున్సిపాలిటీలో భాస్కరపురం, ఆర్.ఎస్.నెం. 340, ప్లాట్ నెం. 44, డోర్ నెం. 21/470లో గల 786.66 చ. గజాలలో ఆర్.సి.సి. బిల్డింగుకు హద్దులు. తూర్పు: వల్లభపురపు సుంధర విఠల్ ఆస్తి, దక్షిణం: మొదటి ఐటం దావా దఖలు ఆస్తి, పడమర: ఉండ్రకొండ స్వర్ణశ్రీ ఆస్తి, ఉత్తరం: బజారు.
డి. మేరికుమారి, అడ్వకేట్, గుంటూరు
భోగిరెడ్డి వెంకన్నబాబు, అడ్వకేటు, మచిలీపట్నం
మచిలీపట్నం, ది. 21-08-2017

బహిరంగ ప్రకటన


నా క్లయింటు అయిన బందరు మండలం క్యాంప్‌బెల్‌పేట నివాసి **బలగం చిరంజీవి** S/o **పాండు** ఆదేశాల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్డ్ ఆస్తిని **యం.సుబ్బారాయశర్మ, స్వరాజ్యలక్ష్మీల** కుమార్తెలయిన **యస్.గాయత్రిదేవి, కె.విజయభారతి, పి.వి. రమాదేవి, సిహెచ్. విజయలక్ష్మీలకు** వారి తల్లి నుండి రిజిస్ట్రార్ వీలునామా ద్వారా సంక్రమించిన ఆస్తిని అమ్మకం పెట్టగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు సంసిద్ధుడై ఉన్నాడు. షెడ్యూలు ఆస్తి విషయంలో ఎవ్వరికి, ఎట్టి అభ్యంతరములు హక్కులు ఉన్నయెడల ఈ రోజు నుండి 10 రోజులలోపు తెలియజేయగలరు. అటు పిమ్మట సదరు ఆస్తి నిర్వివాదమైన ఆస్తిగా భావించి నా క్లయింటు కొనుగోలు చేయగలడు. గడువు మీరిన పిదప ఉత్పన్నమైన అభ్యంతరములు నా క్లయింటును బద్ధుడను చేయజాలవని ఇందుమూలంగా తెలియజేయుచున్నాము.
షెడ్యూలు ఆస్తి వివరములు: కృష్ణాజిల్లా, మచిలీపట్నం, సబ్‌రిజిస్ట్రారు వారి పరిధిలోగల చిలకలపూడి R.S. No: 31/5, Plot No: 52 నందుగల ఖాళీ నివేశన స్థలంలో 262 చ॥గ॥లకు హద్దులు: **ఉత్తరం:** లే అవుట్ రోడ్, **దక్షిణం:** చిలంకుర్తి సుబ్బారావు గారి స్థలం, **తూర్పు:** ప్లాట్ నెం.51, **పడమర:** ప్లాట్ నెం.53.
పై హద్దుల మధ్య ఖాళీస్థలం: **262** చ॥గజములు.
బలగం చిరంజీవి, సెల్:9866411342
V.J.M. Lohiya (జితేంద్ర), న్యాయవాది మచిలీపట్నం. సెల్: **98669 11278**

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఏసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని --------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు --------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω
30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఎ) వోల్టా ఘటం బి) అనార్ధ ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ఠ నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) w = iRt బి) $w = i^2$ R/t
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) p = vi బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన -------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు-------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డీఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జులై 1 నాటికి 40 ఏళ్ల మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - క్యాన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన '**పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్**'కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్&ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: పస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జీఆర్‌ఇ/ సిఎస్‌ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

గూడూరులో పశు వైద్య శిబిరం నేడు

గూడూరు: మండల కేంద్రం గూడూరులో మంగళవారం మెగా పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి కొనకళ్ల బాబూరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పశువైద్యశాలలో ఉదయం 8 గంటలకు వైద్యశిబిరం ప్రారంభమవుతుందన్నారు. అనారోగ్యానికి గురైన పశువులకు రైతులు వైద్యపరీక్షలు చేయించుకుని మందులు పొందాలని ఆయన కోరారు. పశువులకు చూడు పరీక్షలు, నట్టల వ్యాధి, గురక వ్యాధి తదితర రుగ్మతలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇస్తామని పేర్కొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

గూడూరు: పంచాయతీ స్థలాల్లో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎనికేపాలెం సర్పంచ్ జల్లుల కృష్ణకుమారి పేర్కొన్నారు. మండలంలోని ఎనికేపాలెం పంచాయతీలో అంతర్గత రహదారుల్లో ఆక్రమణలకు గురైన ప్రాంతాలను సోమవారం ఆమె పరిశీలించి పంచాయతీ స్థలాల్లో నిర్మించిన గోడలు, మెట్లను తొలగించాల్సిందిగా ఇంటి యజమానులకు సూచించారు. కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, వార్డు సభ్యుడు వేమూరి స్వామినాయుడు తో కలిసి గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ పథకంలో నిర్మితమవుతున్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి రూ.23 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో అధ్వానంగా ఉన్న ఐదు అంతర్గత రోడ్లలో సీసీ రోడ్లు నిర్మించడానికి పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


ఎనికేపాలెంలో రోడ్డు ఆక్రమణలను పరిశీలిస్తున్న సర్పంచ్ కృష్ణకుమారి, కార్యదర్శి, వార్డు సభ్యులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

● 520 మంది హాజరు ● రూ.4.48 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం


అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న చైర్మన్ బండారు, అధికారులు

పెడన: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాల కోసం మొత్తం 520 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం 55 మంది, ఎస్సీ రుణాల కోసం 47 మంది, బీసీ రుణాల కోసం 148 మంది, మైనార్టీ రుణాల కోసం 183 మంది, కాపు రుణాల కోసం 87 మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.4.48 కోట్ల రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంటర్వ్యూల ద్వారా 209 మందిని ఎంపిక చేస్తారు. వీరిలో 43 మందికి ఆంధ్రాబ్యాంకు, 45 మందికి స్టేట్ బ్యాంకు, 36 మందికి ఎస్‌బీహెచ్, 35 మందికి కేడీసీసీ బ్యాంక్, 46 మందికి బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సబ్సిడీ రుణాలు అందజేస్తాయి. కార్యక్రమంలో చైర్మన్ బండారు ఆనందప్రసాద్, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అబ్దుల్ కలాం, స్టేట్ బ్యాంకు మేనేజరు శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నుంచి డబ్బులు ఇప్పించండి

● మీ కోసం కార్యక్రమంలో అర్జీ

బంటుమిల్లి: మండలంలోని అర్తమూరు గ్రామంలో కానిస్టేబుల్ వీరగాని దుర్గాప్రసాద్ బిల్డింగ్ నిర్మాణం తాలూకా రావాల్సిన రూ.60 వేలు, తాపీ సామాన్లు ఇప్పించాల్సిందిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో సోమవారం మీ కోసంలో అర్జీ అందజేశారు. కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ ఇంటి నిర్మాణ పనులను తాపీ మేస్త్రీ యలవర్తి వెంకటేశ్వరరావు రూ.2.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. నిర్మాణం పూర్తయినప్పటికీ రెండో విడతగా రావాల్సిన రూ.60 వేలు ఇవ్వకపోగా మేస్త్రీ వెంకటేశ్వరరావును, తాపీ వర్కర్లను గెంటేసినట్టు అర్జీలో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలంటూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మాజేటి శివశ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అజయ్‌ఘోష్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మోహనరావు, తాపీవర్కర్లు అర్జీ సమర్పించారు.

పెడన రూరల్‌లో స్థానిక మండల పరిషత్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ఐదు అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో కేవీ రామకృష్ణ తెలిపారు. పింఛన్ల కోసం నాలుగు, రేషన్‌కార్డుకు ఒక దరఖాస్తు అందాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, ఏవో జోగేంద్రప్రసాద్, ఏఈ ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగరత్నం, జహీదాబేగం, ఏపీఎం విజయలక్ష్మి, మోహనరావు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'కి విద్యుత్ సరఫరా నిలిపివేత

పెడన రూరల్: మండలంలోని నందమూరు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం విద్యుత్‌శాఖ సిబ్బంది సరఫరా నిలిపివేసి మీటరు తీసుకెళ్లారు. విద్యుత్ లైను ఏర్పాటు చేసి ఎనిమిది నెలలు కాగా, ఇప్పటి వరకు పంచాయతీ బిల్లులు చెల్లించలేదు. రూ.2082 బకాయిలు ఉన్నట్లు విద్యుత్ సిబ్బంది తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్ సరఫరాకు రూ.6 వేలు మండలపరిషత్ కార్యాలయం నుంచి అందాయని, ప్రతి నెలా పంచాయతీ బిల్లులు చెల్లిస్తుందని అధికారులు చెప్పినట్లు అంగన్‌వాడీ వర్కర్ లక్ష్మీకాంతం తెలిపారు. మీటరు తొలగించినట్లు ఎంపీడీవో కేవీ రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జహీదాబేగంకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకాలు

గూడూరు: మండల పరిధిలోని శివాలయాల్లో సోమవారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. పరమేశ్వరునికి ప్రీతికరమైన సోమవారం, అమావాస్య, సూర్యగ్రహణం ఒకే రోజు రావడంతో అభిషేకం నిర్వహిస్తే శుభప్రదమని పండితులు సూచించారు. ఈ మేరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. గూడూరులో వేంచేసిన రామలింగేశ్వరస్వామి దేవాలయం ఉదయం 5 గంటల నుంచి స్నపన, నిత్యార్చన, గణపతిపూజ, వాస్తుపూజ నిర్వహించారు. కంకటావ కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, మల్లవోలు, తరకటూరు, ముక్కొల్లు, మద్దిపట్ల, పోలవరం గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

కృత్తివెన్నులో మండల పరిధిలోని ఆలయాలు సోమవారం భక్తులతో కిక్కిరిశాయి. అమావాస్య, సూర్యగ్రహణం, శ్రావణమాసం చివరి రోజు, సోమవారం అన్ని ఒకే రోజు రావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. కృత్తివెన్ను శ్రీదుర్గ పార్వతీ సమేత నాగేశ్వరస్వామి ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు పూజకార్యక్రమాలు జరిపారు.

మద్యం దుకాణాన్ని తొలగించాలి

పెడన: పెడన-గుడివాడ రోడ్డులోని వైన్‌షాపును తొలగించాలని కోరుతూ మాజీ వైస్ చైర్మన్ అతావుర్ రహమాన్ సోమవారం ఆర్డీవో సాయిబాబుకు వినతిపత్రం సమర్పించారు. వైన్‌షాపు సమీపంలో ముస్లింలు ప్రార్థనలు చేసుకునే రెండు ఈద్గాలు ఉన్నాయన్నారు. ఈద్గాలలో రంజాన్, బక్రీదు పండుగల సమయంలో ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. పవిత్రమైన ఈద్గాల వద్ద వైన్‌షాపు ఏర్పాటు చేయడంతో ముస్లింల మనోభావాలు దెబ్బతింటున్నాయని వాపోయారు. ఈద్గా సమీపంలో ఏర్పాటు చేసిన వైన్‌షాపు ను తొలగించాలని ఆయన ఆర్డీవోను కోరారు.


ఆర్డీవోకి వినతిపత్రం సమర్పిస్తున్న రహమాన్

నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి

గూడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మరుగుదొడ్ల నిర్మాణంపై టాటా ట్రస్టు ప్రతినిధులతో చర్చించారు. వ్యక్తిగతంగా మరుగుదొడ్లు నిర్మించుకోలేని పేద, మధ్యతరగతి ప్రజలకు టాటా సంస్థ మరుగుదొడ్లు నిర్మిస్తుందని ఎంపీపీ తెలిపారు. ఎన్ఆర్‌ఈజీఎస్ పథకంలో ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేలు ప్రభుత్వం అందజేస్తుందని, ఈ మొత్తాన్ని టాటా సంస్థకు చెల్లిస్తే వారే పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు నిర్మిస్తారన్నారు. ఎంపీడీవో పి.పద్మ మాట్లాడుతూ మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో ఇంకా 700 వరకు టాయిలెట్లు నిర్మించాల్సి ఉందన్నారు. మండలంలో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో టాటా సంస్థ ప్రతినిధి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.


టాటా సంస్థ ప్రతినిధితో మాట్లాడుతున్న ఎంపీడీవో పద్మ, ఎంపీటీసీ సభ్యుడు కాసగాని

విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించేందుకు సర్వే

పెడన: స్థానిక ఎమ్మార్సీ భవనంలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు సోమవారం టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శంకరనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం అంచనా పరీక్ష నిర్వహించనుందన్నారు. జాతీయ విద్యాపరిశోధన, శిక్షణ మండలి ఆధ్వర్యంలో అక్టోబరులో 3, 5, 8 తరగతుల విద్యార్థులకు జాతీయ సర్వే జరగనుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రాథమిక స్థాయిలో బోధించే ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన కాన్ఫరెన్సులో 85 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెలీకాన్ఫరెన్సు అనంతరం ఎంఈఓ మధ్యాహ్న భోజన పథకం, వనం-మనం, సెప్టెంబరు నుంచి జరగనున్న స్వేచ్ఛ విద్యాలయ పక్షోత్సవాలు, ఎస్ఎంసీ సమావేశాలపై సమీక్ష నిర్వహించారు.

8 వేల మొక్కలు పంపిణీ

పెడన రూరల్: మండల పరిధిలోని పలు గ్రామాల రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ఎనిమిది వేల మొక్కలు పంపిణీ చేసినట్లు వెలుగు ఏపీఎం ఎం.విజయలక్ష్మి తెలిపారు. ప్రతి గ్రామంలో కిలోమీటరు దూరం వరకు రోడ్డుకిరువైపులా ఫలసాయం, నీడనిచ్చే చెట్లు నాటుతున్నామని తెలిపారు. మొక్కలను కడియం నుంచి తెప్పించామన్నారు. మరో వెయ్యి మొక్కలు త్వరలో వస్తాయన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

గూడూరు: మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు త్రినాథరావు విజ్ఞప్తి చేశారు. జాతీయరహదారిని నాలుగులైన్లుగా విస్తరిస్తున్న నేపథ్యంలో మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు కారణంగా ప్రయాణికులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారన్నారు. సమీపంలోకి వచ్చేంత వరకు స్పీడు బ్రేకర్లను గుర్తించలేకపోతున్నారన్నారు. హైవే, రెవెన్యూ, రోడ్డు నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్పందించి స్పీడ్ బ్రేకర్ల వద్ద రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీకాంతంకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

మైకుల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

పెడన: వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులు మైక్‌లు ఏర్పాటు చేసుకోడానికి అనుమతులు తీసుకోవాలని ఎస్సై గణేష్‌కుమార్ తెలిపారు. అనుమతి లేకుండా చవితి పందిళ్లు, నిమజ్జనం ఊరేగింపుల్లో మైక్ వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల నిర్వాహకులు బందరు డీఎస్పీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు.

ముస్తాబవుతున్న పందిళ్లు

కృత్తివెన్ను: వినాయక చవితి ఉత్సవాలకు మండలంలోని పలు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఉత్సవాలను పురస్కరించుకుని పలు ఆలయాలను రంగులతో తీర్చిదిద్దుతున్నారు. ఆలయాల ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి, ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. కృత్తివెన్ను, మునిపెడ గ్రామాల్లోని వినాయకుని ఆలయాలతో పాటు మిగిలిన గ్రామాల్లోని పలు ఆలయాల వద్ద వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలతో పాటు పలు గ్రామాల ప్రధాన సెంటర్లలో ఉత్సవాలు జరిపేందుకు పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు.

మండల సమావేశం రేపు

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో కె జ్యోతి సోమవారం తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోయిన కనకదుర్గ అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా రావాలన్నారు.

సమావేశానికి అధికారులు హాజరుకాని విషయం ఆయా శాఖల ఉన్నతాధికారులకు తెలియజేస్తామని,, మండల పరిషత్ సమావేశానికి అన్ని శాఖల అధికారులూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరుతున్నట్టు ఆమె పేర్కొన్నారు.



జనార్దనపురం వద్ద ఎం.ఎన్.కె. రహదారిపై ఉన్న గోతులను పూడ్చుతున్న కూలీలు

ఎంఎన్‌కె రహదారిపై గోతులు పూడ్చివేత

నందివాడ: గ్రామస్థుల ఆందోళన దెబ్బకు అధికారులు దిగి వచ్చారు. యుద్ధప్రాతిపదికన ఎం.ఎన్.కె. రహదారిపై ఉన్న గోతులను పూడ్చే పనులను చేపట్టారు. జనార్దనపురం వద్ద ఎం.ఎన్.కె. రహదారిపై పడిన గోతులను పూడ్చాలని, లేకపోతే రోడ్లపై ఆందోళన చేస్తామని గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆందోళన చేసిన విషయం విదితమే. గ్రామస్థుల నిరసనకు అధికారులు దిగి వచ్చారు. రోడ్డుపై పడిన గోతులను పూడ్చే పనులు చేపట్టారు. గుడివాడ నుంచి తీసుకువచ్చిన ఇసుక, రాళ్లతో పూడ్పించారు. తారువేశారు. ఎట్టకేలకు గోతులను పూడ్చడంతో గ్రామస్థులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. గోతులు పూడ్చేలా కృషి చేసిన కుమార్‌రెడ్డికి అధికారులకు గ్రామస్థులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె. జ్యోతి

గుడివాడ రూరల్: అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిళ్లపాడు గ్రామం నుంచి ఒక వ్యక్తి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలపై ప్రత్యేకాధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగు సూచనలు చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ గ్రామాలలో, పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. శ్రీలక్ష్మి, ఈవోపీఆర్డీ శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ మేళాకు విశేష స్పందన

గుడివాడ టౌన్: రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని రవాణా శాఖ ఉప కమిషనర్ ఆదేశాల మేరకు లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు స్థానిక ప్రాంతీయ రవాణా శాఖాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎల్.ఆర్. మేళాకు విశేష స్పందన లభించింది. లైసెన్స్‌ల కోసం ఆటో కార్మికులు బారులు తీరి అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్టీవో సురేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ పొందేందుకు ఓ సంవత్సరం ఆటో నడిపిన అనుభవం ఉండాలన్నారు. 20 సంవత్సరాల వయస్సు నిండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. ఉత్తీర్ణత ధ్రువపత్రం అందుబాటులో లేకపోయినా అభ్యర్థులు స్వయం ధ్రువీకరణ పత్రం దాఖలు చేసుకునే వెసులుబాటు కల్పించినట్టు చెప్పారు.

గుడివాడలో 'సీజనల్' స్పెషల్ డ్రైవ్

మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

గుడివాడ టౌన్: వర్షాల కారణంగా పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య మేస్త్రీలు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగుదలకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రతి ఇంటిబయట చెత్త వేయకుండా చూడాలని, మెప్మా సిబ్బంది కూడా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి డ్రెయిన్ శుభ్రం చేయాలన్నారు. ప్రతిరోజు మూడు వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, అధికారులు కూడా ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రెయిన్‌లలో స్ప్రేయింగ్, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ చల్లాలన్నారు. చెత్త తొలగించిన వెంటనే ఆ ప్రదేశంలో బ్లీచింగ్ చల్లాలని చెప్పారు. ప్రతి ఆదివారం జరిగే హ్యాపీ సండేలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొనాలన్నారు. పట్టణంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యత కూడా వారే తీసుకునే విధంగా మెప్మా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రతివార్డులో నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, సుమారు 5 వేల వరకు ట్రీగార్డ్‌లు రానున్నాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆయా వార్డులో ప్రజలకు మెప్మా, శానిటేషన్ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ కమిషనర్ గోపాలరావు, పీవో ప్రియంవద, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్‌లో గుడ్లవల్లేరు సమస్యల ప్రస్తావన

గుడ్లవల్లేరు: టెలీకాన్ఫరెన్స్‌లో గుడ్లవల్లేరు మండలానికి సంబంధించి నాలుగు అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రస్తావించారు. మీకోసంలో వచ్చిన అర్జీలలో కౌతవరం గ్రామంలో అంగన్‌వాడీ భవనాలకు స్థలాలు అవసరంగా ఇటీవల పల్లె నిద్ర చేసిన అధికారులు గుర్తించారని, వాటిని మంజూరు చేసినట్టు టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రకటించారు. అలాగే కౌతవరంలో తాగునీటిని పరీక్షించాలని, ఈ పనిని వెంటనే చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుడ్లవల్లేరు గ్రామంలో ఎల్ఇడి వీధిలైట్ల కోసం తన వద్దకు వచ్చిన అర్జీని పరిశీలించి వాటి ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని మరో గ్రామంలో సీసీ రోడ్డును చంద్రన్నబాట నిధులతో నిర్మించాలని ఆదేశించారు. గుడ్లవల్లేరు పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉందన్న విషయంపై స్పందించి వెంటనే నియమించాలని వైద్యశాఖను ఆదేశించారు.

అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి అంజిబాబు

గుడివాడ టౌన్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడ రానున్నారని, 28వ తేదీన విమానాశ్రమంలో ఘనస్వాగతం పలికేందుకు కార్యకర్తలు, నాయకులు రావాలని రాష్ట్ర కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి అంజిబాబు కోరారు. స్థానిక జగన్నాథపురంలోని పట్టణ బీజేపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు. మూడురోజులపాటు అమిత్‌షా విజయవాడలో ఉండి పార్టీ కార్యకర్తలను, కిసాన్‌మోర్చ నాయకులను, రైతులను కలుసుకుంటారన్నారు. బూత్‌లను పరిశీలించి బూత్‌లెవల్ కమిటీల కార్యకర్తల స్థితిగతులను తెలుసుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా అమలు, ట్రాక్టర్ రుణాలు రైతులకు అందుతున్నాయా లేదా తెలుసుకుంటారన్నారు. కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు ఎన్.ఉపేంద్ర(నాని), గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు పద్మరాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆవుల యజమానులకు కౌన్సెలింగ్



ఆవుల యజమానులతో మాట్లాడుతున్న ఎస్సై శివప్రసాద్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో ఆవులను రోడ్లపైకి విచక్షణా రహితంగా వదిలేసిన ఆవుల యజమానులకు సోమవారం గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయంలో గుడ్లవల్లేరు ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. రోడ్లపై ఆవులను వదిలేయడం వల్ల అవి రోడ్డుకు అడ్డంగా పడుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడమే కాకుండా వాహనచోదకులకు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయన్నారు. రోడ్లపైకి ఆవులను వదిలేసే వారిపై కేసులు నమోదు చేస్తామని వారి ఆవులను బందెల దొడ్లోకి తోలతామని, వాటిని విడిపించుకోవాలంటే ఒక్కో ఆవుకు రూ. 500 లు జరిమానాగా చెల్లించుకోవాలన్నారు. సోమవారం పంచాయతీ సిబ్బంది రోడ్లపై పడుకొని ఉన్న ఆవులను బందెల దొడ్లోకు తెచ్చారు. వాటి యజమానులను పంచాయతీ కార్యాలయానికి పిలిపించి హెచ్చరించారు. మరోసారి ఇలాచేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సర్పంచ్ బి.వి. సుబ్బారావు చౌదరి, కార్యదర్శి జి.టి.వి. రమణ, గ్రామ పెద్దలు కొసరాజు వెంకటాద్రిచౌదరి, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

గుడ్లవల్లేరు: ఎం.పి.సి.పి.ఎస్. ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోరుతూ విజయవాడలో సెప్టెంబర్ 1న తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ హజరతయ్య పాఠశాల వరకు జరిగే మిలీనియం మార్చ్, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు లంకా నరేంద్ర ఉపాధ్యాయులను కోరారు. సోమవారం ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఝాన్సీ, నాగరాజు, శామ్యూల్, మైఖేల్‌బాబు, శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	14					కీరదోస	20
బెండ	18	క్యారెట్	46	దోస	10	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	49
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం : లై
భాస్కర్ 35 ఎంఎం : జయ జానకి నాయక
శ్రీరామ్ : ప్రతిక్షణం
శ్రీలక్ష్మి : ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ : గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ : ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) : డీజే
సింధూర(జి3) : ఆనందోబ్రహ్మ
బొమ్మరిల్లు 70 ఎంఎం : నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు : జయ జానకి నాయక

పీహెచ్‌సీని పీడిస్తున్న
సిబ్బంది కొరత

●పురిటిపాడు పీహెచ్‌సీలో తొమ్మిదేళ్లుగా భర్తీకాని ఏఎన్‌ఎం పోస్టు
●విన్నకోట పీహెచ్‌సీలో ఏఎన్‌ఎం పోస్టు ఖాళీ
●గుడ్లవల్లేరులో డాక్టర్ పోస్టుతో పాటు ఏఎన్‌ఎం, హెల్త్ విజిటర్, అటెండర్ పోస్టులు ఖాళీ
●వణికిస్తున్న సీజనల్ వ్యాధులు...ఆందోళనలో ప్రజలు

గుడ్లవల్లేరు: మండల ప్రధాన కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిబ్బంది కొరత ఏళ్ళు గడిచినా తీరడం లేదు. ఈ పీహెచ్‌సీ పరిధిలో ఆరు సబ్‌సెంటర్‌లు ఉండగా రెండు సబ్ సెంటర్‌లు ప్రధాన కేంద్రాలలో నియమించాల్సిన పోస్టులను భర్తీ చేయడం లేదు. ఇది ఇలా ఉంటే ఉన్న పోస్టుల్లో సిబ్బంది గత మార్చిలో బదిలీలలో కొందరు బయటకు వెళ్ళిపోయారు. నాలుగు నెలలు దాటినా వేరేవారిని నియమించలేదు. ఏఎన్ఎం పోస్టుల భర్తీపై అధికారులలో చిత్తశుద్ధి లోపిస్తోంది.

● గుడ్లవల్లేరు పీహెచ్‌సీకి సంబంధించి పురిటిపాడు సబ్‌సెంటర్‌లో ఇద్దరు ఏఎన్ఎంలు ఉంటారు. మొదటి ఏఎన్ఎం, రెండవ ఏఎన్ఎం రెండు పోస్టులకుగాను మొదటి పోస్టు ఖాళీ అయ్యి 9 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు భర్తీ చేయలేదు. ఉన్న రెండవ ఏఎన్ఎం ఒక్కరే ఈ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న పురిటిపాడు, చినగొన్నూరు, కట్వాని చెరువు, చింతలగుంట, తాడిచెర్ల, దగ్గుమిల్లి గ్రామాలకు సేవలు అందించాల్సి వస్తోంది. నిబంధనల ప్రకారమైతే ప్రతి 1500 మందికి ఒక ఏఎన్ఎం ఉండాలి. కానీ ఇక్కడ ఆరు గ్రామాల్లోని దాదాపు రూ. 6 వేల మందికి ఒక్కరే సేవలు అందించాల్సి వస్తోంది.

● అలానే విన్నకోట సబ్ సెంటర్‌లో రెండవ ఏఎన్ఎం పోస్టు భర్తీ కావడం లేదు. ఈ పోస్టు ఎస్టీ కోటాలో ఉంది. ఏళ్ళు గడుస్తున్నా ఈ పోస్టు భర్తీ చేయలేకపోతున్నారు. మొదటి ఏఎన్ఎం విన్నకోట, చంద్రాల, సింగలూరు, సుబ్బిచెరువు, జేమ్స్‌పేట గ్రామాల్లో విధులు నిర్వహించాల్సి వస్తోంది.

● మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో మొదటి ఏఎన్ ఎం పోస్టు మార్చిలో బదిలీలలో వెళ్ళిపోగా ఇక్కడ మరో ఏఎన్ఎంను నియమించలేదు. ఇక ఇక్కడ పనిచేస్తున్న హెల్త్ విజిటర్‌ని తూర్పుగోదావరి జిల్లా దేవిపట్నంకు డిప్యుటేషన్‌పై వేశారు. పర్మినెంట్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉంది. అటెండరు పోస్టు విషయానికొస్తే ఇక్కడ పనిచేస్తున్న అటెండర్‌ని ఏడు సంవత్సరాల క్రితం డిప్యుటేషన్‌పై మచిలీపట్నం డీఎంఅండ్‌హెచ్‌వో ఆఫీసుకు పంపారు. జీతం ఇక్కడ, విధులు అక్కడ. ఇటీవల బదిలీలలో ఆ పోస్టు కూడా ఖాళీ అయింది. అటెండర్‌ను కూడా నియమించడం లేదు. ఇక డాక్టర్ విషయానికొస్తే 24 గంటల రౌండ్ ది క్లాక్ ఆసుపత్రి ఇది. కానీ ఇక్కడ డాక్టర్ పోస్టు మాత్రం ఒక్కటే. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండే వైద్యశాలల్లో మాత్రం మూడేసి డాక్టర్ల పోస్టులు ఉంటున్నాయి. ఇక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా రాజకీయ నాయకులు సిఫార్సులతో లేడీ డాక్టర్‌ను డిప్యుటేషన్‌పై నియమించేలా కృషి చేశారు. ఆమె కూడా పీజీ చేసేందుకు వెళ్ళిపోయారు. పర్మినెంట్ డాక్టర్ పోస్టులో ఉన్న డాక్టర్ వెంకటేష్ ప్రమోషన్‌పై వెళ్ళిపోయారు. మళ్లీ వెంట్రప్రగడ నుంచి డాక్టర్‌ను డిప్యుటేషన్‌పై తీసుకువచ్చారు. రుబెల్లా వ్యాక్సిన్ డ్రైవ్ జరుగుతున్న నేపథ్యంలో ఆ డ్రైవ్ పూర్తయ్యే వరకు ఈ వైద్యురాలు ఇక్కడ విధుల్లో ఉంటారు. తరువాత డాక్టర్ పోస్టు ప్రశ్నార్థకమే. పర్మినెంట్ డాక్టర్ ఉంటే ఈ ఆసుపత్రిలో ఓపీ 150 నుంచి 200 ఉంటుంది. అంత ఫ్లోటింగ్ ఉన్న ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉండడం మాత్రం విచారకరం. అసలే సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఈ తరుణంలో అనుకోని విపత్తు ఏదైనా ఎదురైతే ఈ అరకొర సిబ్బందితో ఎలా ఎదుర్కొంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పీహెచ్‌సీలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని పలువురు కోరుతున్నారు.



ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి



చాపరాల రాజేశ్వరరావు,
గుడ్లవల్లేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్

మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోనే అవసరానికి సరిపడా సిబ్బంది లేకపోవడం శోచనీయం. ఉన్న సిబ్బందిపైనే పనిభారం పడుతోంది. ల్యాబ్ టెక్నీషియన్, హెల్త్ విజిటర్, అటెండర్ పోస్టులు ఎలా ఉన్నా ప్రథమంగా డాక్టర్ పోస్టు మాత్రం వెంటనే భర్తీ చేయకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.

ఉన్నతాధికారుల సూచనలు పాటించాలి

గుడివాడ రూరల్: ఉపాధ్యాయులు ఉన్నతాధికారులు చెప్పిన విషయాలను తప్పనిసరిగా ఆచరించాలని ఎంఈఓ గంటా చినవెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం లింగవరం, మోటూరు, చౌటపల్లి, గంగా దరపురం స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల్లో వివిధ సబ్జెక్ట్‌లు బోధించే ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్ట్‌లపై విద్యా శాఖాధికారులు టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించారు. లింగవరం టెలీకాన్ఫరెన్స్‌కు హాజరైన ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యా యులు విద్యార్థులకు చక్కటి విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు భాష, అభ్యాసన, ఫలితాల విషయాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు. రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఈ టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్టు ఎంఈవో భవిరి శంకరనాథ్ బాబు తెలిపారు. ఆ సంస్థ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ పాండురంగస్వామి, శ్రీనివాస్, వివిధ అంశాలపై ఈ కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. హైస్కూల్ స్థాయికి 23న శిక్షణ తరగతులు నిర్వహిస్తారని ఎంఈవో తెలిపారు.

శివారు భూములకు నీరిస్తాం: ఈఈ



అరిపిరాల వద్ద పంట పొలాలను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ మోహన్‌రావు, పీసీ చైర్మన్ గుత్తా

నందివాడ: శివారు ప్రాంతాలలోని పంట భూములకు నీరిస్తామని ఇరిగేషన్ ఈఈ మోహన్‌రావు అన్నారు. మండలంలోని అరిపిరాల, రామాపురం, వెన్ననపూడి, తుమ్మలపల్లి గ్రామాల్లో పీసీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(వంటి)తో కలిసి దోసపాడు, అరిపిరాల చానల్స్, పంటపొలాలను పరిశీలించారు. గ్రామాల్లోకి వచ్చిన ఈఈకు, పీసీ చైర్మన్‌లకు రైతులు తమ సమస్యలను మొరపెట్టారు. నందివాడ దిగువన ఉన్న ప్రాంతాలకు కాలువకు నీళ్ళు వచ్చినా పొలాలకు నీరు చేరడం లేదన్నారు. ఇప్పటికే నీరులేక వందల ఎకరాల్లో నాట్లు వేయలేదని, వేసిన నాట్లు కూడా ఎండిపోతున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ విడతల వారీగా నీళ్లిస్తున్నామని, శివారు ప్రాంతాలకు నీరందేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ సాగు విషయంలో రైతులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే కాలువలకు నీళ్ళు వస్తున్నాయని, అవి శివారు ప్రాంతాలకు వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారివెంట ఏఈ నిర్మలా సరోజిని, పాములపాడు డీసీ ఉపాధ్యక్షుడు యార్లగడ్డ రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో 50 మంది చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రామినేని తదితరులు

గుడివాడ టౌన్: దేశంలోని పేదలు, సామాన్య, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బీజేపీలో చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామినేని వెంకటకృష్ణ అన్నారు. స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం 50 మంది బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి రామినేని ఆహ్వానించారు. అసెంబ్లీ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ(గాంధీ) మాట్లాడుతూ హౌస్‌ఫర్ ఆల్ స్కీం క్రింద పేదలకు సొంత ఇళ్ళు పొందే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు గుత్తికొండ శ్రీరాజబాబు, బొప్పన ఐక్రయ్య, గుళ్లపల్లి మహేష్, రాజశేఖర్ యోగేశ్వరరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు ఆంక్షలపై వినతిపత్రం



ఎంపీడీవో రమణకు వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు అధ్యక్షుడు కనకరత్నం

గుడ్లవల్లేరు: ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసిన తరువాత బ్యాంకర్లు సబ్సిడీ పోను రుణంలో మిగిలిన మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేయమని కండిషన్ పెడుతున్నారని ఎంపీడీవోకు మాలమహానాడు అధ్యక్షుడు డోకాల కనకరత్నం సోమవారం వినతిపత్రం సమర్పించారు. అంత మొత్తంలో డిపాజిట్ చేయగలిగే పరిస్థితే ఉంటే వారు రుణాల కోసం ఎందుకు వస్తారని, బ్యాంకర్లు ఆలోచించాలని ఆయన ఆ వినతిపత్రంలో కోరారు. అంతేకాక డిపాజిట్ చేసిన అనంతరం సబ్సిడీ మొత్తాన్ని మాత్రమే లబ్ధిదారులకు ఇస్తున్నారని దానివల్ల ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు దుర్వినియోగం అవుతాయని పేర్కొన్నారు. ఎంపీడీవో రమణ మాట్లాడుతూ ఫిర్యాదులను పరిశీలించి రుణం మొత్తాన్ని లబ్ధిదారులకు ఎటువంటి పూచీకత్తులు లేకుండా ఇచ్చే విధంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

అర్ధవేతన సెలవులకు నగదు సౌకర్యం

గుడివాడ (రాజేంద్రనగర్): స్థానిక సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, మున్సిపల్ ఉపాధ్యాయులకు గత ఐదు సంవత్సరాలుగా నిలిపివేసిన అర్ధవేతన సెలవులకు నగదు చెల్లించే ఉత్తర్వులను సవరిస్తూ ప్రభుత్వం జీవో నెం148ని విడుదల చేయడం హర్షణీయమని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి చంద్రశేఖర్ సోమవారం అన్నారు. చేస్తు ఉన్నారన్నారు. ఇది స్థానిక సంస్థల, మున్సిపల్ ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

రుణాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల రుణాల కోసం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. దాదాపు 300 మంది అభ్యర్థులు రుణాల కోసం దరఖాస్తు చేయగా తొలిరోజు కార్పొరేషన్ బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్, కెనరా బ్యాంక్‌ల వారు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?


విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్థ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
ఎ) 36×10^5 J బి) 36×10^5 ev
సి) 36×10^6 J డి) 36×10^3 J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్‌ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు --------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω
30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

			25) సి	34) బి	43) డి
1) బి	9) సి	17) ఎ	26) బి	35) సి	44) సి
2) సి	10) డి	18) బి	27) సి	36) బి	45) బి
3) బి	11) బి	19) సి	28) డి	37) సి	46) ఎ
4) ఎ	12) డి	20) బి	29) సి	38) ఎ	47) ఎ
5) డి	13) సి	21) బి	30) బి	39) సి	48) బి
6) బి	14) బి	22) బి	31) బి	40) బి	49) సి
7) బి	15) ఎ	23) ఎ	32) సి	41) డి	50) బి
8) ఎ	16) బి	24) ఎ	33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

ఆంధ్రజ్యోతి
17
కైకలూరు
కృష్ణా ● మంగళవారం 22 ఆగస్టు, 2017
కైకలూరు । మండవల్లి । ముదినేపల్లి । కలిదిండి

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

మట్టి విగ్రహాలనే వాడుదాం...

కైకలూరు: రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలను వినియోగించడం వలన వాతావరణ కాలుష్యంతో పాటు జలవనరులు కలుషితమవుతున్నాయని కైకలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్ అన్నారు. కైకలూరు జాగృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం 'అందరూ మట్టి వినాయకుని విగ్రహాలే వాడి పర్యావరణాన్ని కాపాడుకుందాం' నినాదాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కోరుకొల్లు రోడ్డులోని పాఠశాల నుంచి తాలూకా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మాణం చేసేందుకు విద్యార్థులు మేము సైతం అంటూ ముందుకు వచ్చి అవగాహన ర్యాలీ చేపట్టడం అభినందనీయమన్నారు. తహసీల్దార్ బి. శ్రీనునాయక్ మాట్లాడుతూ పండుగ సమయంలో నిర్వహించే వేదికల పట్ల జాగ్రత్తలను పాటించాలని మట్టి విగ్రహాల విశిష్టతను తెలియచేస్తూ విద్యార్థులు చేస్తున్న ర్యాలీ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సురేష్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, ఆనంద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.


మానవహారంలో సీఐ రవికుమార్, తహసీల్దార్ శ్రీనునాయక్

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

కైకలూరు: రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఏలూరు పార్లమెంట్ సభ్యుడు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. కైకలూరుకు చెందిన వ్యాపారవేత్త నాయకర్ రూ. 3 లక్షల విలువైన 22 ప్రమాద హెచ్చరిక బోర్డులను ఎంపీ మాగంటి, డీఎస్పీ మహేష్ చేతుల మీదుగా రూరల్ పోలీస్‌స్టేషన్‌వద్ద పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాగంటి మాట్లాడుతూ ఎంతో నాణ్యతతో కూడుకున్న బోర్డులను తయారు చేసి ప్రమాదాల నివారణ కొరకు అందించడం పట్ల నాయకర్‌ను అభినందించారు. కైకలూరు, కలిదిండి వ్యవసాయ మార్కెట్ యార్డుల సహకారంతో చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఏఎంసీ చైర్మన్‌లు సామర్ల శివకృష్ణ, వల్లభనేని శ్రీనివాసచౌదరికి సూచించారు. డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కొరకు పోలీస్, ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఇటీవల ఆటో డ్రైవర్‌లు వేగంగా నడపడమే కాక, రహదారిపైన షడన్‌గా ఆపివేస్తున్నారని, వీటి వలన ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, టీడీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, పెన్మెత్స త్రినాథ్‌రాజు, కొత్తూరి విఠల్, పోకల జోగిరాజు, చలసాని జగన్మోహనరావు, వీరాబత్తిన సుధ, గంగనేని వరప్రసాద్, సీఐ రవికుమార్, ఎస్సైలు రంజిత్‌కుమార్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.


పోలీసులకు ప్రమాదహెచ్చరిక బోర్డులు అందజేస్తున్న ఎంపీ మాగంటి, డీఎస్పీ మహేష్, మాజీ ఎమ్మెల్యే జయమంగళ

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

మహిళల ధర్నా

ముదినేపల్లి : ముదినేపల్లి పంచాయతీ ఏరియాలో తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సుమారు 200 మంది మహిళలు చలో కలెక్టరేట్ నిర్వహించారు. మీ-కోసం కార్యక్రమం సందర్భంగా మచిలీపట్నం వెళ్ళి తమకు ఇళ్ల స్థలాలు కావాలని కోరుతూ వివిధ వర్గాలకు చెందిన మహిళలు కలెక్టర్ లక్ష్మీకాంతంకు మెమోరాండం అందజేశారు. ఎంతోకాలంగా తాము ఇళ్ల స్థలాలు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామంలో భూసేకరణ కార్యక్రమాలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని చెప్పారు. ఇదిలా ఉండగా ముదినేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద కూడా కొందరు మహిళలు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ ధర్నా నిర్వహించి తహసీల్దార్ సూర్యారావుకు వినతిపత్రాన్ని అందజేశారు.


తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

విద్యార్థుల విరాళ సేకరణ అభినందనీయం

కైకలూరు: అంగవైకల్యం కలిగిన వారికి ఆర్థిక సహకారం అందజేసేందుకు విద్యార్థులు విరాళాలను సేకరించడం అభినందనీయమని హెచ్‌ఎం విఠల్‌కుమార్ అన్నారు. కైకలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు రూ. 47,411 వేలు సేకరించి విశాఖపట్నంలోని స్వరనయన ట్రైనింగ్ అండ్ రిహబులిటేషన్ ఆఫ్ డిజైబుల్ సొసైటీకి సోమవారం అందజేశారు. రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విరాళాలను సేకరించి సొసైటీకి అందించడం వలన అనేక మంది అంగవైకల్యాలు, ఇతర మానసిక వ్యాధులతో బాధపడే వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ వివి. నాంచారయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యాంశాల బోధనలో శ్రద్ధ చూపాలి


టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

ముదినేపల్లి : విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంచేందుకు పాఠ్యాంశాల బోధనలో మరింత శ్రద్ధ చూపించాలని విద్యాశాఖ డైరెక్టర్ రాజ్యలక్ష్మి కోరారు. ముదినేపల్లి ఎంఆర్‌సీ సెంటర్‌లో సోమవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ త్వరలో జాతీయస్థాయిలో విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంచేందుకు పథకాలను అమలు చేసే ప్రక్రియలో భాగంగా సామరధ్యంపై సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు. ఎంఈవో బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందిస్తున్న విద్యార్థుల సామర్థ్య పెంపునకు సంబంధించి పథకాలను ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా అమలుచేయాల్సిన అవసరం ఉందని, వివిధ అంశాలను వివరించారు. మండలంలోని మూడు, ఐదు, ఏడు తరగతులకు సంబం.ధించి ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు.

గ్రామ సభల నిర్వహణ వీడియోలో చిత్రీకరించాలి

మండవల్లి: గ్రామ సభల నిర్వహణను పంచాయతీలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వీటి నిర్వహణ తీరును పర్యవేక్షించేందుకు వీడియోలో చిత్రీకరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక కార్యదర్శి ఎల్.ఎస్. భాస్కరరావు కోరారు. ఈ మేరకు మండవల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక నాయకులు పి. అప్పారావు, కలిదిండి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.


మండవల్లి ఎంపీడీవోకు మీ- కోసంలో అర్జీని అందజేస్తున్న భాస్కరరావు

వనితా క్యాట్ కార్డు ప్రత్యేక శిబిరం నేడు

కైకలూరు: ఆర్టీసీ ప్రయాణీకులకు 10 శాతం రాయితీపై వనిత క్యాట్ కార్డులను తక్షణమే అందజేయడం జరుగుతుందని గుడివాడ డిపో మేనేజర్ ఎం. బాలాజీదయాద్ తెలిపారు. కైకలూరు పరిసర ప్రాంత ప్రజలు వనితా క్యాట్ కార్డు పొందేందుకు కైకలూరు వారపుసంతలో మంగళవారం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వనితా క్యాట్ కార్డు కోసం వచ్చే ప్రజలు రేషన్‌కార్డు ఓరిజినల్, జిరాక్సు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు ఇవ్వాలని, అలాగే రేషన్‌కార్డులో ఉన్న కుటుంబసభ్యుల పాస్‌పోర్టు సైజు ఫోటోలను తీసుకురావాలని తెలిపారు. ఈ క్యాట్ పొందేందుకు ముందుగా రూ. 100 చెల్లించాలని, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'మీ-కోసం' ఏడు అర్జీలు

కలిదిండి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ-కోసంకు ఏడు అర్జీలు దాఖలయ్యాయి. పింఛన్‌ల కొరకు నాలుగు అర్జీలు, గృహ నిర్మాణాల కోసం మూడు అర్జీలు వచ్చాయని ఎంపీడీవో సాయిబాబు వివరించారు.

అంగన్‌వాడీకి వంట సామగ్రి పంపిణీ

మండవల్లి: మండవల్లి మండలం అయ్యవారిరుద్రవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామ సర్పంచ్ పరసా వెంకయ్య సోమవారం వంట సామగ్రి అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ నిధుల నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని అందజేయాలన్న నిబంధనల మేరకు రుద్రవరం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటర్వ్యూలు నేటి నుంచి

ముదినేపల్లి : బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, ముస్లిం మైనారిటి, క్రిస్టియన్ మైనారిటీల ద్వారా సబ్సిడీ రుణాల మంజూరుకు 2017-18 సంవత్సరానికి లబ్ధిదారులకు ఎంపికకు ఈ నెల 22 నుంచి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహిస్తామని ఎంపీడీవో మణికుమార్ తెలిపారు. 22న అల్లూరు, బొమ్మినంపాడు, ఈడేపల్లి, కొరగుంటపాలెం, ములకలపల్లి, వైవాక, చినకామనపూడి, 23న పెదగొన్నూరు, ఊటుకూరు, వణుదుర్రు, దేవపూడి, ప్రొద్దువాక, చేవూరు, కాకరవాడ, కోమర్రు, సింగరాయపాలెం, శ్రీహరిపురం, వాడవల్లి, వడాలి, 24న చినపాలపర్రు, పెదపాలపర్రు, దాకరం, కోడూరు, ముదినేపల్లి, పెదకామనపూడి, పేరూరు, పెయ్యేరు, గురజ, పెనుమల్లి, సంకర్షణపురం గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్

మండవలి: మండవల్లి ప్రాంతంలోని సోమవారం వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ పలువురికి చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ వ్యాక్సిన్ అందజేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

కలిదిండి : మండలంలోని తాడినాడ గ్రామంలో సోమవారం ఏలూరు ఆశ్రమాసుపత్రి, ఆకువీడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 450 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని లయన్స్ అధ్యక్షుడు లక్ష్మణరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తాడినాడ బాబు, సర్పంచ్ వెంకటనరసయ్య, ఎంపీటీసీ సభ్యుడు కొత్తపల్లి రంగరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

మండవల్లి: మండవల్లి ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరించిన పూర్ణచంద్రరావును మండవల్లి మండల మాలమహానాడు అధ్యక్షుడు విజయ్ సోమవారం ఘనంగా సన్మానించారు. మండలంలో అధిక శాతం ఎస్టీ, ఎస్సీలు ఉన్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మ జాతర

పేట కలిదిండిలో గంగానమ్మ జాతర ఆదివారం రాత్రి అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలతో, మేళతాళాల మధ్యన ఊరేగింపుగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి వేడి, చలి నైవేద్యాలు సమర్పించారు. ఈ మహోత్సవాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బోయిన గోవిందు, టీడీపీ గ్రామాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, యార్డు డైరెక్టర్లు యలవర్తి వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు. - **కలిదిండి**



రొయ్యూరులో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు

రొయ్యూరు(తోట్లవల్లూరు) : మండలంలోని రొయ్యూరులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణం గ్రామ టీడీపీ కార్యకర్తల సహకారంతో చేపట్టినట్టు చాగర్లమూడి గోపాలరావు తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించనున్నట్టు తెలిపారు.


ప్రారంభానికి సిద్ధంగా వున్న ఎన్టీఆర్ విగ్రహం

నరికేస్తున్నారు!

● అభివృద్ధి పేరుతో పర్యావరణానికి తూట్లు.. ● చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్


రెవెన్యూ కార్యాలయం ఎదుట కొమ్మలు నరికిన చెట్టు; గోడ పక్కన మొదలుకు నరికిన టేకు చెట్టు

పమిడిముక్కల : మొక్కలు నాటండి.. పచ్చదనం పెంచండి.. పర్యావరణం పరిరక్షించండి.. అంటూ ముఖ్యమంత్రి నుంచి స్థానిక నేతల వరకూ కార్యక్రమాలు చేస్తుంటే.. మండలంలో అధికారులు మాత్రం చెట్లను మొదలుకే నరికి వేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద చెట్లను గత రెండు రోజుల క్రితం మోడుగా చేశారు. కొమ్మలు నరికివేయడంతో పాటు, గోడవారగా ఉన్న టేకు చెట్టును కూడా పూర్తిగా తొలగించారు. గతంలో మండల కాంప్లెక్స్ పరిధిలో అప్పటి ఎంపీడీవో, ఎంపీపీలు నాటిన మొక్కలు పెరిగి చెట్లుగా అభివృద్ధి చెందాయి. ఈ చెట్లను నిర్ధాక్షిణ్యంగా నరికి వేయటం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా చెట్టు నరికితే అనుమతులు ఉన్నాయా అని ఆరాతీసే మండల రెవెన్యూ అధికారే తమ ఆవరణలోని చెట్లను ఎవరి అనుమతి తీసికోకుండానే తొలగించటం సరైంది కాదని స్థానిక టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. చెట్టు నరకడమే కాకుండా దుంగలను అమ్మేశారని, దీనిపై చర్యలు తీసికోవాలని డిమాండ్ చేశారు.

రక్షించాల్సిన వారే నరికేస్తున్నారు

- మాజీ అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వరరావు

మొక్కలు పెంచటం, చెట్లను సంరక్షించే బాధ్యత గల మండల తహసీల్దార్ విక్టర్‌బాబు నిర్ధాక్షిణ్యంగా కొమ్మలు తొలగించటం, టేకు చెట్టును నరికి అమ్మకం చేపట్టం సరికాదు. దీనిపై 1100 ద్వారా ఫిర్యాదు చేశాం. చెట్టు నరకాలంటే ఆంక్షలు విధించే అధికారులే వాటిని తొలగిస్తే ఎలా. కార్యాలయానికి వచ్చేవారికి నీడనిస్తున్న చెట్లను మోడు చేస్తున్నారు.

ఆవరణ సుందరీకరణలో భాగమే..

- తహసీల్దార్ జి.విక్టర్‌బాబు

రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో క్రోటన్స్, ఇతర సుందరీకరణ పనుల్లో భాగంగా ముందు వరుసలో కొన్ని మొక్కలు చెట్లవల్ల ఎదగటం లేదు. పెరిగిన చెట్ల ఆకులు కార్యాలయం భవనంపై పడి వర్షంనీటికి నాని శ్లాబు, భవనం పాడయ్యే ప్రమాదం ఉంది. ప్రహరీ పక్కనున్న టేకు చెట్టు వల్ల గోడలు పగుళ్లిచ్చే అవకాశం ఉండటంతో దానిని తొలగించాం. ఇప్పటికే కొన్ని మొక్కలు ఆవరణలో నాటాం. మరిన్ని నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

రిస్క్ అలవెన్స్ చెల్లించండి

పామర్రు : లాకు సూపరింటెండెంట్లకు రిస్క్ అలవెన్స్‌ను వెంటనే చెల్లించాలని ఇరిగేషన్ లాకు సూపరింటెండెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వివిఎల్‌వి.ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. సంఘం విజయవాడ సర్కిల్ పరిధిలోని పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల లాకు సూపరింటెండెంట్ల సర్వసభ్య సమావేశం పామర్రు లాకు ఆవరణలో ఆదివారం రాత్రి జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ శివారు ప్రాంతాల్లోని లాకుల వద్ద విధులు నిర్వహించే ఎల్ఎస్‌లకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలని కోరారు. లాకు సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్.ఎ.షరీఫ్, ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనకే విజ్ఞాన సదస్సులు

పామర్రు : చట్టాలపై అవగాహన కలిగించి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్టు గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్. మాధవరావు అన్నారు. కురుమద్దాలిలోని కొసరాజు పూర్ణచంద్రరావు నైపుణ్య శిక్షణా కేంద్రంలో మండల న్యాయ సేవాధికారి సంస్థ, మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయ పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొసరాజు స్వప్న, మానవత సేవా సంస్థ చైర్మన్ పీఎంఎస్. ప్రసాద్, గుడివాడ కోర్టు ఉచిత న్యాయ సలహాదారు కె.పి. గీత, చెన్నూరి వెంకటరమణ, లోక్ అదాలత్ సభ్యుడు ఎండీ రఫీ, కె.శ్రీలక్ష్మి, సీహెచ్.రత్నశేఖర్, శీతాల ప్రసాద్, వీవీఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కంచి రామారావు

సేవా కార్యక్రమాలు అభినందనీయం

● **మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు**

కూచిపూడి : సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు పేర్కొన్నారు. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి జన్మదినం పురస్కరించుకుని స్థానిక వర్తక సంఘ కళ్యాణ మండపంలో ఆయన అభిమానసంఘ నేతలు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కంచి రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సినీ అభిమాన సంఘాలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఇది సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చినఅవుటుపల్లికి చెందిన సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ వైద్యులు జి.ఎన్.నాయుడు, ఎన్.ప్రణీత, అజయ్ బెనర్జీ, విష్ణుప్రియ, కావ్య, మేఘనలు దంత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో మచిలీపట్నం ఏఎంసీ వైస్ చైర్మన్ ఎన్.అచ్యుతరావు, చిరంజీవి అభిమాన సంఘం జిల్లా కోశాధికారి కటకం పూర్ణచంద్రరావు, బిట్టు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులకు జరిమానా

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు, చాగంటిపాడు, భద్రిరాజుపాలెం వద్ద కరకట్టపై సోమవారం సాయంత్రం డీసీపీ గజరాజు భూపాల్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. సీటుబెల్టు లేకుండా కారు డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి, ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న 30 మందికి జరిమానాలను విధించామని ప్రసాద్ తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వాహనాల తనిఖీ చేపట్టారు.



పెండింగ్ పనులపై జేసీ ఆరా

పామర్రు : కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్‌లో పామర్రు రెవెన్యూ కార్యాలయంలో జేసీ గంధం చంద్రుడు సోమవారం పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో కాన్ఫరెన్స్‌లో జేసీ పలు అంశాలపై మాట్లాడారు. పామర్రు మండల పరిధిలో పెండింగ్ లేకుండా వివిధ దరఖాస్తులను, సమస్యలను పరిష్కరించినట్టు అధికారులు ఆయనకు వివరించారు. 'మీ ఇంటికి మీ భూమి' అమలు తీరుపై రెవెన్యూ సిబ్బంది వివరించారు. అనంతరం అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.పద్మకుమారి, ఎంపీడీవో జానకిదేవి, పీఆర్ డీఈ గొట్టాపు రఘురామ్, ఏఈ రంగనాథబాబు, నీటిపారుదలశాఖ ఏఈ కెఎకెవి. నారాయణరావు, ఎంఈవో పి.విజయలక్ష్మి, పీఆర్ ఎఇ రామారావు, ఏపీఎం కాటూరి వీరవసంతరావు, ఆర్ఐ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పామర్రు టెలీకాన్ఫరెన్స్‌లో జేసీ చంద్రుడు

విరిగిపడిన షట్టర్.. తప్పిన ప్రమాదం



తోట్లవల్లూరు : తోట్లవల్లూరు పంచాయతీ షాపింగ్ కాంపెక్స్‌లో ఓ షాపు షట్టర్ ఆదివారం ఒక్కసారిగా విరిగి పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని షాపు యజమాని సాంబశివరావు చెప్పాడు. షాపులు శిథిలావస్థకు చేరడంతో తక్షణ మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరాడు.

సమాచారం

● **'సరదా సాయంత్రం' రేపు**

అమరాంధ్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పామర్రు నాలుగురోడ్ల కూడలిలో ఈ నెల 23న బుధవారం నాడు సరదా సాయంత్రం నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు కర్రి భాస్కర్ తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు, వ్యక్తిగత ప్రతిభ ప్రదర్శించేవారు, వలంటీర్లు తమను సంప్రదించాలని కోరారు.

- పామర్రు

● **కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు**

మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న రుణాల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎస్ఈ పద్మసుధ సోమవారం తెలిపారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్న వారందరు 23 ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అలాగే బ్యాంకర్లు, కార్యదర్శులకు బయోమెట్రిక్ హాజరు ఉంటుందన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని పద్మసుధ కోరారు.

- తోట్లవల్లూరు

సమస్యల పరిష్కారానికే 'మీ కోసం'

పెదపారుపూడి : సమస్యల సత్వర పరిష్కారానికే 'మీ కోసం' కార్యక్రామన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో దాఖలు చేసుకోవాలని ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 'మీ కోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంట్రప్రగడ గ్రామానికి చెందిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలకు అర్జీలు చేసుకున్నట్టు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కానప్పుడు మీకోసంలో అర్జీ పెట్టుకుంటే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. మీకోసంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎండిఎంఎ ఆదిల్, ఈవోపిఆర్‌డి బొజ్జగాని శ్రీనివాసరావు, ఎంఈఓ నిమ్మగడ్డసింహాద్రి, కార్యదర్శులు, విఆర్‌వోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొవ్వ (కూచిపూడి): సోమవారం మీకోసం కార్యక్రమంలో అధికారులకు అర్జీలు అందజేశారు. కోసూరుకు చెందిన దేవనబోయిన సువర్చల ఇళ్ల స్థలం కోసం, అయ్యంకి గ్రామానికి చెందిన రాజులపాటి వేణు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమస్యపై, అవిరిపూడి గ్రామానికి చెందిన రాజులపాటి శ్రీనివాసరావు వికలాంగుల పెన్షన్ కోరుతూ, రేషన్‌కార్డులు, అడంగల్‌లో సవరణలు, పలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు అందాయి. తహసీల్దార్ రామానాయక్, ఎండీవో వి.ఆనందరావు, సీడీపీవో గాయత్రి దేవి, ఎంఈవో వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఇళ్ల స్థలం కోరుతూ అర్జీ అందజేస్తున్న మహిళ

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకినాయక

గగన్‌మహల్: పటేల్ ఎస్ఐఆర్

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు

ఏరోజుకారోజు, ఫోన్:254333

సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 39.00, వంగ 24.00, బెండ 15.00, పచ్చిమిర్చి 19.00, కాకర 14.00, బీర 13.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 19.00, క్యారెట్ 46.00, దొండ 20.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 23.00, గోరుచిక్కుళ్ళు 24.00, దోస 11.00, సొర 8/7.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 28.00, చామదుంప 26.00, మునగ 6/5, కంద 26.00, బీట్‌రూట్ 23.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)16/14.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.



మురుగులో కుళాయిని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

అంత నిర్లక్ష్యమా..!

పారిశుధ్యం పనుల్లో అలసత్వంపై డీఎల్‌పీవో ఆగ్రహం

పంచాయతీ కార్యదర్శికి మెమో! ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



పులవర్తి దళితవాడలో అంతర్గత రోడ్డును పరిశీలిస్తున్న డీఎల్‌పీవో విక్టర్

పెదపారుపూడి : పారిశుధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహించినందుకు పంచాయతీ సిబ్బందిపై డీఎల్‌పీవో విక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన చర్యలు తీసుకోనందుకు వెంట్రప్రగడ కార్యదర్శి పిచ్చియ్యకు మెమో జారీ చేయనున్నట్టు ఆయన చెప్పారు. మండలంలోని వెంట్రప్రగడ శివారు పులవర్తి 'దళితవాడలో అంతర్గత రోడ్ల అధ్వానం'పై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన డీఎల్‌పీవో సోమవారం దళితవాడలో ఆకస్మిక పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళితవాడలో ఐదు నెలల నుంచి వీధి లైట్లు వెలగడంలేదని, చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదకయ్యగా వారు తున్నాయని డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన దళితవాడలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. జేసీబీచే వెంటనే డ్రెయిన్లలో పూడిక తీయించాలన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణంపై ఉన్నతాధికారులకు తెలియచేయడం జరుగుతుందన్నారు. మంచినీటి ట్యాంక్‌ను వారంలో రెండురోజులు శుభ్రం చేయించాలన్నారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బొజ్జగాని శ్రీనివాసరావు, బీసీ శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యానికి ఆర్‌ఎఫ్ ఐడీ

పామర్రు : నిమ్మకూరులో సంపూర్ణ పారిశుధ్యానికి రేడియో ఫ్రీక్వెన్సీ ఐడి (ఆర్‌ఎఫ్ఐడి)కార్డులను సోమవారం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సుమారు 400 కుటుంబాలు నివాసముండే గృహాల ముంగిట, ప్రహారీగోడలకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. సాలీడ్ వేస్ట్ మేనేజమెంట్ జిల్లా కో-ఆర్డినేటర్ జె.రామనాథం ఐడి కార్డుల ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ తరపున చెత్త సేకరించే కార్మికులు ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరించిన అనంతరం ఈ ఐడి కార్డును స్కాన్ చేస్తారని, దీనికోసం వారికి ప్రత్యేక పరికరాన్ని ఇచ్చారన్నారు. ఆన్‌లైన్‌లో సమాచారం సీఎం డాష్ బోర్డుకు అనుసంధానం చేసి ఉంటుందని, దీనిద్వారా ఉన్నతాధికారులు అక్కడినుంచే పర్యవేక్షిస్తారన్నారు. ప్రతి ఇంటికి ఈ ఐడి కార్డులను ఏర్పాటుచేస్తున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఇంట్రో ల్యాబ్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ సతీష్, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఎఫ్ ఐడీ కార్డులు ఏర్పాటుచేస్తున్న రామనాథం

పారిశుధ్యంపై ఎన్ఎస్ఎస్ అవగాహన ర్యాలీ



పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో జ్వరాలు విజృంభించటంతో ఉయ్యూరు శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం గ్రామంలో పారిశుధ్యంపై ర్యాలీ నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో వందమంది వలంటీర్లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్ళి పారిశుధ్యంపై పలు సూచనలు చేశారు. మరుగుదొడ్డిని వాడాలని, బహిరంగ మలవిసర్జన చేయకూడదని వివరించారు.



బ్యాంకు ఆవరణలో నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించండి

● **బ్యాంక్ ఉద్యోగుల నిరసన**

పామర్రు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం భోజన విరామ సమయంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిాస్ యూనియన్ పిలుపుమేరకు మంగళవారం బ్యాంక్‌లన్నీసమ్మె నిర్వహిస్తున్నట్టు స్థానిక స్టాఫ్ సెక్రటరీ బొమ్మారెడ్డి కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఖాతాదార్ల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు ఐదు వేలమంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నీలి నూతన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీపీ ఉష

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పామర్రు : వివిధ కార్పొరేషన్ రాయితీ రుణాలకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ దగ్గుపాటి ఉష, ఎంపీడీవో జానకిదేవి, ఈవోపీఆర్డీ జ్యోతిర్మయి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఎస్‌బిఐ, సప్తగిరి గ్రామీణ, కేడీసీసీ బ్యాంక్‌ల ఫీల్డ్ ఆఫీసర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తుదారు ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారితో మండలపరిషత్ కార్యాలయం కిక్కిరిసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ రుణాల మంజూరుకు వీటిని నిర్వహిస్తున్నారు. మిగిలిన వారికి మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

కూచిపూడి : అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొవ్వ అగ్నిమాపక అధికారి ఎన్.రాంబాబు తెలిపారు. అగ్నిప్రమాదాలు - జాగ్రత్తలు అంశంపై స్థానిక పెట్రోల్ బంక్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పెట్రోల్ బంకుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటలు అర్పే విధానం, జాగ్రత్తల గురించి వివరించారు.



సులువుగా విద్యా బోధన వుండాలి

● **ప్రధానోపాధ్యాయులకు నిపుణుల సూచన**

పామర్రు : విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.రాజ్యలక్ష్మి అన్నారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎస్‌సిఇఆర్‌టి, ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో బోధనా మెళకువలపై ప్రాథమిక స్థాయి టెలీకాన్ఫరెన్స్ స్థానిక కెఆర్ ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగింది. కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ నేషనల్ అకడమిక్ సర్వేలో భాగంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రత్యేక బృందాలు అన్ని పాఠశాలలను పరిశీలించి 3, 5, 8 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తాయన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా రీతిలో బోధించడంపై పలు సూచనలు చేశారు. బోధనా మెళకువలపై ప్రొఫెసర్ కె.పాండురంగస్వామి, లెక్కల సబ్జెక్టుపై రాజ్యలక్ష్మి, తెలుగు మోడల్ ప్రశ్నలు, మెళకువలపై డాక్టర్ టీవీఎస్. రమేష్‌లు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో పి.విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కెవివి. ప్రసాదరావు, మృదుల, రాజ్‌కుమార్, శాస్త్రి, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




టెలీ కాన్ఫరెన్స్‌లో ఎంఈవో విజయలక్ష్మి హాజరైన ఉపాధ్యాయులు

కూచిపూడి సిద్ధేంద్ర పాఠశాలలో..

కూచిపూడి : మెరుగైన బోధనాపద్ధతులపై కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ పాఠశాలలో జరిగిన టెలీకాన్ఫరెన్స్‌లో మండల పరిధిలోని ఎంపీ ఎలిమెంటరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సులభంగా, సరళంగా బోధించే విధానం, విద్యార్థికి ఆసక్తి పెంపొందించటం, ఫలితాలపై లెక్కలు, సైన్సు, తెలుగు సబ్జెక్టులపై బోధన జరిగింది. ఎంఈవో వెంకటేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) 1 Ω = 10^{10} ab Ω బి) 1 Ω = 10^{8} ab Ω
సి) 1 Ω = 10^{9} ab Ω డి) 1 Ω = 10^{7} ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఏసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్థ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^{5} J బి) 36 x 10^{5} ev
సి) 36 x 10^{6} J డి) 36 x 10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టీమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) B = u_0H
బి) B = u_0 (H + I)
సి) B = u_0 I +H డి) B = uH

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు --------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కావు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) w = iRt బి) w = i^2 R/t
సి) w = i^2Rt డి) w = i^2t/R

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) p = vi బి) p = v^2/R
సి) p = i^2R డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన -------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

Jobs ఉద్యోగాలు

డీఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డీఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్ల మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటీబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటీబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బీఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జీఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

మండల సమావేశం రేపు

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో కె జ్యోతి సోమవారం తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోయిన కనకదుర్గ అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా రావాలన్నారు.

సమావేశానికి అధికారులు హాజరుకాని విషయం ఆయా శాఖల ఉన్నతాధికారులకు తెలియజేస్తామని,. మండల పరిషత్ సమావేశానికి అన్ని శాఖల అధికారులూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరుతున్నట్టు ఆమె పేర్కొన్నారు.



జనార్దనపురం వద్ద ఎం.ఎన్.కె. రహదారిపై ఉన్న గోతులను పూడ్చుతున్న కూలీలు

ఎంఎన్‌కె రహదారిపై గోతులు పూడ్చివేత

నందివాడ: గ్రామస్థుల ఆందోళన దెబ్బకు అధికారులు దిగి వచ్చారు. యుద్ధప్రాతిపదికన ఎం.ఎన్.కె. రహదారిపై ఉన్న గోతులను పూడ్చే పనులను చేపట్టారు. జనార్దనపురం వద్ద ఎం.ఎన్.కె. రహదారిపై పడిన గోతులను పూడ్చాలని, లేకపోతే రోడ్లపై ఆందోళన చేస్తామని గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆందోళన చేసిన విషయం విదితమే. గ్రామస్థుల నిరసనకు అధికారులు దిగి వచ్చారు. రోడ్డుపై పడిన గోతులను పూడ్చే పనులు చేపట్టారు. గుడివాడ నుంచి తీసుకువచ్చిన ఇసుక, రాళ్లతో పూడ్పించారు. తారువేశారు. ఎట్టకేలకు గోతులను పూడ్చడంతో గ్రామస్థులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. గోతులు పూడ్చేలా కృషి చేసిన కుమార్‌రెడ్డికి అధికారులకు గ్రామస్థులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

గుడివాడలో 'సీజనల్' స్పెషల్ డ్రైవ్

మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

గుడివాడ టౌన్: వర్షాల కారణంగా పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య మేస్త్రీలు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగుదలకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రతి ఇంటిబయట చెత్త వేయకుండా చూడాలని, మెప్మా సిబ్బంది కూడా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి డ్రెయిన్ శుభ్రం చేయాలన్నారు. ప్రతిరోజు మూడు వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, అధికారులు కూడా ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రెయిన్‌లలో స్ప్రేయింగ్, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ చల్లాలన్నారు. చెత్త తొలగించిన వెంటనే ఆ ప్రదేశంలో బ్లీచింగ్ చల్లాలని చెప్పారు. ప్రతి ఆదివారం జరిగే హ్యాపీ సండేలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొనాలన్నారు. పట్టణంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యత కూడా వారే తీసుకునే విధంగా మెప్మా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రతివార్డులో నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, సుమారు 5 వేల వరకు ట్రీగార్డ్‌లు రానున్నాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆయా వార్డులో ప్రజలకు మెప్మా, శానిటేషన్ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ కమిషనర్ గోపాలరావు, పీవో ప్రియంవద, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్‌లో గుడ్లవల్లేరు సమస్యల ప్రస్తావన

గుడ్లవల్లేరు: టెలీకాన్ఫరెన్స్‌లో గుడ్లవల్లేరు మండలానికి సంబంధించి నాలుగు అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రస్తావించారు. మీకోసంలో వచ్చిన అర్జీలలో కౌతవరం గ్రామంలో అంగన్‌వాడీ భవనాలకు స్థలాలు అవసరంగా ఇటీవల పల్లె నిద్ర చేసిన అధికారులు గుర్తించారని, వాటిని మంజూరు చేసినట్టు టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రకటించారు. అలాగే కౌతవరంలో తాగునీటిని పరీక్షించాలని, ఈ పనిని వెంటనే చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుడ్లవల్లేరు గ్రామంలో ఎల్ఇడి వీధిలైట్ల కోసం తన వద్దకు వచ్చిన అర్జీని పరిశీలించి వాటి ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని మరో గ్రామంలో సీసీ రోడ్డును చంద్రన్నబాట నిధులతో నిర్మించాలని ఆదేశించారు. గుడ్లవల్లేరు పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉందన్న విషయంపై స్పందించి వెంటనే నియమించాలని వైద్యశాఖను ఆదేశించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె. జ్యోతి

గుడివాడ రూరల్: అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిళ్లపాడు గ్రామం నుంచి ఒక వ్యక్తి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలపై ప్రత్యేకాధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగు సూచనలు చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ గ్రామాలలో, పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. శ్రీలక్ష్మి, ఈవోపీఆర్డీ శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి అంజిబాబు

గుడివాడ టౌన్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడ రానున్నారని, 28వ తేదీన విమానాశ్రమంలో ఘనస్వాగతం పలికేందుకు కార్యకర్తలు, నాయకులు రావాలని రాష్ట్ర కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి అంజిబాబు కోరారు. స్థానిక జగన్నాథపురంలోని పట్టణ బీజేపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు. మూడురోజులపాటు అమిత్‌షా విజయవాడలో ఉండి పార్టీ కార్యకర్తలను, కిసాన్‌మోర్చ నాయకులను, రైతులను కలుసుకుంటారన్నారు. బూత్‌లను పరిశీలించి బూత్‌లెవల్ కమిటీల కార్యకర్తల స్థితిగతులను తెలుసుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా అమలు, ట్రాక్టర్ రుణాలు రైతులకు అందుతున్నాయా లేదా తెలుసుకుంటారన్నారు. కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు ఎన్.ఉపేంద్ర(నాని), గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు పద్మరాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆవుల యజమానులకు కౌన్సెలింగ్



ఆవుల యజమానులతో మాట్లాడుతున్న ఎస్సై శివప్రసాద్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో ఆవులను రోడ్లపైకి విచక్షణా రహితంగా వదిలేసిన ఆవుల యజమానులకు సోమవారం గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయంలో గుడ్లవల్లేరు ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. రోడ్లపై ఆవులను వదిలేయడం వల్ల అవి రోడ్డుకు అడ్డంగా పడుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడమే కాకుండా వాహనచోదకులకు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయన్నారు. రోడ్లపైకి ఆవులను వదిలేసే వారిపై కేసులు నమోదు చేస్తామని వారి ఆవులను బందెల దొడ్లోకి తోలతామని, వాటిని విడిపించుకోవాలంటే ఒక్కో ఆవుకు రూ. 500 లు జరిమానాగా చెల్లించుకోవాలన్నారు. సోమవారం పంచాయతీ సిబ్బంది రోడ్లపై పడుకొని ఉన్న ఆవులను బందెల దొడ్లోకు తెచ్చారు. వాటి యజమానులను పంచాయతీ కార్యాలయానికి పిలిపించి హెచ్చరించారు. మరోసారి ఇలాచేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సర్పంచ్ బి.వి. సుబ్బారావు చౌదరి, కార్యదర్శి జి.టి.వి. రమణ, గ్రామ పెద్దలు కొసరాజు వెంకటాద్రిచౌదరి, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

గుడ్లవల్లేరు: ఎం.పి.సి.పి.ఎస్. ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోరుతూ విజయవాడలో సెప్టెంబర్ 1న తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ హజరతయ్య పాఠశాల వరకు జరిగే మిలీనియం మార్చ్, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు లంకా నరేంద్ర ఉపాధ్యాయులను కోరారు. సోమవారం ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఝాన్సీ, నాగరాజు, శామ్యూల్, మైఖేల్‌బాబు, శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

ఎల్ఆర్ మేళాకు విశేష స్పందన

గుడివాడ టౌన్: రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని రవాణా శాఖ ఉప కమిషనర్ ఆదేశాల మేరకు లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు స్థానిక ప్రాంతీయ రవాణా శాఖాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎల్.ఆర్. మేళాకు విశేష స్పందన లభించింది. లైసెన్స్‌ల కోసం ఆటో కార్మికులు బారులు తీరి అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్టీవో సురేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ పొందేందుకు ఓ సంవత్సరం ఆటో నడిపిన అనుభవం ఉండాలన్నారు. 20 సంవత్సరాల వయస్సు నిండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. ఉత్తీర్ణత ధ్రువపత్రం అందుబాటులో లేకపోయినా అభ్యర్థులు స్వయం ధ్రువీకరణ పత్రం దాఖలు చేసుకునే వెసులుబాటు కల్పించినట్టు చెప్పారు.

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	14					కీరదోస	20
బెండ	18	క్యారెట్	46	దోస	10	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	49
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,250 (కేజీ)

డ్రైనేజీ నిర్మాణం చేయాలి



చిల్లకల్లు పంచాయతీ పరిధిలోని వేదాద్రి రోడ్డులో పాలకేంద్రం వెనుక వీధిలో పక్కా డ్రెయిన్ కోసం కాలవలను తవ్వి వదిలివేయడంతో ఆ వీధిలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ డ్రెయిన్ ఏర్పాటు చేస్తామని, ఇళ్లముందు మెట్ల మార్గా లను తొలగించడంతో పనులు చేపట్టక పోవడంతో బయటకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నామని, రాత్రి వేళ్లలో తీవ్ర ఇబ్బందిగా ఉందని, తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి డ్రెయిన్ నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- జగ్గయ్యపేటరూరల్

గోతులకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మండలంలోని అగ్రహారం గ్రామంలో వర్షాలకు పడిన గోతులకు అధికారులు మరమ్మతులు చేశారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో 'గోతులను పూడ్చండి' అని వచ్చిన కథనంపై అధికారులు తాత్కాలికంగా ఆ గోతులను పూడ్చి వేశారు. **- జగ్గయ్యపేటరూరల్**

మొక్కలను తొలగించాలి



ముక్త్యాల కృష్ణానది ఉత్తర వాహిని వ్యూ పాయింట్ గోడకు రావి మొక్కలు మెలిచాయి. మొగ్గదశలోనే వాటిని తొలగించకపోతే గోడలు బీటలు వారే ప్రమాదం ఉందని, తక్షణం పంచాయతీ అధికారులు స్పందించి అ మొక్కలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

చంద్రన్న బీమా చెక్ అందజేత

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్థానిక సత్యనారాయణపురంకు చెందిన షేక్ హుస్సేన్ కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన రూ. 5లక్షల పరిహారాన్ని ఎమ్మెల్యే తాతయ్య సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ, శ్రీరాం చినబాబు, కౌన్సిలర్లు కొండా, కొండలు, శౌరి, ఇజాజ్, యార్డు డైరెక్టర్ మీసాల చిట్టిబాబు, గోపాల్, అక్బర్, తదితరులుపాల్గొన్నారు. **- జగ్గయ్యపేట**



ధర్మవరప్పాడుతండా వాసుల ఇక్కట్లు

◆ మౌలిక సదుపాయాల కొరత ◆ అంతర్గత రహదారులకు డ్రైనేజీలు నిల్ ◆ దోమల స్వైర విహారం



గ్రామ పంచాయతీ భవనం



డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఇళ్లముందు మురుగు గుంతలు



పూడిక తీయకపోవడంతో డ్రైనేజీలో పెరిగిన మొక్కలు

జగ్గయ్యపేటరూరల్: గ్రామపంచాయతీలలో నిధులు లేక ప్రజలు ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే మండల పరిధిలోని అత్యధిక రెవెన్యూ ఉన్న ధర్మవరప్పాడుతండా ప్రజలు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడటం గమనార్హం. అంతర్గత రహదారులకు డ్రైనేజీలు లేకపోవడం, ఉన్న డ్రైనేజీలలో పూడిక తొలగించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు లేకపోవడంతో వారి గృహాల ముందే గుంతలను ఏర్పాటు చేసుకుని ఆ గుంతలలోకి ఇంట్లో వాడే నీరు వదలడంతో అవిపోయే మార్గం లేక దుర్గంధం వెదజల్లడంతో దోమలు కూడా తిరుగుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సాగర్ కాల్వ గట్లు విధ్వంసం చేసిన వారిపై చర్యలు

ఎన్ఎస్‌పీ ఈఈ శ్రీనివాస్ హెచ్చరిక

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ఎన్ఎస్‌పీ డివిజన్ పరిధిలోని డీవీఆర్ బ్రాంచి కెనాల్, ధాములూరు మేజర్ కెనాల్ పరిధిలో అనేక చోట్ల కట్టలను ధ్వంసంచేసి సాగు చేస్తున్న కౌలు రైతులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎన్ఎస్‌పీ ఈఈ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిధులతో ఇటీవల కాల్వకట్టలకు లైనింగ్ పనులు చేశామని, కట్టలను పటిష్టపరచామని వాటిని కూడా ధ్వంసం చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కొందరు రైతులు పొలాలకు మోటార్లను ఏర్పాటు చేసుకునేందుకు కట్టలపై మధ్యలో వాహనాల రాకపోకలకు అడ్డంగా విద్యుత్ స్తంభాలను పాతారని చెప్పారు. కోట్ల రూపాయలు వెచ్చించి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సాగర్‌కాల్వలను అభివృద్ధి, మరమ్మతులు చేస్తుంటే రైతులు ఈ విధంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం దారుణమన్నారు. కట్టలను ఆక్రమించిన, ధ్వంసం చేసిన రైతులను గుర్తించామని వారు వాటిని సరిదిద్దకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్వో ప్లాంట్ మంజూరు

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని ఎస్ఎస్‌పీఎం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కృషితో ఆర్వో వాటర్‌ప్లాంట్ మంజూరైనట్లు టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య తెలిపారు. ఇటీవల పెనుగంచిప్రోలు పర్యటనకు వచ్చిన శ్రీరాం రాజగోపాల్‌కు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తాగునీరు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో మంచినీళ్ల కోసం బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన శ్రీరాం రాజగోపాల్ పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. దీంతో బాలికోన్నత పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేస్తూ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఉత్తర్వులు జారీచేసినట్లు చింతల వెంకట సీతారామయ్య తెలిపారు.

శ్రీచైతన్యలో 'యంపవర్ ఇండియా'

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు యంపవర్ ఇండియా అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయవాడ జోన్ ఆర్ఐ వినోద్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశ మేధాసంపదను విదేశాలలకు వెళ్లకుండా వీసాలు, ప్రోత్సాహకాలను నిషేధించడంతో పాటు చైనా వస్తువుల వాడకాన్ని తగ్గించాలని, అవినీతి నిర్మూలన చేయాలని కోరారు. పాఠశాలకు చెందిన విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, డీన్ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

15-18 వార్డుల్లో 'ప్రైవేట్' శానిటేషన్

ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్



అధికారులతో సమీక్షిస్తున్న ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్

జగ్గయ్యపేట: పట్టణంలో 15 నుంచి 18 వార్డుల వరకు జీవో 279 ప్రకారం పారిశుధ్య బాధ్యతలు ప్రైవేట్ సంస్థకు అప్పగించినట్లు ఇన్‌చార్జ్ చైర్మన్ మహ్మద్ అక్బర్ చెప్పారు. శానిటేషన్‌పై శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంచాలని ఆదేశించారు. సోమవారం చైర్మన్ చాంబర్‌లో ఇన్‌చార్జ్ చైర్మన్ పలు అంశాలపై సమీక్షించారు. పట్టణంలో పందుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, దోమల బెడద నిర్మూలనకు బైటెక్స్, ఫ్యాగింగ్‌లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ కమిషనర్ ఎస్ఎస్‌వీ అప్పారావు, ఏ.రాంబాబు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఎల్.ఎస్ అప్పారావు, ఏ.రాంబాబులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల అణచివేతకు సెక్షన్ 30 దుర్వినియోగం

రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రతినిధులు

జగ్గయ్యపేట: సెక్షన్ -30ని పోలీసులు దుర్వినియోగం చేస్తు ప్రజా ఉద్యమాలను అణిచి వేస్తున్నారని సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడ్డారు. జిల్లా సీఐటీయూ నేత డివి కృష్ణ, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మదార్‌సాహెబ్, ఎం.కేశవ రావు, హనుమంతు రావు, ఎన్.చలపతిరావు, డి.కుమార్, మీరా, న్యాయవాదులు బాపి రాజు, బసవయ్య, పీ.శ్రీనివాస రావు, అబ్బాస్ ఆలీ, రాజేశ్వరి, దీప్లా నాయక్‌లు పాల్గొని పోలీసుల దమన నీతిని ఖండించారు. నాడు స్వాతంత్ర్య సంగ్రామాన్ని అణిచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన సెక్షన్ 30ని నేడు పాలకపక్షాలకు అనుకూలంగా పోలీసులు అమలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నేత డీవీ కృష్ణ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	15.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	16.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	17.8.17 వరకు	08654 - 225666	9848824365

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

వత్సవాయి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 3,53,830 రూపాయల చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ పెద్ది రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు చిట్టూరి రమేష్, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు జవ్వాజి దశరదరామయ్య, ఎస్సీసెల్ నాయకులు మేడేపల్లి ఫ్రాన్సీస్, టీడీపీ నాయకులు చావా నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌పై చెక్కులను పంపిణీ చేస్తున్న మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి తదితరులు

అవినీతికి తావులేకుండా సేవలందించడం అభినందనీయం

వత్సవాయి : ప్రజాసమస్యలను చిత్తశుద్ధిగా పరిష్కరించిన ఉద్యోగులు ప్రజల హృదయాలలో ఎప్పుడు ఉంటారని ఎండీవో జయచంద్ర అన్నారు. సోమవారం స్థానిక సీఎస్ఐ దేవాలయంలో ఎంఆర్పీఎస్, దళితవాడ పెద్దల సహకారంతో ఉత్తమసేవా అవార్డు పొందిన ఎస్ఐ జేవీ వెంకటరమణకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పశ్చిమ కృష్ణాలో ఉత్తమ సేవా అవార్డులను సాధించిన ఎస్సైలను అభినందించారు. ఈ ప్రాంతంలో పేదవర్గాలకు అండగా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా సేవలందించడం అభినందనీయమన్నారు. ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఏఎంజీ కుక్కల సుదర్శనం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల లలిత, ఎంపీటీసీ సభ్యులు రాయల సైదమ్మ, నాగేంద్రం, ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్ మార్కపూడి వంశీ, మండల అధ్యక్షుడు రాయల మురళి, ఎంఈఎఫ్ నాయకులు ఏసుపోగు రవిబాబు, కుక్కల సురేష్, కుక్కల బాబూరావు, స్థానికులు పాల్గొన్నారు.

అనూహ్య స్పందన

వత్సవాయి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 907 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూలను స్థానిక కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శంకర్, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ సూర్యప్రకాశరావు, ఎస్‌బీఐ మక్కపేట బ్రాంచ్ మేనేజర్ క్రాంతి, ఎండీవో జయచంద్ర, ఈవో పీఆర్‌డీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలకు క్యూ కట్టిన అభ్యర్థులు

మఠం శివాలయంలో అన్నాభిషేకం

జగ్గయ్యపేట: పట్టణంలో మఠం శివాలయంలో శ్రావణమాస అమావాస్యను పురస్కరించుకుని కాశీ విశ్వేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు, 11 కేజీల అన్నంతో అన్నాభిషేకం నిర్వహించారు. అర్చకులు జి.సాయికుమారశర్మ స్వయంగా భక్తులతో అభిషేకం, అన్నాభిషేకం చేయించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.



అన్నంతో అలంకరించిన కాశీవిశ్వేశ్వరస్వామి

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 26, వంగ (గుండ్రం)22, బెండ 16, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 22, కాకర 14, బీర 15, క్యాబేజి 20, క్యారెట్ 45, దొండ 20, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 20, దోస 12, సొర 7/6, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 38/28, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు2.50, కంద 25, బీట్‌రూట్ 22, కీర దోస 20, ఫ్రెంచ్ బీన్స్ 58, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 12/6 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

చర్చిల మరమ్మతులు, ఆధునీకరణకు నిధుల మంజూరు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో వివిధ చర్చిల ప్రహరీల నిర్మాణానికి, మరమ్మతులు, ఆధునీకరణకు రూ.92లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎమ్మెల్యే టీడీ జనార్దన్ తెలిపారు. వత్సవాయి మండలం ఆళ్లూరుపాడులో ఆర్సీఎం చర్చి ప్రహరీకి రూ.2 లక్షలు, సెవెంత్‌డే అడ్వెంటిస్ట్ చర్చి ప్రహరీకి రూ.1.5 లక్షలు, కాకరవాయి సీఎస్ఐ చర్చికి రూ.5లక్షలు, పెంటేలవారి గూడెం ఆర్సీఎం చర్చికి రూ.5 లక్షలు, వత్సవాయి సియోన్ పెంతెకోస్తు చర్చిల ప్రహరీకి రూ.5 లక్షలు, పెనుగంచిప్రోలు మండలంలో లింగగూడెం పరిశుధ్య ఆంధ్రియ మందిరానికి రూ.4లక్షలు, అనిగండ్లపాడులో క్రీస్తు సంఘం చర్చికి రూ.2 లక్షలు, ఆల్‌మైటీ గాడ్ చర్చికి రూ.2.5 లక్షలు, ఫెలోషిప్ చర్చికి రూ.2 లక్షలు, డబ్ల్యూహెచ్‌ఎం ఆరాధన మందిరానికి రూ.2లక్షలు, ఏసు కరుణ మందిరానికి రూ.1.5 లక్షలు, జగ్గయ్యపేట మండలంలో అన్నవరం బీలీవర్స్ చర్చికి రూ.2 లక్షలు, బండిపాలెం బాప్టిస్ట్ చర్చికి రూ.4లక్షలు, గండ్రాయి కలవారి వెలుగు ప్రార్థనా మందిరానికి రూ.4లక్షలు, ఆర్సీఎం చర్చికి రూ.2లక్షలు, గౌరవరం ఆర్సీఎం చర్చికి రూ.2లక్షలు ప్రహరీల నిర్మాణానికి మంజూరైనట్టు తెలిపారు. వత్సవాయి ఎస్సీ లోకాలిటిలో సీఎస్ఐ చర్చి ఆధునీకరణకు రూ.20లక్షలు, గౌరవరం కమింగ్‌సూన్ చర్చి ఆధునీకరణకు రూ.10 లక్షలు, పాత వేమవరంలో సీఎస్ఐ చర్చి ఆధునీకరణకు రూ.6.50 లక్షలు, పెంతెకోస్తు చర్చికి రూ.5.5లక్షలు మంజూరైనట్టు తాతయ్య తెలిపారు. పై ప్రతిపాదనలను తాను ఎమ్మెల్సీ జనార్దన్‌తో కలిసి పంపినట్టు వివరించారు. దశల వారీగా నియోజకవర్గంలో అన్ని చర్చిల అభివృద్ధి, ప్రహరీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు.

బ్యాంక్ అధికారులకే పూర్తి బాధ్యత నివ్వాలి

వత్సవాయి: వివిధ కార్పోరేషన్‌ల ద్వారా మంజూరు చేస్తున్న రుణాలను అర్హులైన వారిని జన్మభూమి కమిటీ సంబంధం లేకుండా మంజూరు చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దామాల ప్రసాదరావు, అధ్యక్షుడు పాపినేని కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రుణాలు మంజూరు చేసే పూర్తి బాధ్యత బ్యాంక్ అధికారులకు ఇవ్వాలన్నారు. జన్మభూమి కమిటీలవల్ల నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. గతంలో రుణాలు మంజూరైన యూనిట్‌లపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగొల్లు గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎం నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభ

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలుకు చెందిన శ్రీ అయ్యప్ప సేవా సమితి గురుస్వామి కేవీఎన్ శర్మ సంతాప సభ సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఉమ్మినేని నరసింహారావు, కార్యదర్శి చింతల వెంకటసీతారామయ్య, మామిడి వెంకట వినాయకరావు, దివ్వెల భాస్కరరావు, వేమూరి కోటి, ఊట్ల నాగేశ్వరరావు, మాదల గోపయ్య, సమితి సభ్యులు పాల్గొన్నారు. కేవీఎన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

'చేగు'లో ఎంఆర్ వ్యాక్సినేషన్

స్థానిక చేగు విద్యాలయంలో సోమవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రిన్సిపాల్ ఆర్. నరసింహారావు పర్యవేక్షణలో విద్యార్థులకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది వ్యాక్సిన్లు వేశారు. లయన్స్ ప్రతినిధులు రవికుమార్, ఏ.ఎస్.రెడ్డి, జీ.ఎన్.రెడ్డి, అమరనాథ్ పాల్గొన్నారు. - **జగ్గయ్యపేట**

లబ్ధిదారుల ఇంటర్వ్యూలు వాయిదా

పెనుగంచిప్రోలు: మండలంలో ఈనెల 22వ తేదీన జరగాల్సిన బ్యాంక్‌ల ఇంటర్వ్యూలను 24వ తేదీకి వాయిదా వేసినట్లు ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో వివిధ కార్పొరేషన్‌ల రుణాల కోసం 22వ తేదీన కొణకంచి, పెనుగంచిప్రోలు ఆంధ్రా బ్యాంక్‌లు, కేడీసీసీ బ్యాంక్‌ల వారు ఇంటర్వ్యూలు నిర్వహించాల్సి ఉండగా బ్యాంకుల సమ్మెకారణంగా ఈ నెల 24వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత లబ్ధిదారులు విషయాన్ని గమనించాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సుబాబుల్ బకాయిలు చెల్లించాలి



మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులకు వినతి పత్రం అందజేస్తున్న ముండ్లపాడు రైతులు

పెనుగంచిప్రోలు: సుబాబుల్ బకాయిలు చెల్లించాలని కోరుతూ మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులను ముండ్లపాడు చెందిన రైతులు కోరారు. జేడీ రామాంజనేయులు సోమవారం ముండ్లపాడు సమీపంలోని సుబాబుల్ లారీ కాటాను పరిశీలించారు. విషయం తెలుసుకున్న ముండ్లపాడు రైతులు జేడీని కలిసి సుబాబుల్ బకాయిలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అంతా సన్న, చిన్నకారు రైతులమని తెలియజేశారు. సాధ్యమైనంత త్వరలో సుబాబుల్ రైతుల బకాయిలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జేడీ రామాంజనేయులకు వినతి అందజేశారు. సుబాబుల్ కొనుగోళ్లను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులు నలజాల రాము, రైతులు గుత్తా హనుమంతురావు, కూచి విష్ణు, ఏలూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఆహార సలహా సంఘ సమావేశం 24న

పెనుగంచిప్రోలు: మండల స్థాయి ఆహార సలహాసంఘ సమావేశం ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు పెనుగంచిప్రోలు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. విజయవాడ ఆర్డీవో అధ్యక్షతన జాతీయ ప్రజాపంపిణీ పథకం అమలు తీరుపై మండలస్థాయి ఆహార సలహాసంఘ సమావేశం జరుగుతుంది. సమావేశానికి సభ్యులు హాజరు కావాలని తహసీల్దార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ తపాల ఉద్యోగుల ధర్నా

జగ్గయ్యపేట: రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ గ్రామీణ తపాల ఉద్యోగులు సోమవారం స్థానిక పోస్టాఫీసు వద్ద ధర్నా చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను తక్షణం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు బి.రామారావు, ఎం. వెంకటరెడ్డి, గురవయ్య, రామదాస్, విక్రాంత్, రవి, ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

విద్యుత్

1. **విద్యుత్ ప్రవాహం ------**
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. **ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?**
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. **మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?**
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. **ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?**
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. **ఓం నియమం అనువర్తించకూడనిది?**
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్థ వాహకాలు

6. **ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?**
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. **ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?**
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. **1 KWH విలువ =**
ఎ) 36×10^5 J బి) 36×10^5 ev
సి) 36×10^6 J డి) 36×10^3 J

9. **వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో**
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. **ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?**
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. **విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?**
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. **ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?**
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. **స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?**
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. **ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?**
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. **పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?**
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ

16. **ప్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు**
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. **'గాస్' కు సమానమైన విలువ?**
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T

18. **రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి**
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. **అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?**
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. **సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?**
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు


21. **B, H, I ల సంబంధం?**
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. **కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?**
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. **ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?**
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. **సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?**
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. **ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------**
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. **ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?**
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. **ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----**
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. **100 w, 200V బల్బు నిరోధం ------**
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. **మానవుని నిరోధం సుమారు -------**
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. **ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం**
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. **3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?**
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. **శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?**
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. **మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------**
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. **రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?**
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. **టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?**
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. **ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?**
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. **కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?**
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. **షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?**
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. **విశిష్ట నిరోధానికి ప్రమాణం?**
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. **బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?**
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. **విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?**
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. **విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?**
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. **ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?**
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. **ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?**
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. **నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం**
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. **విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?**
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. **విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?**
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. **విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----**
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. **విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.**
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. **ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------**
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

ఆంధ్రజ్యోతి
17
నందిగామ
కృష్ణా ● మంగళవారం 22 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

శివాలయాల్లో విశేష పూజలు

నందిగామరూరల్ : మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. అరుదైన సోమవతి అమావాస్య కావడంతో దేవా లయాలలో భక్తులు బారులు తీరి స్వామిని దర్శిం చుకున్నారు. కూడలి సంగమేశ్వరస్వామి, రాఘవాపురం రామ లింగేశ్వరస్వామి, గోళ్లమూడి శంభులింగేశ్వరస్వామి ఆలయా లలో అర్చకులు రాజేష్‌శర్మ, సతీష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ పంచా మృత అభిషేకాలు, బిల్వార్చన, పుష్పార్చన చేశారు.


రామలింగేశ్వరస్వామి


నందిగామ యార్డులో మిర్చి కొనుగోళ్లను పరిశీలిస్తున్న జేడీ రామాంజనేయులు, చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

యార్డులోనే మిర్చిని అమ్ముకోవాలి

నందిగామ : మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు నందిగామ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని కొన సాగిస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు అన్నారు. సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 179 మంది రైతులు 12 పైగా టిక్కీల మిర్చిని యార్డుకు తీసుకువచ్చారు. వేలంలో అత్యధికంగా రూ.8400 ధర లభించింది. కొనుగోళ్లను పరిశీలించిన జేడీ రామాంజనేయులు రైతులతో మాట్లాడారు. యార్డులో సదుపాయాల గురించి ఆరా తీశారు. జేడీ మాట్లాడుతూ, రైతులు విధిగా యార్డులోనే మిర్చిని అమ్ముకోవాలని సూచించారు. బయట మార్కెట్‌లో దళారుల బారిన పడవద్దని సూచించారు. యార్డులో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు జేడీకి వివరించారు. కార్యదర్శి గోవింద తదితరులు పాల్గొన్నారు.

బురదకయ్యలుగా డొంకరోడ్లు

నందిగామరూరల్ : అల్పపీడనం వల్ల కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు డొంక రోడ్లు చిత్తడిగా మారాయి. మండలంలోని కంచల, పల్లగిరి, అంబారుపేట, రాఘవాపురం గ్రామాలలోని డొంక రోడ్లు బురదకయ్యలుగా మారాయి. ఎన్ఆర్ఈజీఎస్ పనుల ద్వారా చెరువు మట్టితో కొన్ని డొంకరోడ్లను అభివృద్ధి చేశారు. వర్షం పడడంతో ఆ రోడ్లపై నడిచే అవకాశం కూడా లేకుండా పోయింది. తక్షణమే సదరు రోడ్లపై గ్రావెల్ తోలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


రాఘవాపురం నుంచి అంబారుపేట వెళ్లే డొంకరోడ్డు


కంచల డొంక రోడ్డు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నందిగామరూరల్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు లబ్ధిదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మాగల్లు, పెద్దవరం, గోళ్లమూడి, సోమవరం గ్రామా లకు చెందిన 61 మంది లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేశారు. పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

వీరులపాడులో..

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు రుణాలకు సంబంధించి మండల కేంద్రం వీరులపాడులో జుజ్జూరు ఇండియన్ బ్యాంక్ పరిధిలోని నందలూరు, జుజ్జూరు, పొన్నవరం, జగన్నాథపురం, చెన్నారావుపాలెం, నరసిం హారావుపాలెం గ్రామాలకు చెందిన దరఖాస్తు దారులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వ హించారు. మొత్తం 549 మంది ఇం టర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీపీ జయ పాల్, జడ్పీటీసీ షేక్ షహనాజ్‌బేగం, ఎంపీడీవో రామకృష్ణతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

పేదలను ఖాళీ చేయిస్తే ఊరుకోం

నందిగామ : డీవీఆర్, ఉమా కాలనీ ప్రజలను ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని సీపీఐ నాయకుడు జరబన నాగేశ్వరరావు హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ, పట్టణంలోని డీవీఆర్, ఉమా కాలనీలో సర్వే నెంబర్ 323 దత్తం రాజు చెరువులో ఉందని, అక్కడ దశాబ్దాలుగా పేదలు ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారన్నారు. వారిని ఖాళీ చేయించి గృహ సముదాయాలు నిర్మించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. పేదలకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అం దజేశారు. సీపీఐ నాయకులు చుండూరు సుబ్బారావు, బండారు వెంక ట్రావు, పరుచూరి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

వీరులపాడు : ప్రతి పిల్లవానికి ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా వేయిం చాలని ఎంపీడీవో కె.రామకృష్ణ పేర్కొన్నారు. జుజ్జూరు పాఠశాల, జుజ్జూరు పంచాయతీ కార్యాలయం వద్ద చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి పిల్లవాడికి వ్యాక్సిన్ అందించాలన్నారు. గ్రామసర్పంచ్ బాణావత్ బిక్షాలి, పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమామ్ సాహెబ్, డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు, వైస్ ఎంపీపీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మీకోసంలో 186 అర్జీలు

కంచికచర్లలో సోమవారం మీ కోసం కార్యక్రమంలో మొత్తం 186 అర్జీలు వచ్చాయి. నివేశనస్థలాల కోసం 119, పక్కాగృహాల కోసం 21, రేషన్‌కార్డుల కోసం ఎనిమిది, జాతీయ కుటుంబ సంక్షేమ పథకం కోసం 20, పింఛన్ల కోసం 18 అర్జీలు వచ్చాయి. తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీఓ వైపీ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.
(కంచికచర్లరూరల్)


అర్జీలు తీసుకుంటున్న అధికారులు

నవరత్నాలను ప్రజలకు వివరించండి

నందిగామ : పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి జరగాలంటే వైఎస్‌జగన్ ముఖ్యమంత్రి కావాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. ఏడో వార్డులో సోమవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం జగన్ నవరత్నాలు ప్రకటించార న్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు నవరత్నాలను వివరించాలని కోరారు. వైసీపీ నాయకులు కత్తురోజు శ్రీనివాసాచారి, మాడుగుల నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్ : గృహోపకరణాలు దగ్ధం

నందిగామరూరల్ : చెరువుబజార్ ప్రాంతంలో షార్ట్‌సర్క్యూట్‌తో పలు ఇళ్లలో గృహోపకరణాలు కాలిపోయాయి. ఇళ్లలో ఫ్యాన్లు టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోవడంతో ప్రజలు ఆందోళన చెందారు. ట్రాన్స్‌కో ఏఈ రామారావును వివరణ కోరగా ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగిందన్నారు. వినియోగదారులు ఐఎస్ఐ ఫ్యూజ్ క్యారియర్, ఎంసీబీ స్టెబిలైజర్‌ను ఉపయోగిం చుకుంటే నష్టం జరగదన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్త్రీ విముక్తి ఘటన సభ్యుల ఆందోళన

సబ్సిడీపై నిత్యావసర సరుకులు అందించాలి

చందర్లపాడు : రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీపై అందజేయాలని స్త్రీముక్తి ఘటన జిల్లా కార్యదర్శి కామేశ్వరి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఘటన ఆధ్వర్యంలో మహిళలు సోమవారం ఆందోళన నిర్వహించారు. రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు కిరోసిన్, కందిపప్పు, నూనె ఇతర సరుకులు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ వంటి నిర్ణయాలు వెనక్కు తీసుకోవాలన్నారు. కొత్త మద్యం పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాగమల్లేశ్వరి, యాదాల వెంకట నరసమ్మ, చావా నాగేంద్రమ్మ, కోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజకుమారి

రెవెన్యూ సమస్యలు సత్వరం పరిష్కరించాలి

వీరులపాడు : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వీఆర్వోలు తక్షణం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. వీరులపాడు రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లోని కొద్దిపాటి సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. మీ ఇంటికి మీ భూమిలో వచ్చిన అర్జీలను పరిశీలించి రైతు సమస్యను నెలాఖరు నాటికి పరిష్కరింపచేయలన్నారు. వివిధ గ్రామాల వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందిద్దాం : చిరుమామిళ్ల

నందిగామ : రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు పాలకవర్గ సభ్యులు, అధికారులు చిత్తశుద్ధి పని చేయాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కోరారు. యార్డు కార్యాలయంలో ఏఎంసీ పాలకవర్గ తొలి సమావేశం జరిగింది. చిరుమామిళ్ల మాట్లాడుతూ, ప్రభుత్వం తమపై నమ్మకం ఉంచి పదవులు కట్ట బెట్టిందని, రైతుల ఆశలకు తగినట్టు పని చేయాల్సి ఉందన్నారు. సమన్వయంతో పని చేసి యార్డుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. సంతకు గేదెలు, జీవాలు తీసుకువచ్చే వారు విశ్రాంత తీసుకొనేందుకు కొత్తగా ఒక షెడ్డు నిర్మాణం చేపట్టాలని పాలకవర్గం తీర్మా నించింది. సంత విస్తరణ కోసం యార్డు సమీపంలో ఐదు ఎకరాల భూమిని ప్రభు త్వం కొనుగోలు చేసి యార్డుకు అప్ప గిం చాలని కోరారు. రైతుబజార్ వద్ద షాపులు నిర్మించి పండ్లు, పూల వర్తకులకు నామ మాత్రపు అద్దెతో షాపులు కేటాయించాలని తీర్మా నించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మహంకాళి కోటేశ్వరరావు, కార్యదర్శి గోవిందు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శివాలయాల్లో విశేష పూజలు

నందిగామరూరల్ : మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. అరుదైన సోమవతి అమావాస్య కావడంతో దేవా లయాలలో భక్తులు బారులు తీరి స్వామిని దర్శిం చుకున్నారు. కూడలి సంగమేశ్వరస్వామి, రాఘవాపురం రామ లింగేశ్వరస్వామి, గోళ్లమూడి శంభులింగేశ్వరస్వామి ఆలయా లలో అర్చకులు రాజేష్‌శర్మ, సతీష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ పంచా మృత అభిషేకాలు, బిల్వార్చన, పుష్పార్చన చేశారు.



రామలింగేశ్వరస్వామి



నందిగామ యార్డులో మిర్చి కొనుగోళ్లను పరిశీలిస్తున్న జేడీ రామాంజనేయులు, చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

యార్డులోనే మిర్చిని అమ్ముకోవాలి

నందిగామ : మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు నందిగామ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని కొన సాగిస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు అన్నారు. సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 179 మంది రైతులు 12 పైగా టిక్కీల మిర్చిని యార్డుకు తీసుకువచ్చారు. వేలంలో అత్యధికంగా రూ.8400 ధర లభించింది. కొనుగోళ్లను పరిశీలించిన జేడీ రామాంజనేయులు రైతులతో మాట్లాడారు. యార్డులో సదుపాయాల గురించి ఆరా తీశారు. జేడీ మాట్లాడుతూ, రైతులు విధిగా యార్డులోనే మిర్చిని అమ్ముకోవాలని సూచించారు. బయట మార్కెట్‌లో దళారుల బారిన పడవద్దని సూచించారు. యార్డులో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు జేడీకి వివరించారు. కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

పేదలను ఖాళీ చేయిస్తే ఊరుకోం

నందిగామ : డీవీఆర్, ఉమా కాలనీ ప్రజలను ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని సీపీఐ నాయకుడు జరబన నాగేశ్వరరావు హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ, ఏఐవైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ, పట్టణంలోని డీవీఆర్, ఉమా కాలనీలో సర్వే నెంబర్ 323 దత్తం రాజు చెరువులో ఉందని, అక్కడ దశాబ్దాలుగా పేదలు ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారన్నారు. వారిని ఖాళీ చేయించి గృహ సముదాయాలు నిర్మించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. పేదలకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అం దజేశారు. సీపీఐ నాయకులు చుండూరు సుబ్బారావు, బండారు వెంక ట్రావు, పరుచూరి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్త్రీ విముక్తి ఘటన సభ్యుల ఆందోళన

సబ్సిడీపై నిత్యావసర సరుకులు అందించాలి

చందర్లపాడు : రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీపై అందజేయాలని స్త్రీముక్తి ఘటన జిల్లా కార్యదర్శి కామేశ్వరి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఘటన ఆద్వర్యంలో మహిళలు సోమవారం ఆందోళన నిర్వహించారు. రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు కిరోసిన్, కందిపప్పు, నూనె ఇతర సరుకులు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ వంటి నిర్ణయాలు వెనక్కు తీసుకోవాలన్నారు. కొత్త మద్యం పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాగమల్లేశ్వరి, యాదాల వెంకట నరసమ్మ, చావా నాగేంద్రమ్మ, కోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బురదకయ్యలుగా డొంకరోడ్లు

నందిగామరూరల్ : అల్పపీడనం వల్ల కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు డొంక రోడ్లు చిత్తడిగా మారాయి. మండలంలోని కంచల, పల్లగిరి, అంబారుపేట, రాఘవాపురం గ్రామాలలోని డొంక రోడ్లు బురదకయ్యలుగా మారాయి. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల ద్వారా చెరువు మట్టితో కొన్ని డొంకరోడ్లను అబివృద్ధి చేశారు. వర్షం పడడంతో ఆ రోడ్లపై నడిచే అవకాశం కూడా లేకుండా పోయింది. తక్షణమే సదరు రోడ్లపై గ్రావెల్ తోలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



రాఘవాపురం నుంచి అంబారుపేట వెళ్లే డొంకరోడ్డు



కంచల డొంక రోడ్డు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నందిగామరూరల్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు లబ్ధిదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మాగల్లు, పెద్దవరం, గోళ్లమూడి, సోమవరం గ్రామా లకు చెందిన 61 మంది లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేశారు. పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

వీరులపాడులో..

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు రుణాలకు సంబంధించి మండల కేంద్రం వీరులపాడులో జుజ్జూరు ఇండియన్ బ్యాంక్ పరిధిలోని నందలూరు, జుజ్జూరు, పొన్నవరం, జగన్నాథపురం, చెన్నారావుపాలెం, నరసిం హారావుపాలెం గ్రామాలకు చెందిన దరఖాస్తు దారులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వ హించారు. మొత్తం 549 మంది ఇం టర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీపీ జయ పాల్, జడ్‌పీటీసీ షేక్ షహనాజ్‌బేగం, ఎంపీడీవో రామకృష్ణతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

వీరులపాడు : ప్రతి పిల్లవానికి ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా వేయిం చాలని ఎంపీడీవో కె.రామకృష్ణ పేర్కొన్నారు. జుజ్జూరు పాఠశాల, జుజ్జూరు పంచాయతీ కార్యాలయం వద్ద చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి పిల్లవాడికి వ్యాక్సిన్ అందించాలన్నారు. గ్రామసర్పంచ్ బాణావత్ భిక్షాలి, పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమామ్ సాహెబ్, డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు, వైస్ ఎంపీపీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజకుమారి

రెవెన్యూ సమస్యలు సత్వరం పరిష్కరించాలి

వీరులపాడు : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వీఆర్వోలు తక్షణం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. వీరులపాడు రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లోని కొద్దిపాటి సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. మీ ఇంటికి మీ భూమిలో వచ్చిన అర్జీలను పరిశీలించి రైతు సమస్యను నెలాఖరు నాటికి పరిష్కరింపచేయలన్నారు. వివిధ గ్రామాల వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

మీకోసంలో 186 అర్జీలు

కంచికచర్లలో సోమవారం మీ కోసం కార్యక్రమంలో మొత్తం 186 ఆర్జీలు వచ్చాయి. నివేశనస్థలాల కోసం 119, పక్కాగృహాల కోసం 21, రేషన్‌కార్డుల కోసం ఎనిమిది, జాతీయ కుటుంబ సంక్షేమ పథకం కోసం 20, పింఛన్ల కోసం 18 ఆర్జీలు వచ్చాయి. తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీఓ వైపీ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

(కంచికచర్లరూరల్)



అర్జీలు తీసుకుంటున్న అధికారులు

నవరత్నాలను ప్రజలకు వివరించండి

నందిగామ : పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి జరగాలంటే వై.ఎస్‌జగన్ ముఖ్యమంత్రి కావాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. ఏడో వార్డులో సోమవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం జగన్ నవరత్నాలు ప్రకటించార న్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు నవరత్నాలను వివరించాలని కోరారు. వైసీపీ నాయకులు కత్తురోజు శ్రీనివాసాచారి, మాడుగల నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్ : గృహోపకరణాలు దగ్ధం

నందిగామరూరల్ : చెరువుబజార్ ప్రాంతంలో షార్ట్‌సర్క్యూట్‌తో పలు ఇళ్లలో గృహోపకరణాలు కాలిపోయాయి. ఇళ్లలో ఫ్యాన్‌లు టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోవడంతో ప్రజలు ఆందోళన చెందారు. ట్రాన్స్‌కో ఏఈ రామారావును వివరణ కోరగా ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగిందన్నారు. వినియోగదారులు ఐఎస్ఐ ఫ్యూజ్ క్యారియర్, ఎంసీబీ స్టెబిలేజర్‌ను ఉపయోగిం చుకుంటే నష్టం జరగదన్నారు.

రైతులకు మెరుగైన సేవలందిద్దాం : చిరుమామిళ్ల

నందిగామ : రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు పాలకవర్గ సభ్యులు, అధికారులు చిత్తశుద్ధి పని చేయాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కోరారు. యార్డు కార్యాలయంలో ఏఎంసీ పాలకవర్గ తొలి సమావేశం జరిగింది. చిరుమామిళ్ల మాట్లాడుతూ, ప్రభుత్వం తమపై నమ్మకం ఉంచి పదవులు కట్ట బెట్టిందని, రైతుల ఆశలకు తగినట్లు పని చేయాల్సి ఉందన్నారు. సమన్వయంతో పని చేసి యార్డుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. సంతకు గేదెలు, జీవాలు తీసుకువచ్చే వారు విశ్రాంత తీసుకొనేందుకు కొత్తగా ఒక షెడ్డు నిర్మాణం చేపట్టాలని పాలకవర్గం తీర్మా నించింది. సంత విస్తరణ కోసం యార్డు సమీపంలో ఐదు ఎకరాల భూమిని ప్రభు త్వం కొనుగోలు చేసి యార్డుకు అప్ప గిం చాలని కోరారు. రైతుబజార్ వద్ద షాపులు నిర్మించి పండ్లు, పూల వర్తకులకు నామ మాత్రపు అద్దెతో షాపులు కేటాయించాలని తీర్మా నించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మహంకాళి కోటేశ్వరరావు, కార్యదర్శి గోవిందు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
నందిగామ
కృష్ణా ● మంగళవారం 22 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : ఆనందో బ్రహ్మ
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : నేనేరాజు నేనే మంత్రి స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	20 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	20 వరకు	275238	9848824365


అభివృద్ధికి నోచుకోని 12వ వార్డు శ్రీవిద్య పాఠశాల రోడ్డు..


మురుకి కూపంలా రెండో వార్డు రోడ్డు


అభివృద్ధికి నోచుకోని 14వ వార్డులోని రోడ్డు


అధ్వానంగా బుడబుక్కల కాలనీలోని రోడ్డు

గుత్తేదారుల నిర్లక్ష్యం

● రూ.కోటి నిధులిచ్చినా పనులు ప్రారంభించని వైనం ● అధికారుల చోద్యం ● ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు ● మళ్లీ నిధులు మురిగిపోయే పరిస్థితి

మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం పట్టణ ప్రజలకు శాపంగా మారింది. అభివృద్ధి పనులకు కోటి రూపాయలు కేటాయించి కూడా గుత్తేదారులతో పని చేయించలేని నిస్సహాయ స్థితిలో మునిసిపల్ యంత్రాంగం ఉంది. సాక్షాత్తూ ఎమ్మెల్యే సౌమ్య పలు మార్లు హెచ్చరించినా అధికారుల పని తీరులో మార్పు రాలేదు. పని చేయని గుత్తేదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

నందిగామ : పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కోసం 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి గత సంవత్సరం సుమారు కోటి రూపాయల నిధులు కేటాయించారు. బలహీన వర్గాల ప్రజలు ఉండే ప్రాంతాలలో అత్యవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. కొందరు గుత్తేదారులు పోటీపడి 18 నుంచి 20 శాతం తక్కువతో టెండర్లు దక్కించుకున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి సాంకేతిక అనుమతులు లభించినా సంవత్సర కాలంగా పనులు ప్రారంభించ లేదు. టెండర్ దక్కించుకొని పనులు ప్రారంభించని గుత్తేదారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేష్టలుడికి చూస్తున్నారు. పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాల్సిన అధికారులు ఆపని చేయకపోవడంతో గుత్తేదారులు ఆడింది ఆట.. పాడింది పాటగా మారింది.

పట్టణంలోని రెండో వార్డు బుడబుక్కల కాలనీలో సుదీర్ఘకాలంగా రోడ్లు, మంచినీటి సమస్య ఉంది. కాలనీ వాసులు పలు మార్లు శాసనసభ్యురాలికి విన్నవించుకోవడంతో ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు 15 లక్షల రూపాయలు కేటాయించారు. ఇంత వరకూ ఆ పనులు ప్రారంభించ లేదు. దీంతో కాలనీ వాసులు పలు మార్లు జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తక్షణమే పనులు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చారు.

ఎనిమిదో వార్డు రైతుపేట డౌన్ బీసీ ఏరియాలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.8 లక్షలు కేటాయించారు. ఆ పని కూడా ఇంకా ప్రారంభించలేదు. 12వ వార్డు శ్రీవిద్య పాఠశాల రోడ్డుకు రూ.10 లక్షలు కేటాయించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై చినుకుపడితే నడిచే పరిస్థితి లేదు. ఆ ప్రాంత వాసులు అధికారులతో పాటు నేరుగా గుత్తేదారుడిని కూడా త్వరగా పనులు చేపట్టాలని ప్రాధేయపడుతున్నా ఇంత వరకూ పనులు మొదలు పెట్టలేదు. 14వ వార్డు వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.8 లక్షలు కేటాయించారు. 1, 20 వార్డులలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం పైప్‌లైన్ నిర్మాణానికి రూ.10లక్షలు కేటాయించారు. వీటితో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు సుమారు కోటి రూపాయల నిధులు కేటాయించారు. గుత్తే దారులు టెండర్ దక్కించుకొని పనులు ప్రారంభించలేదు. దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లాభం తక్కువ కావడంతోనే...

నందిగామ మునిసిపాలిటీలో ఇప్పటి వరకూ చేపట్టిన కోట్లాది రూపాయల పనులు పూర్తిగా నామినేషన్ పద్ధతిలోనే జరిగాయి. ప్రతి పనికీ రూ.5లక్షల లోపు నిధులు కేటాయించి వాటిని నామినేషన్ పద్ధతిలో కౌన్సిలర్లకు కట్టబెట్టడంతో పనులు వేగంగా పూర్తి చేశారు. సిబ్బందికి కూడా ముడుపులు ఇచ్చి బిల్లులు వేగంగా చేసుకున్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులు నామినేషన్‌పై కేటాయించడం సాధ్యం కాకపోవడంతో విధి లేని స్థితిలో టెండర్లు పిలిచారు. గుత్తేదారులు భారీ లెస్‌తో టెండర్లు దక్కించుకున్నారు. లాభం తక్కువ వచ్చే పనిని ముందు చేయడం ఇష్టం లేని గుత్తేదారులు పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నారు. మామూళ్లు కూడా తక్కువ వస్తాయన్న ఆలోచనతో అధికారులు కూడా చొరవ చూపడం లేదు. గతంలో ఇదే తరహాలో పనులు చేపట్టకుండా జాప్యం చేయడం వల్ల 14వ ఆర్థిక సంఘం నిధులు కోటిన్నర వెనక్కు వెళ్లాయి. మరలా అదే కథ పునరావృతం కానుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మునిసిపల్ పాలకవర్గ సభ్యులు స్పందించి సత్వరమే అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పోలీస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నందిగామ : పోలీస్ యాప్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)ను ఉపయోగించుకొని ప్రజలు దొంగతనాలు నివారించాలని నందిగామ సీఐ పివి రమణ సూచించారు. పట్టణంలో దొంగతనాల నివారణకు రూపొందించిన పోలీస్ యాప్‌పై జేడీఎంఎం కళాశాలలో ఆయన అవగాహన కల్పించారు. ఈ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకొని తమ ఇళ్లకు రక్షణ కల్పించుకోవాలన్నారు. వేరే ఊరు వెళ్లేటప్పుడు యాప్ ద్వారా మెసేజ్ పంపితే సదరు ఇళ్లకు తాము రక్షణ కల్పిస్తామని చెప్పారు. ఈవిషయాన్ని విద్యార్థులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఎస్సైలు తులసీరామకృష్ణ, ఏసోబు, జేడీఎంఎం కళాశాల అధినేత ప్రసాద రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన


అగ్నిప్రమాదాల నివారణపై సూచనలిస్తున్న ఫైర్ అధికారి వి.భాస్కరరావు

నందిగామ : అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు సంయమనంతో వ్యవహరిస్తే నష్టం నుంచి బయటపడవచ్చని నందిగామ ఇన్‌చార్జి ఫైర్ అధికారి వి.భాస్కరరావు సూచించారు. మదర్ థెరిసా వైద్యశాలలో అగ్నిప్రమాదాల నివారణపై సోమవారం సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. తొలుత అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలని, ఫైర్ నియంత్రణ పరికరాలను ఉపయోగించి కొంత మేర అగ్ని ప్రమాదాలు నివారించ వచ్చన్నారు. తమను తాము రక్షించుకుంటూనే రోగులను రక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణానికి స్థల పరిశీలన


రాఘవాపురం వద్ద ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న సౌమ్య

నందిగామ: పట్టణంలోని పేదలకు జీప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సౌమ్య సోమవారం స్థల పరిశీలన చేశారు. ఉమా కాలనీలో నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావించడంతో కాలనీ వాసులు ఆమెను కలసి వినతి పత్రం అందజేశారు. తమను ఖాళీ చేయించి ఇళ్ల నిర్మాణం చేపట్టరాదని కోరారు. దీనిపై స్పందించిన సౌమ్య ఎవరికీ అన్యాయం జరగనీయనని మాట ఇచ్చారు. ఈ నేపథ్యంలో పట్టణ శివారులోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. రాఘవాపురం, హనుమంతుపాలెం గ్రామాల వద్ద స్థలాలను పరిశీలించారు. సాధ్యమైన మేర గృహ సముదాయాన్ని వేరే ప్రాంతంలో నిర్మించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	39	39	ఉల్లిపాయలు	23	21
వంగ	26	26	గోరు చిక్కుళ్లు	20	20
బెండ	15	16	దోస	10	10
పచ్చిమిర్చి	19	19	సొరకాయ	8	8
బజ్జీ మిర్చి	20	20	అరటికాయ	8	8
కాకర	12	13	చామ దుంప	26	25
బీర	14	14	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	19	17	కంద	25	26
క్యాబేజి	20	19	బీట్‌రూట్	22	22
క్యారెట్	46	46	కీరదోస	20	20
దొండ	20	20	బీన్స్	58	58
బంగాళ దుంప	14	14	కాప్సికం	48	45
			చిలకడ దుంప	22	26

జడ్పీ పాఠశాలలో ఎమ్మెల్యే తనిఖీ



నందిగామ : పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం నేరుగా విద్యార్థుల వద్దకు ప్రశ్నలు వేశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలకు కావల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, ఉత్తమ విద్యను అందించాలని కోరారు. మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాలకు స్థలం కేటాయింపు

నందిగామ : పట్టణంలో ఆయుష్ ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈ వైద్యశాల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.40 నిధులు కేటాయించారు. ఎన్ఎస్‌పీ కాలనీలోని ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తూ ఈమేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థల పత్రాలను ఆయుష్ ప్రతినిధులకు ఎమ్మెల్యే సౌమ్య అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, బీసీ నాయకుడు దాసరి ప్రభు, డాక్టర్ కాపా భానుప్రసాద్, తహసీల్దార్ రామకృష్ణ, ఆయుష్ వైద్యశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్‌ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,250 (కేజీ)

డ్రైనేజీ నిర్మాణం చేయాలి



చిల్లకల్లు పంచాయతీ పరిధిలోని వేదాద్రి రోడ్డులో పాలకేంద్రం వెనుక వీధిలో పక్కా డ్రెయిన్ కోసం కాలవలను తవ్వి వదిలివేయడంతో ఆ వీధిలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ డ్రెయిన్ ఏర్పాటు చేస్తామని, ఇళ్లముందు మెట్ల మార్గా లను తొలగించడంతో పనులు చేపట్టక పోవడంతో బయటకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నామని, రాత్రి వేళ్లలో తీవ్ర ఇబ్బందిగా ఉందని, తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి డ్రెయిన్ నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

గోతులకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మండలంలోని అగ్రహారం గ్రామంలో వర్షాలకు పడిన గోతులకు అధికారులు మరమ్మతులు చేశారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో 'గోతులను పూడ్చండి' అని వచ్చిన కథనంపై అధికారులు తాత్కాలికంగా ఆ గోతులను పూడ్చి వేశారు. **- జగ్గయ్యపేటరూరల్**

మొక్కలను తొలగించాలి



ముక్త్యాల కృష్ణానది ఉత్తర వాహిని వ్యూ పాయింట్ గోడకు రావి మొక్కలు మెలిచాయి. మొగ్గదశలోనే వాటిని తొలగించకపోతే గోడలు బీటలు వారే ప్రమాదం ఉందని, తక్షణం పంచాయతీ అధికారులు స్పందించి అ మొక్కలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

చంద్రన్న బీమా చెక్ అందజేత

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్థానిక సత్యనారాయణపురంకు చెందిన షేక్ హుస్సేన్ కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన రూ. 5లక్షల పరిహారాన్ని ఎమ్మెల్యే తాతయ్య సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ, శ్రీరాం చినబాబు, కౌన్సిలర్లు కొండా, కొండలు, శౌరి, ఇజాజ్, యార్డు డైరెక్టర్ మీసాల చిట్టిబాబు, గోపాల్, అక్బర్, తదితరులుపాల్గొన్నారు. **- జగ్గయ్యపేట**



ధర్మవరప్పాడుతండా వాసుల ఇక్కట్లు

◆ మౌలిక సదుపాయాల కొరత ◆ అంతర్గత రహదారులకు డ్రైనేజీలు నిల్ ◆ దోమల స్వైర విహారం



గ్రామ పంచాయతీ భవనం



డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఇళ్లముందు మురుగు గుంతలు



పూడిక తీయకపోవడంతో డ్రైనేజీలో పెరిగిన మొక్కలు

జగ్గయ్యపేటరూరల్: గ్రామపంచాయతీలలో నిధులు లేక ప్రజలు ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే మండల పరిధిలోని అత్యధిక రెవెన్యూ ఉన్న ధర్మవరప్పాడుతండా ప్రజలు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడటం గమనార్హం. అంతర్గత రహదారులకు డ్రైనేజీలు లేకపోవడం, ఉన్న డ్రైనేజీలలో పూడిక తొలగించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు లేకపోవడంతో వారి గృహాల ముందే గుంతలను ఏర్పాటు చేసుకుని ఆ గుంతలలోకి ఇంట్లో వాడే నీరు వదలడంతో అవిపోయే మార్గం లేక దుర్గంధం వెదజల్లడంతో దోమలు కూడా తిరుగుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సాగర్ కాల్వ గట్లు విధ్వంసం చేసిన వారిపై చర్యలు

ఎన్ఎస్పీ ఈఈ శ్రీనివాస్ హెచ్చరిక

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ఎన్ఎస్పీ డివిజన్ పరిధిలోని డీవీఆర్ బ్రాంచి కెనాల్, ధాములూరు మేజర్ కెనాల్ పరిధిలో అనేక చోట్ల కట్టలను ధ్వంసంచేసి సాగు చేస్తున్న కౌలు రైతులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎన్ఎస్పీ ఈఈ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిధులతో ఇటీవల కాల్వకట్టలకు లైనింగ్ పనులు చేశామని, కట్టలను పటిష్టపరచామని వాటిని కూడా ధ్వంసం చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కొందరు రైతులు పొలాలకు మోటార్లను ఏర్పాటు చేసుకునేందుకు కట్టలపై మధ్యలో వాహనాల రాకపోకలకు అడ్డంగా విద్యుత్ స్తంభాలను పాతారని చెప్పారు. కోట్ల రూపాయలు వెచ్చించి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సాగర్‌కాల్వలను అభివృద్ధి, మరమ్మతులు చేస్తుంటే రైతులు ఈ విధంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం దారుణమన్నారు. కట్టలను ఆక్రమించిన, ధ్వంసం చేసిన రైతులను గుర్తించామని వారు వాటిని సరిదిద్దకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్వో ప్లాంట్ మంజూరు

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని ఎస్ఎస్పీఎం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కృషితో ఆర్వో వాటర్‌ప్లాంట్ మంజూరైనట్లు టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య తెలిపారు. ఇటీవల పెనుగంచిప్రోలు పర్యటనకు వచ్చిన శ్రీరాం రాజగోపాల్‌కు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తాగునీరు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో మంచినీళ్ల కోసం బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన శ్రీరాం రాజగోపాల్ పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. దీంతో బాలికోన్నత పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేస్తూ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఉత్తర్వులు జారీచేసినట్లు చింతల వెంకట సీతారామయ్య తెలిపారు.

శ్రీచైతన్యలో 'యంపవర్ ఇండియా'

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు యంపవర్ ఇండియా అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయవాడ జోన్ ఆర్ఐ వినోద్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశ మేధాసంపదను విదేశాలలకు వెళ్లకుండా వీసాలు, ప్రోత్సాహకాలను నిషేధించడంతో పాటు చైనా వస్తువుల వాడకాన్ని తగ్గించాలని, అవినీతి నిర్మూలన చేయాలని కోరారు. పాఠశాలకు చెందిన విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, డీన్ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

15-18 వార్డుల్లో 'ప్రైవేట్' శానిటేషన్

ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్



అధికారులతో సమీక్షిస్తున్న ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్

జగ్గయ్యపేట: పట్టణంలో 15 నుంచి 18 వార్డుల వరకు జీవో 279 ప్రకారం పారిశుధ్య బాధ్యతలు ప్రైవేట్ సంస్థకు అప్పగించినట్టు ఇన్‌చార్జ్ చైర్మన్ మహ్మద్ అక్బర్ చెప్పారు. శానిటేషన్‌పై శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంచాలని ఆదేశించారు. సోమవారం చైర్మన్ చాంబర్‌లో ఇన్‌చార్జ్ చైర్మన్ పలు అంశాలపై సమీక్షించారు. పట్టణంలో పందుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, దోమల బెడద నిర్మూలనకు బైటెక్స్, ఫ్యాగింగ్‌లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ కమిషనర్ ఎస్ఎస్వీ అప్పారావు, ఏ.రాంబాబు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఎల్.ఎస్ అప్పారావు, ఏ.రాంబాబులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల అణచివేతకు సెక్షన్ 30 దుర్వినియోగం

రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రతినిధులు

జగ్గయ్యపేట: సెక్షన్ -30ని పోలీసులు దుర్వినియోగం చేస్తు ప్రజా ఉద్యమాలను అణిచివేస్తున్నారని సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడ్డారు. జిల్లా సీఐటీయూ నేత డివి కృష్ణ, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మదార్‌సాహెబ్, ఎం.కేశవ రావు, హనుమంతు రావు, ఎన్.చలపతిరావు, డి.కుమార్, మీరా, న్యాయవాదులు బాపి రాజు, బసవయ్య, పీ.శ్రీనివాస రావు, అబ్బాస్ ఆలీ, రాజేశ్వరి, దీప్లా నాయక్‌లు పాల్గొని పోలీసుల దమన నీతిని ఖండించారు. నాడు స్వాతంత్ర్య సంగ్రామాన్ని అణిచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన సెక్షన్ 30ని నేడు పాలకపక్షాలకు అనుకూలంగా పోలీసులు అమలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నేత డీవీ కృష్ణ

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 21వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 21వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల - ఆనందోబ్రహ్మ
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా



ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న మీర్జాపురం రైతులు

వాగుడొంకను రోడ్డుగా మార్చవద్దు

నూజివీడు రూరల్: మీర్జాపురంలో వ్యవసాయం, పాడిసాగుచేసుకునేందుకు గ్రామంలోని తాళ్ళకుంట చెరువు ఉపయోగపడుతుందని, ఈ చెరువుకు అనుసంధానంగావున్న వాగుడొంకను పూడ్చిరోడ్డుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని దీనివల్ల తాము జీవనోపాధికోల్పోకుండా చూడాలని నూజివీడు ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీర్జాపురం గ్రామరైతులు మాట్లాడుతూ తాళ్ళకుంట చెరువుమీదుగా 150నుంచి 200 అడుగుల రోడ్డువేసి మీర్జాపురం ఎమ్ఎన్‌కె రోడ్డుకు అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తున్నందున తమకు నష్టం జరుగుతుందని ఈ పనులను ఆపివేయాలంటూ కోరారు.



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందిస్తున్న ముద్దరబోయిన

పసికందు వైద్యానికి సీఎం సహాయం

నూజివీడు టౌన్: నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన పదినెలల పసికందు హ్యాడ్రోగంతో బాధపడుతుండగా వైద్యఖర్చులనిమిత్తం సీఎం రిలీఫ్‌పండ్ నుంచి అడ్వాన్స్‌గా రూ.లక్షా80వేలు మంజూరుపత్రాన్ని బాలికతల్లిదండ్రులు కె.కృష్ణాచారి దంపతులకుసోమవారం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షకార్యదర్శులు లాయర్‌కుమార్, ఎం.కృష్ణంరాజు, మాజీమున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పసుపులేటి జగన్‌మోహన్‌రావు, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.



నోటుపుస్తకాలను పంపిణీచేస్తున్న అట్లూరిరమేష్

నోటు పుస్తకాల పంపిణీ

ముసునూరు: పల్లెర్లమూడి అట్లూరిరమేష్‌ఛారిటబుల్‌ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని డీసీ ఛైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు, బలివేఆలయ ఛైర్మన్ మానం గంటేశ్వరరావులు అన్నారు. వేల్పుచర్ల హరిజనవాడలోవున్నఎంపీయుపీపాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ట్రస్ట్‌ఆధ్వర్యంలో సోమవారం ట్రస్ట్‌ఛైర్మన్ అట్లూరిరమేష్ నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మానంవిజయ్‌కుమార్, గరికముక్కు నాని, ట్రస్ట్‌కార్యదర్శి మోరంపూడి జయరామ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గొల్లపల్లిలో నీటితో నిండివున్న ఆటస్థలం



యనమదల్లో అసంపూర్తిగా ఆటస్థలం పనులు



మీర్జాపురం హైస్కూల్లో కొనసాగుతున్న ఆటస్థలం పనులు

నత్తనడకగా ఆటస్థలాల అభివృద్ధి పనులు

- ఒక్క పాఠశాలలో కూడా పూర్తికాని క్రీడా ప్రాంగణాలు
- నూజివీడు మండలంలో దుస్థితి

(నూజివీడు రూరల్)

నూజివీడు మండలంలోని ప్రభుత్వపాఠశాలల్లో ఆటస్థలాల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండునెలలక్రితం ఆటస్థలాల అభివృద్ధికి నిధులు మంజూరుకాగా ఆయాగ్రామ పంచాయతీల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. మండలంలోని గొల్లపల్లి, మీర్జాపురం, పల్లెర్లమూడి, యనమదల, అన్నవరం, దిగవల్లి గ్రామాల్లోని జిల్లాపరిషత్‌వున్నత పాఠశాలల్లో ఆటస్థలాల అభివృద్ధికి ఒక్కొక్క ఆటస్థలానికి రూ.2లక్షల92వేలనుంచి రూ.4లక్షల వరకు నిధులు మంజూరు అయ్యాయి. గతనెలలో పనులు ప్రారంభించినా ఇప్పటివరకు ఒక్క పాఠశాలలో కూడాక్రీడా ప్రాంగణాలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. మీర్జాపురం జిల్లాపరిషత్‌వున్నత పాఠశాలలో మాత్రమే 50శాతానికి పైగా నిర్మాణం పూర్తిఅయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్రీడాప్రాంగణాల అభివృద్ధికి చర్యలు తీసుకుని త్వరితగతిన వీటినిపూర్తిచేసి విద్యార్థులు ఆడుకునేందుకు వీలుకల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఎస్టీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

ముసునూరు ఎస్సీకాలనీలో ఎంపీడీవో విస్తృత పర్యటన

ముసునూరు: ముసునూరు ఎస్సీకాలనీలో పలుసమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీవాసులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్న నేపధ్యంలో సోమవారం సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ, ఎంపీడీవో కె.పార్థసారథి, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావులు కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో రహదారులు, డ్రెయినేజీలు, వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీవాసులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షంపడితే రహదారుల్లో నడిచేపరిస్థితి లేదని, కాలనీలో నిర్మించిన సీసీరోడ్లకు డ్రెయినేజీలేక ఇళ్ళల్లోకి నీరుచేరుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని ఈ సమస్యలను పరిశీలించిన ఎంపీడీవో మాట్లాడుతూ సీసీరోడ్లకు ఇరువైపుల డ్రెయినేజీ పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా 2017-18 సంవత్సరంలో సీసీరోడ్లనిర్మాణాలకు మంజూరైన నిధులతో సత్వరమే రోడ్డునిర్మాణాలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కాలనీలోని మౌలికసదుపాయాల కల్పనకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ప్రణాళికబద్ధంగా దోమలనివారణ మందులను పిచికారి చేయించాలని, కాలనీలో పారిశుధ్యమెరుగుకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పత్తిపాటికిషోర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీకాలనీలోని సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్, ఎంపీడీవో తదితరులు

కళాశాల భూమికి నష్ట పరిహారం ఇప్పించాలి

మీ కోసంలో ఎమ్డీ కళాశాల ప్రిన్సిపాల్ వినతి

నూజివీడు: ప్రజాసమస్యల పరిష్కారవేదిక మీకోసం కార్యక్రమంలో మొత్తం 12 అర్జీలు అందినట్లు నూజివీడు ఆర్డీవోకార్యాలయ సూపరింటెండెంట్ బి.ఎల్.ఎన్ రాజకుమారి తెలిపారు. ఈ సందర్భంగా నూజివీడు ఎమ్డీ జూనియర్‌కళాశాల స్థలం బైపాస్‌రోడ్డు నిర్మాణంలో రెండుగా చీలిపోతోందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత బైపాస్‌రోడ్డుకాంట్రాక్టరే ప్రహరీనిర్మించాల్సి ఉండగా, ఎటువంటి ప్రహరీనిర్మాణం చేయడం లేదని, మరోవైపు భూమికోల్పోతున్న కళాశాలకు ఎటువంటి నష్టపరిహారం రాలేదంటూ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా స్థానిక గాంధీనగర్‌కు చెందిన పరిమిలక్ష్మి ముక్కొల్లుపాడు గ్రామంలో రెండున్నర ఎకరాలస్థలం మంజూరుచేయగా, ఇప్పటికి స్థలాన్ని అప్పగించలేదని ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీఅధికారి ఎం.ఎస్ బాలయోగి, ఎంపీడీవో పి.అనురాధ, వైద్యఅధికారిణి కె.ఏమణి, ఐకేపీ అధికారి డి.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారిణి జె.భవానీ, ఏసీడీపీవో భానుమతి తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న సూపరింటెండెంట్ రాజకుమారి

ఇంటర్వ్యూ

త్వరలో మళ్లీ డ్వాక్రా బజారు ఏర్పాటు

వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు

(నూజివీడు రూరల్)



ప్రశ్న: నూజివీడు మండలంలో డ్వాక్రాబజారు ఏర్పాటుచేశారు? కాని అది మధ్యలోనే ఆగిపోవడానికి గల కారణాలు ఏమిటి?

జ: నూజివీడుమండల పరిధిలో ఏర్పాటు చేసిన డ్వాక్రాబజారు ముసునూరు మహిళా సంఘాలకు చెందినది. కొన్నికారణాల వల్ల వారు డ్వాక్రాబజారు నిర్వహణను నిలిపివేశారు. దీనిస్థానంలో నూజివీడుమండలం మహిళాసంఘాలతో త్వరలో డ్వాక్రాబజారును ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు ఎంతవరకు జరిగింది?

జ: డ్వాక్రా మహిళాసంఘాలు, గ్రామాల్లోని రైతులతో మాట్లాడి 162 ఎకరాల్లో పశుగ్రా సక్షేత్రాలు ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.రైతులతో అగ్రిమెంట్‌కూడా చేసుకుని ఆన్‌లైన్ చేశాం.

ప్రశ్న: మహిళాసంఘాలకు గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు సక్రమంగా నిర్వహిం చటం లేదనే విమర్శ ఉంది.

జ: గ్రామాల్లో ప్రతినెల రెండుసార్లు గ్రామసంఘాల సమావేశాలను నిర్వహిస్తున్నాం. కొన్నిగ్రామసమాఖ్య సంఘాల సమావేశాలకు నేనుకూడా హాజరవుతున్నాను, నూజివీడు మండలంలో మొత్తం 1620 సంఘాలు ఉన్నాయి.

పనులు పరిశీలన

ముసునూరు: అంగన్‌వాడీనూతన భవననిర్మాణ పనులను నాణ్యతాప్రమాణాలతో చేయాలని పంచాయతీరాజ్ ఏఈ కృష్ణారావు అన్నారు. సోమవారం గుళ్ళపూడి నిర్మిస్తున్న నూతనఅంగన్‌వాడీ భవననిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 23
బెండ - రూ.17
బీర - రూ.14
కాకర - రూ.13
టమాట - రూ.41
పచ్చిమిర్చి - రూ.22
బంగాళదుంప - రూ.16
చామదుంప - రూ.29
ఉల్లిపాయలు - రూ.24
దోస - రూ.14
కంద - రూ.28
క్యారెట్ - రూ.28
దొండ - రూ.23
ఆకుకూర కట్టలు - రూ.2
చిక్కుడు - రూ.30
బీట్‌రూట్ -25
బీన్స్ - రూ.60

ఇంటర్వ్యూలు వాయిదా

ఆగిరిపల్లి: స్థానిక మండలప రిషత్ కార్యాలయంలో మంగళ వారం కన్వర్జన్సీ రుణాల కోసం నిర్వహించనున్న ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు ఎంపీడీవో గౌసియాబేగం చెప్పారు.






బురదకయ్యలుగా మీర్జాపురం శివారు కండ్రికగొల్లగూడెంలో అంతర్గత రహదారులు

ఇలా ఉన్నా అభివృద్ధి పట్టదా?

- కండ్రికగొల్లగూడెంలో బురదకయ్యలుగా అంతర్గత రహదారులు
- అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టని ప్రజల బాధలు
- నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని భగ్గుమంటున్న గ్రామస్థులు

(నూజివీడు రూరల్)

నూజివీడుమండలం మీర్జాపురం గ్రామశివారులో కండ్రికగొల్లగూడెం గ్రామంలో అంతర్గత రహదారులు పూర్తిగా అధ్వాన్నంగా తయారైనా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. బురదకయ్యలుగా మారిన రోడ్లతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇటు ప్రభుత్వాధికారులు అటు ప్రజాప్రతినిధులు ఏ మాత్రం ఈ గ్రామం పై దృష్టిసారించకపోవడంతో కండ్రికలో అభివృద్ధి అగమ్యగోచరంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో నీరు-ప్రగతి కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టినా గ్రామంలో అంతర్గత రహదారులకు ఒక ట్రక్కు గ్రావెల్‌కూడా తోలకపోవడం గ్రామ అభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని గ్రామస్థులు భగ్గుమంటున్నారు. గత రెండురోజులుగా మండలంలో కురుస్తున్న ఓమోస్తారువర్షానికి కండ్రికగొల్లగూడెం గ్రామంలో అంతర్గత రహదారులన్ని చిత్తడిగా మారడంతో పాటు చిన్నపాటి చెరువును తలపించేవిధంగా రహదారులు తయారయ్యాయి. వర్షంతగ్గినా పాదచారులు సైతం నడిచేందుకు అనువుగా లేకుండా రహదారులు బురదకయ్యలుగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థులు తాము ఇళ్ళలోనుంచి బయటకువచ్చే పరిస్థితి గత రెండురోజులుగా లేదని ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర,రాష్ట్రప్ర భుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల్లో అంతర్గత రహదారులు, మౌలికసదుపాయాల కల్పనకు 14వ ఆర్థికసంఘం నిధులు మంజూరు చేసినప్పటికి ఈ గ్రామంలో సీసీరోడ్లు నిర్మాణం చేపట్టకపోవడం పై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీపాలకులు, అధికారులు కండ్రికగొల్లగూడెంలో అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ప్రముఖ సినీ థియేటర్లకు విద్యుత్ కట్

నూజివీడు: నూజివీడులో ప్రముఖసినీథియేటర్లు ద్వారకా, తిరుమలకు విద్యుత్‌శాఖ అధికారులు ఫవర్‌కట్‌చేశారు. ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్‌అప్పారావు కుటుంబసభ్యులకు చెందిన ఈ థియేటర్లకు సంబంధించి విద్యుత్‌బకాయిలు చెల్లించటం లేదనే కారణంగా ట్రాన్స్‌కోఅధికారులు ఫవర్‌కట్ చేయగా, జనరేటర్లతో ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా థియేటర్లను నడిపారు. అయితేగత రెండురోజులక్రితం నూజివీడునియోజకవర్గ పరిధిలో ట్రాన్స్‌కోఅధికారుల లంచగొండివైఖరిపై, వ్యవసాయ విద్యుత్‌కనెక్షన్లు మంజూరు, ఫవర్‌కట్‌లకు సంబంధించి నూజివీడు ఆర్‌అండ్‌బిగెస్ట్‌హౌస్‌లో ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను నిలదీసిన నేపథ్యంలోఆయన కుటుంబసభ్యులకు చెందిన సినిమాథియేటర్లకు ఫవర్‌కట్ చేయటం నూజివీడుపట్టణంలో చర్చనీయాంశమైంది.

వైభవంగా మహాలింగేశ్వరఅభిషేకం

నూజివీడు టౌన్: నూజివీడుధన్వంతరిఆలయంలో గాయత్రిమిత్రమండలి ఆధ్వర్యంలో సోమవారం పద్మకయోగం, సోమమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మహాలింగేశ్వరఅభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు జె.ఆర్.ఎమ్‌శాస్త్రి, ఎన్.సూర్యనారాయణ అర్చకత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జె.జెరావు, డాక్టర్ కె.విరమణయ్య, సి.హెచ్ శ్రీనివాసశర్మ, వి.హనుమంతురావు, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సామగ్రి బహూకరణ



విస్సన్నపేట: విస్సన్నపేట గ్రామపంచాయతీపరిధిలోవున్న 18 అంగన్‌వాడీకేంద్రాలకు స్థానిక గ్రామపంచాయతీరూ.90వేలు విలువచేసే కుర్చీలను, కుక్కర్లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య, ఈవో సరోజిని, ప్రత్యేక అధికారి తహసీల్దార్ రాజ్యలక్ష్మి వార్డుసభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సహాయం



నూజివీడు టౌన్: అగ్ని ప్రమాద సంఘటనలో నిరాశ్రయులైన తిరుపతమ్మ కుటుంబసభ్యులకు నూజివీడు అట్లూరి ఛారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర దుస్థులు, నిత్యావసర సరుకులను అందించారు. గతవారం 12వవార్డుకు పూదోట తిరుపతమ్మ నివాసగృహం షార్ట్‌సర్క్యూట్‌కారణంగా దగ్ధమైంది. దీంతో ఆమెకుటుంబసభ్యులకు దుస్థులు, నిత్యావసరాలతో పాటు నగదును వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో 12వవార్డు ప్రసిడెంట్ కొడవటిభాస్కర్‌రావు, సెక్రటరీ లావుకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వయోజనవిద్యకు ఎంతో ప్రాధాన్యం

విస్సన్నపేట: నేటిసమాజంలో వయోజనవిద్యకు ఎంతోప్రాధాన్యత ఉందని, విద్యాజ్ఞానంలేని వారు దానినేర్చుకోవడం వల్ల ఎంతో మేలుచేకూరుతుందని లిట్రసీ ఇండియాట్రస్ట్ కోఆర్డినేటర్ కె.వజ్రకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక భూషణ్‌వెల్ఫేర్ సొసైటీలో 15వయోజన విద్యాకేంద్రాల్లో శిక్షణపొంది అర్హతసాధించిన వారికి అర్హతపత్రాలను వజ్రకుమార్ అందజేశారు. భూషణ్‌వెల్ఫేర్ నిర్వాహకుడు జాన్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

నూజివీడు రూరల్: మండలంలోని ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్‌ద్వారా రుణాలమంజూరుకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. బ్యాంక్ అధికారులతో పాటు ఎంపీడీవో పి.అనురాధ, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, జన్మభూమికమిటీసభ్యులు తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

కళాకారుడు 'దుబ్బాకు' మృతి

ముసునూరు: లోపూడిగ్రామానికి చెందిన సాంఘికజానపద నాటకాల కళాకారుడు దుబ్బాకు వెంకటేశ్వరరావు (47)గుండెపోటుతో ఆకస్మికంగా సోమవారం గుండెపోటుకు గురై మృతిచెందాడు. లోపూడిలోని నాటకసమాజంతో కలిసిఅనేక నాటకాలను ప్రతినాయక, హాస్యపాత్రలను పోషించి మెప్పించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కళాకారులు డి.వి.ఆర్ కు ఘనంగా నివాళులర్పించారు.

చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్

చాట్రాయి: సూరంపాలెం అంగన్‌వాడీకేంద్రంలో చిన్నారులకు సోమవారం ఎం.ఆర్‌వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో మండలటీడీపీ మాజీఅధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ డాక్‌సేవక్‌ల నిరసన

నూజివీడు టౌన్: గ్రామీణడాక్‌సేవకులకు కనీసవేతనాన్ని అమలుచేయడంతో పాటు పనిగంటలను సైతం నిర్ధారించాలని, కమలేష్‌చంద్రకమిటీ సిఫార్సులను అమలుచేయాలని కోరుతూ గ్రామీణడాక్‌సేవక్‌లు చేపట్టిన సమ్మెలో భాగంగా నూజివీడు హెడ్‌పోస్టాఫీస్‌వద్ద నిరసన ప్రదర్శనను నిర్వహించారు. గ్రామీణ డాక్‌సేవక్ డివిజన్ అధ్యక్షుడు జగన్నాధంవాకిలయ్య సంఘం అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మీకోసంలో 58 దరఖాస్తులు

విస్సన్నపేట: మీకోసం కార్యక్రమానికి సోమవారం 58 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జి.రాణి తెలిపారు. నివాసస్థలాలు కోరుతూ 43దరఖాస్తులు, రేషన్‌కార్డుల కోసం రెండు, కాలనీల కోసం ఆరు, పింఛన్‌ల కోసం నాలుగు, ఇతర అంశాల పై మూడుదరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు.

చాట్రాయిలో: చాట్రాయిలో సోమవారం నిర్వహించిన మీకోసం లో పక్కాగృహాల కోసం నాలుగు ,రెవెన్యూసమస్యల పై మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఎమ్డీవో నాగేశ్వరరావు తెలిపారు.

చాట్రాయి ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ బదిలీ

చాట్రాయి: చాట్రాయి ఎస్‌బీఐ ఫీల్డ్‌ఆఫీసర్‌గా పనిచేస్తున్న బి.రాజు బంటుమిల్లిశాఖకు బదిలీ అయ్యారు. 2015అక్టోబర్‌లో ఎఫ్‌వోగా వచ్చిన రాజు అంకితభావంతో పనిచేసి ఖాతాదారుల అభి మానాన్ని ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. బదిలీ అయిన రాజును పలువురు అభినందించి వీడ్కోలు పలికారు.



ప్రతిభ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

చాట్రాయి: టెన్త్‌ఫలితాల్లో మంచిప్రతిభను చూపించి కేంద్రప్రభుత్వ ప్రతిభాఅవార్డులకు ఎంపికైన ఆరుగురు విద్యార్థులకు సోమవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో జడ్పీటీసీసభ్యుడు దేశిరెడ్డిరాఘవరెడ్డి ట్యాబ్‌లు అందజేశారు. మండలంలోని 68 పాఠశాలలకు ప్రభుత్వం పంపిన స్పోర్ట్స్‌మెటీరియల్‌ను హెచ్.ఎంలకు పంపిణీ చేశారు. నేషనల్ ఎచ్యూవ్‌మెంట్ సర్వే పై ప్రధానోపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వరరావు, ఎమ్మార్సీలు పాల్గొన్నారు.



మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

చాట్రాయి: దళితులపై అనుచితవ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిదిష్టిబొమ్మను సోమవారం మండలంలోని పోలవరం సెంటర్లో దళితులు దహనం చేశారు. ఆదినారా యణరెడ్డిని మంత్రిపదవినుంచి తొలగించాలని, ఆయనను అరెస్టుచేసి శిక్షించాలని దళితులు నినాదాలు చేశారు. అనంతరం ధర్నా జరుపుతున్న దళితులను ఏఎస్సై కృష్ణారావు, పోలీస్‌సిబ్బంది వచ్చి విరమింప చేశారు.

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?


విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) $10^2\ \Omega$ బి) $10^4\ \Omega$ సి) $10^5\ \Omega$ డి) $10^6\ \Omega$
30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు					
			25) సి	34) బి	43) డి
1) బి	9) సి	17) ఎ	26) బి	35) సి	44) సి
2) సి	10) డి	18) బి	27) సి	36) బి	45) బి
3) బి	11) బి	19) సి	28) డి	37) సి	46) ఎ
4) ఎ	12) డి	20) బి	29) సి	38) ఎ	47) ఎ
5) డి	13) సి	21) బి	30) బి	39) సి	48) బి
6) బి	14) బి	22) బి	31) బి	40) బి	49) సి
7) బి	15) ఎ	23) ఎ	32) సి	41) డి	50) బి
8) ఎ	16) బి	24) ఎ	33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఎ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణా - ఆనందోబ్రహ్మ
వెంకట్రామా - జయ జానకి నాయక

మద్యం షాపు ఏర్పాటుపై మహిళల కన్నెర్ర

- తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన
- జనావాసాల మధ్య పాత ఏడీబీ భవనంలో ఏర్పాటుపై వ్యతిరేకత
- ఇప్పటికే ఆలయాల సమీపంలో వెలసిన మద్యం షాపులు
- ఎక్సైజ్ శాఖా మంత్రి జవహర్ సొంత మండలంలో నిబంధనలకు పాతర



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న మహిళలు

తిరువూరు: స్థానిక రాజుపేటలో జనావాసాల మధ్య పాత ఏడీబీ బ్యాంక్ భవనంలో మద్యం షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తు ఈ ప్రాంత మహిళలు సోమవారం ఆందోళనకు దిగారు. మీకోసంలో షాపుల ఏర్పాటు నిలుపుదల చెయ్యాలని వినతిపత్రం అందించారు. షాపు ఏర్పాటు చేస్తున్న భవనం చుట్టూ నివాస గృహాలు ఉన్నాయని, ఇదే ప్రాంతంలో వైద్యశాల, గుడి ఉందని ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే తాము ఇంటినుంచి బయటకు రావాలన్నా, గుడికి వెళ్లాలన్నా ఇబ్బంది పడాల్సి వస్తుందని మహిళలు ఆరోపించారు. ప్రభుత్వం బడి,గుడి, జనావాసల మధ్య మద్యం షాపు ఏర్పాటు చెయ్యకూడదని ఆదేశాలు జారీ చేసినా ఎక్సైజ్‌శాఖా మంత్రి కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్ సొంత మండలం అయిన తిరువూరులో ఈ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే రామలయం రోడ్డులో షిర్డిసాయి ఆలయం సమీపంలో, మునుకుళ్ళలో అంకమ్మదేవాలయం సమీపంలో మద్యం షాపులు ఏర్పాటు చేశారని సాయంత్రమైతే సాయిబాబా మందిరానికి వేళ్ళాలంటే మందుబాబులు ఎప్పుడు ఏంగొడవచేస్తారో అనే భయంతో గుడికి రాకపోకలు సాగించాల్సి వస్తుందని రాజుపేట ప్రాంత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే తమ ప్రాంతంలో ప్రధాన రహదారి పక్కనే మద్యం షాపు ఏర్పాటు చెయ్యటం వల్ల తాము ఈ ప్రాంతంలో ప్రశాంతంగా బతకలేమని వారు ఆందోళన చెందుతున్నారు. జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు విరమించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన మహిళలు తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్.వి. భద్రం, ఆకుల రవి, ఎస్.వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వరరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికర భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్డీవో ప్రసాదు

తిరువూరు: పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజనం రుచిగా అందించాలని ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు అన్నారు. సోమవారం ఎరుకోపాడులో మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం సున్నపు ముద్దల్లా ఉండటం గమనించిన ఆయన వంట ఏజెన్సీ నిర్వాహకులు, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పరిశీలించాల్సిన బాధ్యత మీకులేదా అని ఉపాధ్యాయుల్ని ప్రశ్నించారు. స్కూల్‌కు దిగుమతి అయిన బియ్యం నాణ్యతగా లేకపోవటం వల్ల అన్నం సుద్దగా అవుతుందని వంట ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డితో ఎమ్డీవో ఫోన్‌లో సంప్రదించి స్కూల్‌కు సక్రమమైన బియ్యం పంపాలని కోరారు. ఈ సమస్యపై స్పందించిన తహసీల్దార్ స్కూల్‌కు అందించే బియ్యం నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్కూల్ రికార్డులు పరిశీలించారు

కౌలు రైతుల ధర్నా



గంపలగూడెం: కౌలురైతులకు పంటరుణాలు మంజూరు చేయాలని కోరుతూ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా సోమవారం కౌలురైతులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి మాట్లాడుతూ పెనుగొలను గ్రామంలో 140 మంది రైతులను గుర్తించి వారికి గుర్తింపుకార్డులు ఇచ్చి 3నెలలు అవుతున్నా ఇంతవరకు పంటరుణాలను ఆంధ్రాబ్యాంక్ మంజూరు చేయలేదన్నారు. అనంతరం ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌కు, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు.

వారంలో రెండు రోజులు ఇసుక రవాణాకు అనుమతి



ఇసుకపై అధికారులతో చర్చిస్తున్న తహసీల్దార్ ప్రసన్నలక్ష్మి

గంపలగూడెం: ప్రతి బుధ, గురువారాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పనులకు సంబంధించి ఇసుక తోలకానికి అనుమతి ఇస్తున్నట్లు తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇసుకపై సంబంధిత అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇసుక కావాల్సిన వినియోగదారులు సంబంధిత గ్రామపంచాయతీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తాము అనుమతి ఇస్తామన్నారు. అదేవిధంగా కట్టలేరులోకి తెలంగాణ ట్రాక్టర్లు రాకపోకలు చేస్తే వాటిని సీజ్ చేస్తామన్నారు. పక్కాగృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు మాత్రమే ఇసుకకు అనుమతి ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కుర్రా ప్రభాకరరావు, ఎస్ఐ శివరామకృష్ణ పాల్గొన్నారు.

పాలసీదారుల్ని, ఏజెంట్లను జీఎస్టీ నుంచి మినహాయించాలి

తిరువూరు: జీవితబీమా ఖాతాదారుల్ని, ఏజెంట్లను జీఎస్టీ నుంచి మినహాయించాలని, ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయాల్లో సింగిల్ విండో విధానం అమలు చెయ్యాలని లైఫ్ఇన్సురెన్సు ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సౌత్‌సెంట్రల్‌జోన్ అధ్యక్షుడు బి.మార్కండేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీలో డివిజన్ కౌన్సిల్ ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏజెంట్ ఆఫీస్ అలవెన్సులు నిబంధనలు లేకుండా ఇవ్వాలని, ఫర్నీచర్ అడ్వాన్సులు రూ.5లక్షలకు పెంచాలని, ఏజెంట్లకు ఐఆర్‌డీఏ ప్రతిపాదించిన కమిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.రాంబాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో సంఘం నాయకులు శ్రీనివాసరావు, వి.సత్యనారాయణ, పద్మనాభుడు, తదితరులు ప్రసంగించారు

కొనసాగుతున్న డాక్‌సేవక్‌ల ఆందోళన

తిరువూరు: తమ డిమాండ్ల సాధనకు అఖిలభారత గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. సోమవారం స్థానిక పోస్టాఫీసు వద్ద సబ్‌డివిజన్ పరిధిలోని డాక్ సేవక్‌లు తమ డిమాండ్లు అమలు పర్చాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో బి.లక్ష్మణరావు, రహీమ్, వాసు, చెన్నకేశవరెడ్డి, వై.వి.బుచ్చిరాజు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో: విస్సన్నపేట సబ్‌పోస్టాఫీస్‌పరిధిలోని గ్రామీణడాక్‌సేవక్ యూనియన్ ఉద్యోగులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఫోస్టల్‌ఉద్యోగులు బి.వెంకటస్వామి, సుందర్‌రావు, పి.రమేష్‌బాబు, సిహెచ్ మల్లేశ్వరరావు, సయ్యద్ షాబుద్దీన్, పాల్గొన్నారు.

పంచాయతీ వార్డు సభ్యుడి మృతి

తిరువూరు: వామకుంట్ల పంచాయతీ 2వ వార్డు సభ్యుడు బండి వెంకటనర్సయ్య(65)ఆదివారంరాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య ముగ్గురు కొడుకులు ఉన్నారు. వార్డు సభ్యుడి మృతి పట్ల పంచాయతీ పాలకవర్గం తీవ్రసంతాపం తెలిపింది.

పురుగుమందుల పంపిణీ

ఎ.కొండూరు: వ్యవసాయశాఖ, ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి పథకం ద్వారా రైతులకు వందశాతం సబ్సిడీపై పురుగుమందులను వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంపీపీ వాసం మునియ్య అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఓ రామచంద్రరావు, ఎంపీఈఓలు, రైతులు పాల్గొన్నారు.



విస్సన్నపేటలో నీటిఎద్దడిపై రాస్తారోకో

విస్సన్నపేట: నీటిఎద్దడి నెలకొనినెలలుగడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక తిరుపతమ్మకాలనీవాసులు సోమవారం ప్రధానరహదారిపై బైఠాయించిరాస్తారోకో నిర్వహించారు. అదేసమయంలో అటుగా వెళుతున్న ఎంపీడీవో జి.రాణి కారును ఆందోళనకారులు అడ్డుకున్నారు. దాంతో ఎంపీడీవో తిరిగి తన కార్యాలయానికి వెళ్ళిపోయారు. విస్సన్నపేట పోలీసులు, ఈవోఆర్డీ శంకర్‌రావు ఆందోళన చేస్తున్నవారితో మాట్లాడారు. సీఐటీయూ నాయకులు వి.నాగరాజు ఆందోళనకునాయకత్వం వహించారు. నాలుగురోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఈవోఆర్డీ శంకర్‌రావు హామీఇవ్వడంతో ఆందోళన విరమించి అనంతరం తహసీల్దార్ రాజ్యలక్ష్మిని కలిశారు. విస్సన్నపేట గ్రామపంచాయతీకి తాను ప్రత్యేకఅధికారి మాత్రమేనని సమస్యను పంచాయతీఈవో దృష్టికి తీసుకు వెళ్ళానన్నారు. శాంతించని కాలనీవాసులు ఎంపీడీవో జి.రాణిని కలిసి సమస్యపై ఆందోళన వ్యక్తం చేశారు. కాగా తిరుపతమ్మకాలనీలో నీటిఎద్దడి పై పంచాయతీప్రత్యేక అధికారి అయిన తహసీల్దార్ రాజ్యలక్ష్మితో పంచాయతీ కార్యదర్శి సరోజిని సమావేశం అయ్యారు. రూ.1,94,000న గదు రూపంలో ఇవ్వాలని డీడీతీసుకోమని విద్యుత్‌శాఖ అధికా రులు తెలిపారని, దాంతో సమస్యకొలిక్కిరాలేదని ఈవో వివరించారు.

అమిత్‌షా పర్యటన విజయవంతం చెయ్యాలి

తిరువూరు: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈనెల 28,29,30 తేదీలలో విజయవాడలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని, అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయా లని పార్టీ నియోజకవర్గం కన్వీనర్ దారా మాధవరావు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమిత్‌షా పర్యటన పురస్కరించుకొని 28న గన్నవరం నుంచి విజయవాడ వరకు నిర్వహించే భారీ ర్యాలీకి ఈ నియోజకవర్గం నుంచి 100 ద్విచక్రవాహనాలపై కార్యకర్తలు నాయకులు తరలి వెళతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మహిళామోర్చ ప్రధాన కార్యదర్శి పోలే శాంతి, వెంపాటి అబ్రహం,వడ్లపూడి సింహాచలం, షెకు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



గేదెలను పంపిణీ చేస్తున్న స్వామిదాసు, తదితరులు

హర్యానా గేదెల పంపిణీ

ఎ.కొండూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కోసం అర్హులైన వారికి పాడిపశువులను అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మండలంలో గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 50 మంది లబ్ధిదారులకు పశువులను అందించేందుకు ఎంపికచేశారు. వీరికి మంజూరైన పశువులను హార్యానా రాష్ట్రం నుంచి తీసుకువచ్చి సోమవారం లబ్ధిదారులకు స్వామిదాసు అందజేశారు. ఈకార్యక్రమంలో అలవాల రమేష్‌రెడ్డి, ఎంపీపీ వాసం మునియ్య, కృష్ణారెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడీ కిషన్‌సింగ్, ఐకేపీ ఏపీఎం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.